నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
వరంగల్
శనివారం | ఫిబ్రవరి 01, 2025 | www.navatelangana.com



స్వయం ఉపాధి అవకాశాలతో మహిళల ఆర్థికాభివృద్ధి

- అదనపు కలెక్టర్, మున్సిపల్ ప్రత్యేకాధికారి సంధ్యారాణి

నవతెలంగాణ-నర్సంపేట

స్వయం ఉపాధి అవకాశాలతో మహిళలు ఆర్థికంగా ఎదగాలని అదనపు కలెక్టర్, మున్సిపల్ ప్రత్యేకాధికారి సంధ్యారాణి అన్నారు. శనివారం శాంతి పట్టణ సమాఖ్య సమావేశం అధ్యక్షురాలు ముస్క నీరజ అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ స్వయం సహాయ సంఘాల మహిళలు చిన్న వ్యాపారాలను నెలకొల్పి వినియోగదారుల అభిరుచికి అనుగుణంగా వ్యాపారంలో మెళకువలు నేర్చుకోవాలని సూచించారు. ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఇందిరా మహిళా శక్తి క్యాంటెన్‌లను, టీ స్టాల్స్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. హోంఫుడ్ ద్వారా కూడా లాభాలు గడించవచ్చన్నారు. సమాఖ్యలు బ్యాంకు లింకేజి, వ్యక్తిగత రుణాలు ఇప్పించి సక్రమంగా రుణాలను చెల్లించాలన్నారు. బ్యాంకు లింకేజీలో రికవరీలో ఎన్‌పీఏ లేకుండా అన్ని సంఘాలు చెల్లించేలా కృషి చేసినందుకు అభినందించారు. ఈసమావేశంలో మెప్మా పీడీ కార్యాలయం అడ్మినిస్ట్రేటీవ్ ఆఫీసర్ ఎ.రామంచదర్‌రావు, డీఎంఏ జి.రేణుక, ఏడీఎంసీ ఎస్‌కే.వహిదా, శాంతి సమాఖ్య కార్యదర్శి హసీనా, కోశాధికారి జి.పద్మ, టీఎల్ఎఫ్ మాధవి, సీఎల్ఆర్‌పీ డి.సుమలత, సమాఖ్యల అధ్యక్షులు, ఆర్‌పీలు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు కోసం ప్రభుత్వం నయా డ్రామా..

- రేవంత్ ప్రభుత్వంపై ప్రజలకు విశ్వాసం లేదు..
- కాంట్రాక్టు పనుల కోసం 650 అభివృద్ధి పనులు రద్దు
- రూ.10 కోట్ల నిధులు12 రోజుల్లోనే పనులు ఎలా సాధ్యం..?
- పాత పనులకు తప్పుడు రికార్డులు..
- అధికారులారా..తస్మాత్ జాగ్రత్త..!
- విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి

నవతెలంగాణ-నర్సంపేట



రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నయా డ్రామాలా డుతుందని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలో నిర్వహించిన విలేక రుల సమావేశంలో పెద్ది మాట్లా డుతూ ఇటివల 4 సంక్షేమ పథకాల పేరిట మండలానికో గ్రామానికి మాత్రమే ఎంపిక చేసి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చేతిలెత్తేసిందన్నారు. 420 హామీలు ఇచ్చి 420 రోజులు పూర్తి అయినా అమలుకు నోచుకోలేదన్నారు. నియోజకవర్గంలోని 179 గ్రామాలకు 173 గ్రామాల ప్రజలు ఏంపాపం చేశారని, ఇచ్చిన హామీలకు ఎవరు బాధ్యులని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ప్రజల్లో విశ్వాసం లేకుండా పోయిందన్నారు. గ్రామ సభల్లో అధికారులను ఎక్కడిక్కడా నిలదీస్తుంటే సమాధానం చెప్పలేకపోతున్నారని తెలిపారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తన సొంత కంపెనీ కాంట్రాక్టుల కోసం 650 అభివృద్ధి పనులను రద్దు చేయించారని విమర్శించారు. తాను ఎమ్మెల్యేగా 2023 మార్చి నెలలో ఎస్‌డీఎఫ్ కింద జివో 369,384, 452 ద్వారా రూ.53.17 కోట్ల నిధులను మంజూరు తీసుకొచ్చానని, 650 పనుల్లో 360 పనులు పూర్తి చేశామన్నారు. ఇట్టి నిధులు పురోగతిలో లేవని వెనక్కి పంపిచాడన్నారు. ఎంపీ ఎన్నికల ముందు నియోకవర్గానికి రూ.10 కోట్ల ఎస్‌డీఎఫ్ నిధులు మంజూరు కాగా కేవలం 12 రోజుల్లో పనులు పూర్తి అయ్యాయని తప్పుడు రికార్డులను సృష్టించారన్నారు. అదే బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఆర్నెళ్ల క్రితం చేపట్టిన అభివృద్ధి పనులు మాత్రం పురోగతిలో లేవని తప్పుడు పద్ధతిలో అధికారులతో నివేదికలు పంపించి కాంట్రాక్టర్‌ల నోట్లో మట్టికొట్టారన్నారు. అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని ఎవరు ఎమ్మెల్యేగా ఉన్నా అంతకు ముందు చేపట్టిన పనులకు బిల్లులు ఇప్పించే ఆనవాయితీ ఉందని ఇక్కడ మాత్రం ఎమ్మెల్యే తన కంపెనీ కాంట్రాక్టుల కోసం అనేక మంది కాంట్రాక్టర్‌లకు బిల్లులు రాకుండా చేశాడని ఆరోపించారు. తప్పుడు రికార్డులు చేసిన అధికారులు తగిన మూల్యం చెల్లించకతప్పదని హెచ్చరించారు. దీనిపై న్యాయపరంగా హైకోర్టును ఆశ్రయించబో తున్నామని తెలిపారు. మరో వైపు వ్యవసాయ యాంత్రీకరణ కోసం తాను తీసుకొచ్చిన రూ.60 కోట్ల నిధులు ఖర్చు చేయకపోవడంతో రద్దయ్యాయని తెలిపారు. ఏడాదిలో కొత్తగా ప్రభుత్వం నుంచి ఒక్క రూపాయి తీసుకొచ్చింది లేదని ఉన్న నిధులను రద్దు చేయించి అనేక మంది నోట్లో మట్టికొట్టారని దుయ్యపట్టారు. ఈసమావేశంలో ఆర్‌ఎస్‌ఎస్ రాష్ట్ర మాజీ డైరెక్టర్ రాయిడి రవీందర్ రెడ్డి, జిల్లా నాయకులు డాక్టర్ లెక్కల విద్యాసాగర్‌రెడ్డి, బీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షులు గోనె యువరాజు, పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి వేణుముద్దల శ్రీధర్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్‌లు మండల శ్రీనివాస్, బండి రమేష్, పెండెం వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ పట్టణ ఉపాధ్యక్షులు పెండ్యాల యాదగిరి, యూత్ ఉపాధ్యక్షులు పైసా ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

కుల బహిష్కరణ, సాంఘిక బహిష్కరణలు నిషేధం

- అతిక్రమిస్తే చట్ట ప్రకారం చర్యలు



నవతెలంగాణ-నెక్కొండ

గ్రామాల్లో కుల బహిష్క రణలు, సాంఘిక బహిష్క రణ చేపడితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని, బహిష్కరణలు నిషేధితమని నర్సంపేట ఏసీపీ కిరణ్ కుమార్ అన్నారు. మండ లంలోని నాగారం గ్రామంలో గ్రామంలో కుల బహిష్కరణ పై భదితుల ఫిర్యాదుపై కుల సంఘాలతో రైతు వేదికలో అవగాహన సదస్సును పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసదస్సుకు నర్సంపేట ఏసీపీ కిరణ్ కుమార్ హాజరై కుల సంఘాల నాయకులకు అవగాహన కల్పించారు. ఎలాంటి బహిష్కరణలు చేపట్టారాదని చేపడితే చట్టప్రకారం చర్యలు తప్పవన్నారు. సీఐ శ్రీనివాస్, నెక్కొండ తహశీల్దార్ రాజ్‌కుమార్‌లు మాట్లాడుతూ అవగాహన పెంపొందించుకోవడంతో పాటు చట్టాల గురించి తెలుసుకుని ఇలాంటివి జరగకుండా చూడాలని గ్రామ ప్రజలకు సూచించారు. ఈకార్యక్రమంలో ఎస్సై మహేందర్, డీటీ రవి, ఏపీఓ జాకబ్, కుల సభ్యులు అందరూ పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత.

నవతెలంగాణ-వర్ధన్నపేట



వర్ధన్నపేట మండలం బండౌవు తాపురంలో నక్క రజెల్ తండ్రి రామయ్యకు ప్రమాదవశాత్తు పాముకాటు గురికాగా సీఎం సహాయ నిధి ద్వారా ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాసరెడ్డి ఆర్థిక సహాయం అందించారు. గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ సురేష్ చొరవ తీసుకుని ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి ద్వారా సహాయనిధి అందే విధంగా కృషి చేయడంతో కుటుంబసభ్యులు గ్రామస్తులు అభినందించారు.

నూతన డిప్యూటీ కమిషనర్ ప్రసన్నరాణిని కలిసిన ఉద్యోగులు

నవతెలంగాణ-వరంగల్



వరంగల్ మహానగర పాలక సంస్థ కాశిబుగ్గ సర్కిల్ డిప్యూటీ కమిషనర్‌గా ప్రసన్నరాణి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా కాశీబుగ్గ సర్కిల్ నెంవన్ లోని మినిస్టరియల్ స్టాఫ్ ఉద్యోగులు మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్క అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో సూప రింటెండెంట్ మహ్మద్ హబీబ్, సీనియర్ అసిస్టెంట్లు బొట్ల రమేష్, ఇస్రాయిల్, మహేశ్వరి, జూనియర్ అసిస్టెంట్లు హేమలత, సుజాత, ప్రతిభ, హెల్త్‌అసిస్టెంట్ చరణ్‌కుమార్, సిబ్బంది ప్రవలిక, ప్రతిమ, రవికుమార్, ప్రవీణ్, సతీష్‌లు పాల్గొన్నారు.

వరంగల్ విద్యాశాఖలో.. అక్రమాలు..!

రంగంలోకి ఇంటెలిజెన్స్
కలెక్టర్ గారూ.. స్కావెంజర్ల వేతనాలు చెల్లించరూ...
'నవతెలంగాణ' ఎఫెక్ట్



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

వరంగల్ జిల్లా విద్యాశాఖలో డీఈవో తీసుకునే నిర్ణయాలు తరుచూ వివాదస్పదమవడం, డిప్యూటేషన్లలో అక్రమాలు చోటు చేసుకోవడమే కాకుండా స్కావెంజర్ల వేతనాలు 4 నెలలుగా చెల్లించకపోవడంతో విద్యాశాఖలో పాలన అసమర్థతకు నిదర్శనంగా నిలిచిన విషయాన్ని 'నవ తెలంగాణ'లో జనవరి 23వ తేదీన 'టీచర్ల డిప్యూటేషన్లలో అమ్యామ్యాలు..' శీర్షికన కథనం ప్రచురించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఇంటెలిజెన్స్ వర్గాలు రంగంలోకి దిగాయి. వరంగల్ జిల్లా విద్యా శాఖలో పాలన వ్యవహారాలు, అవినీతి, అక్రమాలపై ఆరా తీస్తున్నాయి. క్షేత్రస్థాయిలో వివరాలు సేకరిస్తున్నట్టు విశ్వసనీయంగా తెలిసింది. దాంతో 'నవతెలంగాణ'పై డీఈవో గుర్రుగా ఉన్నారు. వరంగల్ డీఈవో వ్యవహారం ఉమ్మడి వరంగల్ జిల్లాలో హాట్ టాపిక్‌గా మారింది.వరంగల్ జిల్లాలో టీచర్ల డిప్యూటేషన్లు, పరస్పర బదిలీల ప్రక్రియల్లో రూ.7 లక్షల నుంచి రూ.14 లక్షల మేరకు నగదు చేతులు మారినట్టు తెలుస్తోంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని 6 జిల్లాల్లో ఈ పరిస్థితి చోటుచేసుకుంది. అంతేకాదు, ప్రభుత్వ టీచర్లను కస్తూర్ బా స్కూల్స్, మోడల్ స్కూల్స్‌కు డిప్యూటేషన్‌కు పంపడం కూడా వివాదాస్పదంగా మారింది. అంతేకాదు, ఇంటింటి సర్వేలో ఆదివారం సర్వే విధులకు హాజరుకాని టీచర్లపై సస్పెన్షన్ వేటు వేయడం కూడా వివాదాస్పదమైంది. ఈ క్రమంలో డీఈవో వివాదాల పుట్ట జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద దృష్టికి రావడంతో ఈ అక్రమాలపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే త్రిసభ్య కమిటీని నియమించారు. కలెక్టర్ వద్దకు వచ్చిన విద్యా శాఖకు సంబంధించిన పలు బిల్లులు నిలిచిపోయాయి. ఇందులో స్కావెంజర్ల వేతనాల బిల్లులు సైతం పెండింగ్‌లో ఉండటంతో 4 నెలలుగా వారికి వేతనాలు అందలేదు.

నిలిచిపోయిన స్కావెంజర్ల వేతనాలు

ఈ వివాదాల నేపథ్యంలో వరంగల్ జిల్లాలో స్కావెంజర్ల వేతనాలు నిలిపివేయడం వివాదంగా మారింది. నాలుగు నెలలుగా వేతనాలు ఇవ్వకపోవడంతో జిల్లాలోని 519 మంది స్కావెంజర్లు తీవ్ర ఆందోళన, అసహనం వ్యక్తం చేస్తున్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల్లో 2024 జూన్ నుంచి పనులు చేస్తున్నా వరంగల్ జిల్లా విద్యా శాఖలో ఏ పాఠశాలలో ఎంత మంది స్కావెంజర్లు పనిచేస్తున్నారో గణాంకాలు లేకపోవడం గమనార్హం. తాజాగా ఈ వివరాలను పాఠశాలల నుంచి సేకరిస్తున్నారు. కాగా, కేవలం వరంగల్ జిల్లాలో మాత్రమే వేతనాలను నిలిపివేయడంతో తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి తమ వేతనాలు వచ్చేలా చేయాలని స్కావెంజర్లు కోరుతున్నారు.

'నవతెలంగాణ' ఎఫెక్ట్..

వరంగల్ జిల్లా విద్యాశాఖలో జరుగుతున్న అక్రమాలు, అవినీతి, నిర్ణయాలు వివాదాస్పదం కావడం తదితర అంశాలపై 'నవతెలంగాణ' ప్రచురించిన కథనంతో ఇంటెలిజెన్స్ వర్గాలు రంగంలోకి దిగడం విద్యాశాఖలో చర్చనీయాంశంగా మారింది. ఉపాధ్యాయ సంఘాల నుంచి, ఉపాధ్యాయుల నుంచి జిల్లాలో జరిగిన అక్రమాలు, అవినీతి, వివాదాలపై అధికారులు ఆరా తీస్తున్నారు. ఇదే సమయంలో.. వరంగల్ జిల్లాలోని వరంగల్, ఖిలా వరంగల్, సంగెం మండలాల్లో డీఎస్సీ ద్వారా ఇటీవల ఎంపికైన కొత్త ఉపాధ్యాయులకు వేతనాలు నిలిపివేశారు. ఈ విషయమై వరంగల్ నవతెలంగాణ విలేకరి డీఈవోను వివరణ కోరగా.. ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. 'మీతో ఫోన్‌లో మాట్లాడితే రికార్డు చేస్తరు.. మీ పత్రికలో మీ సారు ఐటెమ్ రాసిండు.. ఇంటెలిజెన్స్ వాళ్ల నాకు నోటీసులు ఇచ్చింద్రు..' అంటూ ఆగ్రహం వ్యక్తం చేయడం గమనార్హం. నూతన ఉపాధ్యాయులు ఈ విషయంలో తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు.

ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హతపై 'సుప్రీం' కీలక వ్యాఖ్యలు

నవతెలంగాణ-వరంగల్‌ప్రాంతీయ ప్రతినిధి:



శాసనసభ ఎన్నికల్లో బీఆర్ఎస్ నుండి ఎమ్మెల్యేలుగా విజయం సాధించిన పలువురు ఫలితాలనంతరం కాంగ్రెస్‌లో చేరడంపై స్పీకర్ ఎంత గడువు తీసుకుంటారని సుప్రీంకోర్టు న్యాయమూర్తులు ప్రశ్నించడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. బీఆర్ఎస్ నుండి పోటీ చేసి ఎమ్మెల్యేలుగా గెలిచిన కడియం శ్రీహరి, దానం నాగేందర్, తెల్లం వెంకట్రావులు ఫలితాలనంతరం కాంగ్రెస్‌లో చేరారు. అనంతరం మరో పది మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరిన విషయం విధితమే. ఈక్రమంలో తొలుత హైకోర్టులో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, వివేకానంద పార్టీ ఫిరాయించిన ఈముగ్గురిపై అనర్హత వేటు వేయాలని పిటిషన్ దాఖలు చేశారు. ఈక్రమంలో హైకోర్టు అనర్హతపై స్పీకర్‌దే తుది నిర్ణయమని ప్రకటించిన విషయం విదితమే. కాగా తాజాగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు మళ్లీ 'సుప్రీం'ను ఆశ్రయించారు. కనీసం పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు నోటీసులను కూడా స్పీకర్ ఇవ్వలేదని కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. ఈకేసుపై శుక్రవారం విచారణ జరిగింది. ఈనేపథ్యంలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవడానికి స్పీకర్‌కు ఎంత సమయం అవసరం ? మహారాష్ట్రలో లాగా పదవీ కాలం అయిపోయేదాకానా ? అని వ్యాఖ్యానించడం గమనార్హం. దీంతో మళ్లీ ఫిరాయించిన ఎమ్మెల్యేల రాజకీయ మనుగడ చర్చనీయాంశంగా మారింది. ఈ పార్టీ ఫిరాయింపుల్లో ఉమ్మడి వరంగల్ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గం నుండి బీఆర్ఎస్ అభ్యర్థిగా బరిలో నిలిచి ఎమ్మెల్యేగా గెలిచిన కడియం శ్రీహరి వుండడంతో ఉమ్మడి వరంగల్‌లో 'సుప్రీం' వ్యాఖ్యలు సర్వత్రా చర్చనీయాంశంగా మారాయి.

పన్ను బకాయిదారులపై దృష్టి సారించండి

- బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీవాకడే

నవతెలంగాణ-వరంగల్



బడా పన్ను బకాయి దారులపై దృష్టి సారించా లని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశి ంచారు. శుక్రవారం బల్దియా ప్రధాన కార్యాలయం సమావేశ మందిరంలో ఆర్ఐలు, వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లతో పన్ను వసూళ్ల పురోగతిపై ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో కమిషనర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఇప్పటివరకు నిర్దేశిత లక్ష్యానికి అనుగుణంగా పన్ను వసూళ్లు జరగలేదని, ఆర్థిక సంవత్సరం ముగియ డానికి కేవలం రెండు నెలల సమయం మాత్రమే ఉందని, అలసత్వాన్ని వీడి ప్రణాళిక బద్ధంగా సమగ్ర కార్యాచరణ రూపొందించుకొని పన్ను వసూళ్లు చేయాలన్నారు. అన్నారు. ఈకార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా, డిప్యూటీ కమిషనర్లు రవీందర్, ప్రసన్న రాణి, పన్నుల అధికారి రామకృష్ణ, రెవెన్యూ అధికారులు షహజాది బేగం, శ్రీనివాస్, యూసుఫోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

నాలుగు లేబర్ కోడ్‌లను ఉపసంహరించుకోవాలి

- ఆల్‌ట్రేడ్ యూనియన్ నాయకుల డిమాండ్

నవతెలంగాణ-కాశిబుగ్గ



కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నాలుగు లేబర్‌కోడ్‌లను తక్షణమే ఉపసంహరించుకోవాలని ఆల్ ట్రేడ్ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం సీఐటీయూ వరంగల్ జిల్లా అధ్యక్షుడు మాలోతు సాగర్ అధ్యక్షతన ఎంసీపీఐ కార్యాలయంలో ఆల్ ట్రేడ్ యూనియన్ సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా సీఐటీయూ, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శులు ముక్కెర రామస్వామి, గన్నారపు రమేష్, ఎఐసీటీయూ రాష్ట్ర నాయకుడు నర్ర ప్రతాప్, జిల్లా కార్యదర్శి సుంచు జగదీశ్వర్, ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు గంగుల దయాకర్‌లు మాట్లాడుతూ వచ్చే పార్లమెంటు బడ్జెట్ సమావేశంలో కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లను ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మికులు ఎన్నో ఏళ్ల పోరాటాలు, ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్న హక్కులను బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పెట్టుబడిదారులకు అనుకూలంగా చట్టాలను తీసుకువచ్చి యావత్ కార్మిక వర్గం పొట్టలు కొట్టే విధానాలను కొనసాగిస్తుందన్నారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలలో నాలుగు లేబర్ కోడులను ఉపసంహరించుకొని, కార్మికులకు అనుకూల బడ్జెట్‌ను కేటాయించాలన్నారు. లేనిఎడల ఫిబ్రవరి 5న కార్మికుల హక్కులను కాపాడుకోవడానికి వరంగల్ జిల్లాలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు, ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో నాయకులు అంకటి శ్యాం, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

నూతన కాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-వరంగల్



వరంగల్ మహ నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయం ఆవరణలో శుక్రవారం తెలంగాణ మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ముద్రించిన-2025 క్యాలెండర్‌ను యూనియన్ రాష్ట్ర నాయకులు సింగారపు బాబు, జన్ను ప్రకాష్‌లు ఆవిష్కరించారు. నూతన క్యాలెండర్‌లను కార్మికులకు అందించారు. ఈకార్యక్రమంలో యూనియన్ నాయకులు సింగారపు కృష్ణ, బొజ్జ రాజు, రేపూడి ప్రశాంత్, సిలువేరు విష్ణు, కొమ్ము దాసు, వినయ్, శివ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

- ఎంఈవో శ్రీధర్

నవతెలంగాణ-వర్ధన్నపేట



విద్యార్థులను రేపటి పౌరులుగా తీర్చిదిద్దవలసిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని, వారి పాత్ర ఎంతో కీలకమని వర్ధన్నపేట ఎంఈవో శ్రీధర్ అన్నారు. వర్ధన్న పేట పట్టణ కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయుడు సాధు రమేష్ శుక్రవారం పదవీ విరమణ పొందారు. ఈసందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులు పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఈవో శ్రీధర్, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయుడు రంగు అనిల్‌లు పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులకు ఉన్నతమైన వ్యక్తులుగా తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయుల కృషి ఎంతో ఉంటుందన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు అంకిత భావంతో పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలన్నారు. ఈకార్యక్రమంలో పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు, ఎన్‌సీసీ కమాండర్ మనుజేందర్‌రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు డి.రాజకుమారి, ఎం అనిత, ఎండీ.రహీం, తాళ్లపల్లి శ్రీనివాస్, గుడికందుల సురేష్, గాయాల సుమన్, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ రాష్ట్రానికి ఒరగబెట్టింది ఏమి లేదు

- మండల అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్‌నాయక్


నవతెలంగాణ-పర్వతగిరి



ఇచ్చిన మాట ప్రకారం పథకాలను అమలు చేస్తున్న ఘనత కేవలం కాంగ్రెస్ పార్టీదేనని, గత పది సంవత్సరాలుగా రాష్ట్రాన్ని పాలించిన బీఆర్ఎస్ పార్టీ ఒరగబెట్టింది ఏంటని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోతు శ్రీనివాస నాయక్ విమర్శించారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇచ్చిన హామీ నెరవేర్చటమే కాంగ్రెస్ పార్టీ నైజమని, కొంతమంది టిఆర్ఎస్ నాయకులు 420 హామీలు ఇచ్చారని వారికి పని పాట లేక కొన్ని విమర్శలు చేస్తున్నారని విమర్శించారు. బీసీ, మైనార్టీ వర్గాలకు ఏమైనా సంక్షేమ పథకాల అందించారా అని ఆయన ప్రశ్నించారు. (.రాబోయే రోజుల్లో ప్రజా ప్రభుత్వంలో అన్ని సంక్షేమ పథకాలు ప్రజల వద్దకు తీసుకెళ్లి ప్రజలకు ఇందిరమ్మ రాజ్యంలో అన్ని వర్గాలు అభివృద్ధి చేయడమే మా ప్రజా ప్రభుత్వ లక్ష్యమన్నారు. .ఈకార్యక్రమంలో మైనార్టీ నాయకులు అక్బర్ పాషా, తెలంగాణ ఉద్యమ ఫోరం కన్వీనర్ చల్ల వెంకన్న, మండల ఎస్సీ సెల్ కన్వీనర్ నరుకుడు రవీందర్, బీసీ సెల్ నాయకులు చిరుకొండ వెంకన్న, పంతు నాయక్, నాయకులు పాల్గొన్నారు.

బీసీ రాజకీయ యుద్ధభేరి గోడపత్రిక ఆవిష్కరణ

నవతెలంగాణ-సంగెం



ఫిబ్రవరి 2న వరంగల్‌లో జరగబోయే బీసీ రాజకీయ యుద్ధ భేరి హలో బీసీ చలో వరంగల్ కు సంబంధించిన కరపత్రాన్ని, గోడ పత్రికను శుక్రవారం బీసీ సంఘాల ప్రతినిధులు ఆవిష్క రించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గత 75 సంవత్సరాలుగా బానిసలుగా బ్రతుకుతున్నాం, స్వాతంత్రం వచ్చినా మాకు ఉద్యోగాలలో గాని, అధికారంలో గాని ఉన్నతమైన పదవులు ఇవ్వకుండా అగ్రవర్ణాల చేతిలో మోసపోతున్నామన్నారు. అందుకే పంచాయితీ నుండి పార్లమెంట్ దాకా బీసీ రిజర్వేషన్ అమలుకై జరుగుతున్న పోరాటంలో భాగంగా జరగబోయే యుద్ధభేరి సభకు అందరూ కదలి రావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో బీసీ సంఘాల నేతలు వేల్పుల కుమారస్వామి యాదవ్, గిరిబోయిన రాజయ్య యాదవ్, వాసం సాంబయ్య, గూడ సుదర్శన్‌రెడ్డి, బొల్లబోయిన కిషోర్‌యాదవ్, పులి వీరస్వామి, మునుకుంట్ల మోహన్, గజ్జెల శ్రీనివాస్, మార్కెట్ డైరెక్టర్ అచ్చ నాగరాజు, కోడూరి సదయ్య వెంకట్, ఇప్పకాయల మనోహర్, చెవ్వ మొగిలి, నీరటి శరబందం, కావటి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు

- ప్రజలకు శుద్ధిత నీరు అందించడమే లక్ష్యం
- సమావేశంలో మంచినీటి సరఫరా ఇంజనీర్ మౌనిక

నవతెలంగాణ-ఖానాపురం



గ్రామాలలోని ప్రజలకు శుద్ధిత నీరు అందించడంతోపాటు, రానున్న వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా తక్షణ చర్యలు చేపట్టాలని మంచినీటి సరఫరా ఇంజనీర్ మౌనిక అన్నారు. ఈసందర్భంగా వారు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో మంచినీటి సరఫరా పై శుక్రవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈసమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ నిర్దేశానుసారంగా మిషన్ భగీరథ మంచినీటి సరఫరాతో పాటు గ్రామంలో ఉన్న ప్రత్యామ్నాయ మంచినీటి సరఫరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు.. ఫిబ్రవరి 1వతేదీ నుండి 10వ తేదీ వరకు అధికారులు బృందాలుగా ఏర్పడి గ్రామ గ్రామాన మంచినీటి సరఫరాపై పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. రానున్న వేసవి కాలంలో నీటి ఎద్దటి తలెత్తకుండా ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టి సమస్యలు పరిష్కరించి ప్రజలకు సరిపడా నీరు అందించాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. మంచినీటి చేతి పంపులు మరమ్మత్తులు ఉంటే వెంటనే మరమ్మలు చేయించి ప్రజలకు అందుబాటులోకి తేవాలన్నారు. వాటర్ ట్యాంకులను శుభ్రపరచడంతో పాటు విధిగా నీటిని క్లోరినేషన్ చేసి ప్రజలకు అందించాలని సూచించారు. అనివార్య కారణాల వలన మంచినీటి సమస్యలు ఏర్పడితే వెంటనే సమాచారాన్ని ఉన్నతాధికారులకు సమాచారం చేరవేయాలన్నారు. ఈసమావేశంలో ఎంపీడీవో సునీల్‌రాజ్, పంచాయతీ కార్యదర్శులు యుగేంధర్, రాంబాబు, సురేష్, హుస్సేన్, అబేదాబేగం, స్రవంతి, మాలతి, సట్ల సుప్రజ, కల్పన, రజిత, అనిత , బాలు, సుధాకర్, దివ్య లతోపాటు పలువురు పాల్గొన్నారు.

వేసవి లో తాగునీటి ఎద్దడికి ముందస్తు జాగ్రత్తలు

- సమావేశంలో ఏఈ రాజేష్

నవతెలంగాణ-నెక్కొండ



వేసవికాలంలో తాగునీటి సమస్య రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, సమ స్యలు తలెత్తిన తక్షణమే పరిష్క రించే ందుకు చర్యలు తీసుకు ంటున్నా మని ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రాజేష్ అన్నారు. మండల పరి షత్తులో శుక్రవారం పంచాయతీ కార్యదర్శులలతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం పది రోజుల ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టిందని ఈకార్యక్రమంలో గ్రామాల్లో తాగునీటి సమస్యలు, పైపులైన్ సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. సీనియర్ అసిస్టెంట్ ఐలయ్య మాట్లాడుతూ గ్రామాల్లో ఎన్నికల కోడ్ ఉన్నందున రాజకీయ పార్టీల రాతలు గోడలపై ఉంటే తొలగించాలని, ఫ్లెక్సీలను తొలగించాలని కోరారు.

కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-కాశిబుగ్గ



కుటుంబ కలహాలతో ఓవ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం 14వ డివిజన్ ఎస్సార్‌నగర్ లో చోటుచేసుకుంది. ఏనుమాముల సీఐ రాఘవేందర్, మృతుని కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం ఖిలా వరంగల్ మండలం గాడెపల్లి గ్రామానికి చెందిన కత్తెరపల్లి పృథ్వీరాజ్ (30)కు14వ డివిజన్ ఎస్సార్ నగర్ కు చెందిన సంధ్యతో ఎనిమిది సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. పృథ్వీరాజ్ డ్రైవర్‌గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకునేవాడు. వీరికి ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. అయితే భార్యాభర్తల మధ్య తరచూ గొడవలు జరగడంతో రెండు సంవత్సరాల క్రితం పృథ్వీరాజ్ భార్య సంధ్య ఎస్ఆర్ నగర్ లోని తన పుట్టింటికి వచ్చింది. ఇరు వర్గాల పెద్దలు మాట్లాడి పృథ్వీరాజును భార్య సంధ్యతో కలిసి ఎస్ఆర్‌నగర్ లో ఉండేటట్లు తీర్మానించారు. అయితే ఇటీవల భార్యాభర్తల మధ్య గొడవలు తీవ్రం కావడంతో గురువారం ఉదయం పృథ్వీరాజ్ ఎస్ఆర్‌నగర్‌లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. మృతుడి తల్లి విజయ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఏనుమాముల సీఐ రాఘవేందర్ తెలిపారు.

ఇంటింటికీ స్పెషల్ డ్రైవ్

నవతెలంగాణ-పర్వతగిరి

వచ్చే వేసవి దృష్ట్యా స్పెషల్ డ్రైవ్ నిర్వహించుటకు గాను శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఏప్రిల్ 1 నుండి 10 వ తేదీ వరకు రోజుకి 10 ఆవాసాలు సందర్శించడం జరుగుతుందని పంచాయతీ కార్య దర్శులు సంసిద్ధంగా వుండాలని తహ సీల్దార్ టి.వెంకటస్వామి, ఎంపీడీవో శంకర్ నాయక్ పలు సూచనలు చేశారు. ఈకార్యక్రమంలో ఎంపీవో పాక శ్రీనివాస్, మిషన్ భగీరథ ఇంట్రా ఏఈ అరుణ్ కుమార్, గ్రిడ్ ఏఈ హరీష్ పంచాయతీ కార్య దర్శులు పాల్గొన్నారు.

ప్రభుత్వ నిర్ణయం నిరుద్యోగ యువతకు నష్టం

- డీవైఎఫ్ జిల్లా కార్యదర్శి డి తిరుపతి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



యూనివర్సిటీలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయకుండానే, 2013 సంవత్సరం యూనివర్సిటీలో నియామకాలు చేయలేదని, ఖాళీగా ఉన్న పోస్టుల గురించి నిర్ణయం చేయకపోవడం వల్ల నిరుద్యోగ యువతకు నష్టం జరుగుతుందని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి,డి.తిరుపతి విమర్శించారు. రాష్ట్రంలో 2,878 ప్రొఫెసర్ పోస్టులు ఉంటే ప్రస్తుతం 753 మంది మాత్రమే పనిచేస్తున్నారని మిగతా 2,125 పోస్టులు ఖాళీగా ఉన్నాయని, వాటిని ఎందుకు భర్తీచేయడం లేదన్నారు.1,170 మంది ప్రొఫెసర్లు కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తుంటే వారిని ఎందుకు రెగ్యులరైజ్ చేయడం లేదని ఉద్యోగాల నోటిఫికేషన్ ఇవ్వకుండా ఉండేందుకు కోసమే ప్రభుత్వం నిర్ణయాలు చేస్తుందని దానివల్ల రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు తీవ్రనష్టం జరుగుతుందన్నారు. ప్రజా పాలన అంటే యువతకు ఉద్యోగాలు ఇవ్వకుండానే ఉండడమేనా అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వము ప్రొఫెసర్లకు వయోపరిమితి పెంపుతీసుకున్న నిర్ణయం మాదిరిగానే ఉద్యోగాల భర్తీ నిర్ణయం ఎందుకు తీసుకోవడం ప్రస్తుతం యూనివర్సిటీలో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీ చేస్తే యువతకు ఉద్యోగాలు వస్తాయని ప్రభుత్వం దాని గురించి నిర్ణయం చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు ఓ.చిరంజీవి, యస్.కరుణాకర్, సంతోష్, వర్ధన్, రాకేష్, అనిల్, మహేష్ లు తదితరులు పాల్గొన్నారు.

నల్ల బ్యాడ్జీలతో ఈజీఎస్ ఉద్యోగుల నిరసన

నవతెలంగాణ-హసన్‌పర్తి



మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథక ఉద్యోగులు శుక్రవారం హసన్ పర్తి ఎంపీడీఓ కార్యాలయం ముందు నల్ల బాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. సకాలంలో ప్రతి నెల వేతనాలు చెల్లించాలని ఉద్యోగులు నినదించారు. ఈ మేరకు ఇంచార్జి ఎంపిడిఓ కరుణాకరెడ్డికి ఉద్యోగులు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎపిఓ విజయలక్ష్మి మాట్లాడుతూ నిరంతరంగా ఉపాదీ కూలీలతో శ్రమిస్తున్న ఉద్యోగుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం తగదని అన్నారు.ఉపాదీ హామీ సిబ్బందికి గత మూడునెలలుగా వేతనాలు అందడం లేదని వాపోయారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఉపాధిహామీ ఉద్యోగులకు ప్రతి నెలా వేతనాలు చెల్లించి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈసీ రాంచంద్రం, గురుచరణ్ సింగ్, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

కేయూ రిజిస్ట్రార్‌గా ఆచార్య వి.రామచంద్రం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



కాకతీయ విశ్వవిద్యాలయం నూతన రిజిస్టర్ ఆచార్య వీ రామచంద్రంను నియమిస్తూ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్‌రెడ్డి ఆదేశాల మేరకు, అడ్మినిస్ట్రేషన్ విభాగ సహాయ రిజిస్ట్రార్ సిహెచ్.ప్రణయకుమార్ ఉత్తర్వులు జారీచేశారు. ప్రస్తుతం విశ్వవిద్యాలయ దూర విద్య కేంద్ర సంచాలకులుగా, సైకాలజీ విభాగ అధిపతిగా, కాలేజీ డెవలప్మెంట్ కౌన్సిల్ డీన్‌గా, విశ్వవిద్యాలయ విద్యాకళాశాల ప్రిన్సిపాల్‌గా పని చేస్తున్నారు, పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు అభినందించారు.

బీసీ రాజకీయ యుద్ధభేరిని జయప్రదం చేయాలి

నవతెలంగాణ-దామెర



ఫిబ్రవరి 2న జరుగు బీసీ రాజకీయ యుద్ధభేరి బహిరంగ సభను విజయవంతం చేయాలని సాంబారి నరేష్ అన్నారు. మండలంలోని ఊరుగొండ లోని పద్మశాలీలందరూ ప్రతి ఇంటి నుండి హనుమకొండలోని ఆర్ట్స్ కాలేజ్ మైదానంలో జరుగు బీసీరాజకీయ యుద్ధభేరి సభకు తరలి వెళ్లాలని నిర్ణయించుకున్నట్టు తెలిపారు. అనంతరం వారు వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు గడ్డం వెంకటేష్, గడ్డం మధుకర్, సాంబారి చరణ్, నాగరాజు, కూచన మహేష్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో క్షయ నిర్ధారణ పరీక్షలు

నవతెలంగాణ-దామెర

దామెర ఆరోగ్య కేంద్రం పరిధిలోని 14 గ్రామాలలో క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలను నిర్వహించినట్లు వైద్యాధికారి మంజుల తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో క్షయ వ్యాధి నిర్ధారణ అనుమానితుల నుండి 247 తేమడ పరీక్షలను శాంపిల్స్ ను సేకరించి జిల్లా క్షయ వ్యాధి నిర్ధారణ కేంద్రానికి పంపించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఇఓ అశోక్ బాబు, సూపర్‌వైజర్ శ్రీకాంత్, సౌందర్య, పి.పద్మ, పి.వనిత, కే.భారతి, ఎస్.శోభారాణి, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

పెంపుడు జంతువుల పట్ల అవగాహన కలిగి ఉండాలి

నవతెలంగాణ-ఆత్మకూరు



పెంపుడు జంతువుల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ పోల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం జిల్లా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో జంతు సంరక్షణ వారోత్సవాలు భా గంగా స్థానిక జెడ్పీహెచ్ఎస్‌లో నిర్వహించిన కార్యక్రమంలో డాక్టర్ పోల శ్రీని వాస్ మాట్లాడుతూ పెంపుడు జంతువుల పట్ల పెంపకం వాటి ద్వారా ప్రజల కు సంక్రమించే వ్యాధులపట్ల అప్రమత్తంగాఉండాలన్నారు. అనంతరం జం తు సంరక్షణ చట్టాలపై అవగాహన అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీ ల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు, డాక్టర్ నాగమణి, సహాయ సంచాలకులు, పశు రోగ నిర్ధారణ విభాగం, మండల పశువైద్యాధికారి డాక్టర్ ధర్మా నాయక్, డాక్టర్ వినయ్, వీఏఎస్, హెచ్ఎం నిర్మల, విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతిభా పరీక్ష విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-శాయంపేట

మండలంలో ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు శుక్రవారం నిర్వహించిన ఆన్‌లైన్ సైన్స్ ప్రతిభా పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. సందర్భంగా ప్రథమ స్థానంలో రంగు సంజయ్, ద్వితీయ స్థానంలో సాదు వంశీ, తతీయ స్థానంలో సాయిచరణ్ లు నిలిచారు. ఈ సందర్భంగా భౌతికశాస్త్ర ఉపాధ్యాయుడు సత్యప్రసాద్ మాట్లాడుతూ ప్రతిభ కనబర్చిన విద్యార్థులు జిల్లాస్థాయిలోజరిగే టెస్ట్‌లో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గుడుంబా పట్టివేత

నవతెలంగాణ-శాయంపేట

ప్రభుత్వ నిషేధిత గుడుంబాను మండలంలోని కొప్పుల గ్రామానికి శుక్రవారం తరలిస్తుండగ ఇద్దరు మహిళలను పట్టుకొని అరెస్ట్ చేసినట్లు ఎస్సై జక్కుల పరమేష్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం మండలంలోని జోగంపల్లి గ్రామంలో పెట్రోలింగ్ చేస్తుండగ పోలీసులు కొప్పుల గ్రామంలో ఇందిరా గాంధీ విగ్రహం వద్దకు చేరుకోగానే ఇద్దరు మహిళలు అనుమానస్పందంగా కనబడంతో వారి వద్ద ఉన్న సంచులను తనిఖీ చేయాగా వారి వద్ద 50లీటర్ల గుడుంబా లభ్యం కాగా గుడుంబాను స్వాధీనం చేసుకొని వారిని అరెస్ట్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్సై పరమేష్ తెలిపారు.

ఇందిరమ్మ ఇండ్ల సర్వే మళ్లీ చేయాలని వినతి

నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రంలో ఇటీవల చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో అవకతవకలు ఉన్నాయని మళ్లీసర్వే చేసి అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని గ్రామస్తులు శుక్రవారం ఎంపీడీఓ ఫణిచంద్రకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు శ్వేత రాజేశ్వరి శకుంతలలు మాట్లాడుతూ శాయంపేటలో ఇటీవల చేసిన ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో సర్వేయర్లు అవకతవకలు చేశారని ఈ నెల 24న జరిగిన గ్రామసభలో ప్రభుత్వ ఉద్యోగుల ఆర్థికంగా ఎదిగిన విదేశాల్లో ఉన్న, ఇతర రాష్ట్రాల్లో ఉన్న వారి పేర్లు చదివారని అర్హుల పేర్లు రాలేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు శ్రావణి, పద్మ ఉమాదేవి, రజిత, బిక్షపతి, రాము, వెంకటపతి తదితరులు పాల్గొన్నారు.

వేతనాలు పెంచిన మేయర్, కమిషనర్‌లకు కృతజ్ఞతలు

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



జనవరి 29న జరిగిన వరంగల్ నగర కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశాలలో 452 మంది కార్మికులకు రూ.16600లు, డ్రైవర్లకి వేతనాలు రూ.20,500లు ఇచ్చిన మాట ప్రకారం కౌన్సిల్లో పెట్టి ఆమోదింపజేసిన నగర మేయర్, కమిషనర్ సీఎంహెచ్వో లకి, కార్పొరేటర్లందరికి సీఐటీయూ మున్సిపల్ యూనియన్ హనుమకొండ జిల్లాఅధ్యక్ష, కార్యదర్శులు బరుపట్లమహేష్, టీ.ఉప్పలయ్యలు ధన్యవాదాలు తెలిపారు. శుక్రవారం కాజీపేటలోని ఇంపీరియల్ కాలనీ ఇంపీరియల్ కమ్యూనిటీ హాల్లో మండల అధ్యక్షులు రొంటాల కోటీశ్వర్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథులుగా వారు హాజరై మాట్లాడుతూ మిగిలిన కార్మికుల సమస్యలను కూడా పరిష్కరించాలన్నారు.

ఈ సమావేశంలో సిఐటియు మున్సిపల్ యూనియన్ హనుమకొండ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అరికెళ్ల వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి ఎర్ర నరేష్, టి సునీల్,అనుదీప్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిని ఇండ్లు లేని పేదలకు పంపిణీ చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జి. ప్రభాకర్ రెడ్డి
- సర్వే నెం.966లో ఎర్రజెండాలుపాతిన సీపీఐ(ఎం), పేదలు

నవతెలంగాణ-సుబేదారి



ప్రభుత్వ భూమిని ఇండ్లు లేనటువంటి పేద ప్రజలకు పంపిణీ చేసి ఇల్లు నిర్మించి ఇవ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జి. ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం న్యూ శాంపేట ప్రాంతంలోని సర్వే నెంబర్ 966లో గల ప్రభుత్వ భూమిని పేదలకు పంపిణీ చేయాలనే భూ పోరాటంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జి. ప్రభాకర్‌రెడ్డి, జిల్లా నాయకులు ఎం, చుక్కయ్య, కాజీపేట సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో న్యూ శాయంపేట విష్ణు ప్రియ గార్డెన్ వద్ద గల ప్రభుత్వ భూమి సర్వేనెంబర్ 966లోని 4.30 ఎకరాల ప్రభుత్వ భూమిని ఇండ్లు లేనటువంటి పేద ప్రజలకు పంచి ఇల్లు కట్టి ఇవ్వాలని ఆ ప్రభుత్వ భూమిలో ఎర్రజెండాలు పాతి వందలాది మంది ప్రజల సమక్షంలో ఆ భూమిని ఆక్రమించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) నాయకులు ప్రభాకర్‌రెడ్డి, చుక్కయ్యలు మాట్లాడుతూ హన్మకొండ జిల్లాలో తెలంగాణ సీపీఐ(ఎం) నాలుగవ రాష్ట్ర మహాసభల స్ఫూర్తిగా కాజీపేట మండలకమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఈ భూపోరాటాన్ని నిర్వహిస్తున్నా మన్నారు. నగరంలో అనేక ఏళ్లుగా నిలువ నీడ లేనటువంటి పేదలు ఇంటి అద్దెలు చెల్లించలేక నానాఇబ్బందులు పడుతున్నారని, చనిపోయిన శవాలను అద్దె ఇంటివారు ఉండనీయకపోవడం వలన కిరాయిదారులు నానా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. వేలాది ఎకరాల ప్రభుత్వ భూమి అన్యాక్రాంతమవుతుండగా చోద్యం చూస్తున్న ప్రభుత్వాలు ఆ భూమిని భూ కబ్జాదారుల నుండి రక్షించి పేదలకు పంచడంలో విఫలమవుతున్నాయని దుయ్యబట్టారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలు చేసే విధంగా కాజీపేట మండలంలోని ఇంటిస్థలం లేనటువంటి ప్రతి పేదవారికి ఇంటి స్థలం ఇచ్చి ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వాలని, భూ కబ్జాదారులు ఆక్రమించినటువంటి ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకోవాలన్నారు. లేనిచో రాబోవు కాలంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ప్రభుత్వ భూములలో ఇండ్ల స్థలాలు లేనటువంటి పేదలందరినీ సమీకరించి ఇండ్లు వేయించి ఆ భూములను ఆక్రమిస్తామని హెచ్చరించారు.

ఈ భూపోరాట కార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ మండల కార్యదర్శి ఓరుగంటి సాంబయ్య జిల్లా, మండల నాయకులు కారు ఉపేందర్, జంపాల రమేష్, తొట్టె మల్లేశం, మదన్‌చారి, దారనప్రభాకర్, సదానందం, ఎండి.షర్ఫుద్దీన్, జంపాల మురళి, జాటోత్ విజయ్, కుంచాల రమణయ్య, కురుకు రజిత, వనమాల, సరూప, లక్ష్మి, ఉమా,శారద, దినేష్, సాంబ లక్ష్మి, రమ, కోమల, ఇల్లు లేనటువంటి పేద ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

గొర్రెలు, మేకల పెంపకందారులు అభివృద్ధి చెందాలి

- 62వ డివిజన్ కార్పోరేటర్ జక్కుల రవీందర్ యాదవ్
- ఎన్నికల ముందు ఇచ్చిన హామీనీ అమలు చేయాలి
- జీఎంపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి లింగయ్య



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

గొర్రెలు మేకల పెంపకందారులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రమా రవీందర్‌యాదవ్ అన్నారు. శుక్రవారం కాజీపేట జీఎంపీఎస్ 2025 నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్‌ను 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రమా రవీందర్ యాదవ్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గొల్ల, కురుమలు రాజకీయంగా ఆర్థికంగా ఉద్యోగ, వ్యాపార రంగాలతో పాటు గొల్ల కురుమలు అన్ని రంగాలతో అభివృద్ధి చెందాలన్నారు. నిరంతరం గొర్ల కాపరుల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తున్న ఏకైక సంఘం గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం అన్నారు. ఈ సంఘం చేస్తున్న పోరాటాలు అభినందనీయమని భవిష్యత్తులో ఈ సంఘానికి ప్రత్యక్షంగా పరోక్షంగా తన సహకారం. ఉంటుందని అన్నారు. గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కాడబోయిన లింగయ్య మాట్లాడుతూ గొర్లకు మేకలకు సీజన్‌వ్యాధిగా వస్తున్న రోగాలపట్ల కాపర్లు డాక్టర్‌ను సంప్రదించి తగు చర్యలు తీసుకోవాలని, డాక్టర్లు రాసిచ్చిన మందులు మాత్రమే వాడాలన్నారు. గొల్ల కురుమలకు ఎన్నికల ముందు గత ప్రభుత్వం గొర్లు పంపిణీచేయకుండా మోసం చేసింది అని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రూ.2 లక్షల నగదు బదిలీ చేస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గతంలోని అవినీతి దీనిపై విచారణ జరుగుతుందని కట్టిన డిడిలను వాపసు చేసిందని అన్నారు.

ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల రమేష్, కార్తీక్, భాషబోయిన కుమార్. దాసరి రవీందర్. వత్తి సంఘాల జిల్లా నాయకులు జంపాల రమేష్, తొట్టె మల్లేశం, మ్యాదర బోయిన సంతోష్, రాము ,కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

కమిటీల పేరుతో కాలయాపన చేస్తున్న సీఎం : డాక్టర్ టి.రాజయ్య

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



ఎస్సీ వర్గీకరణ పై కమిటీల పేరుతో కాలయాపన చేయకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే వర్గీకరణ అమలు చేయాలని మాజీ ఉప ముఖ్యమంత్రి డాక్టర్ టి.రాజయ్య హితవుపలికారు. హనుమకొండ బీఆర్ఎస్ కార్యాలయంలో శుక్రవారం డాక్టర్ తాటికొండ రాజయ్య విలేకరులతో మాట్లాడుతూ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ఎస్సీ వర్గీకరణపై కమిటీల పేరుమీద కాలయాపన చేస్తున్నరు రేవంత్ రెడ్డి ముందు ఏమో మాదిగ వాళ్ళకి నా మద్దతు అంటూ వెనుక నుండి మాల వాళ్లను ముందుకు తోస్తున్నాడుఅసెంబ్లీలో నిండు సభ సాక్షిగా ఎస్సీ వర్గీకరణకు మద్దతు ఇస్తున్నాము అని చెప్పి ఇప్పుడు కమిటీల పేరుమీద కాలయాపన చేస్తున్నారు.ఇప్పటికైనా ఎస్సీ వర్గీకరణ చేసి ఎక్కువ శాతం జనాభా కలిగిన మాదిగలకు న్యాయం జరిగేలా చూడాలిఎస్సీ వర్గీకరణ జరిగితే తన సీఎం పదవి పోతుందేమో అని రేవంత్ రెడ్డి భయపడుతున్నాడు, ఎందుకంటే పైన క్యాబినెట్ నుండి ఇక్కడ క్యాబినెట్ వరకు అందరూ మాలలే ఉండేసరికి ఆయనకు పదవి భయం పట్టుకున్నదిఇప్పటికే ఎస్సీ వర్గీకరణ జరగకపోవడం వలన మొన్న ప్రకటించినటువంటి టీచర్ల పోస్టులలో ఎంబిబిఎస్ సీట్లలో అత్యధిక శాతం సీట్లు మాలలకే దక్కాయిఇప్పటికైనా రేవంత్ రెడ్డి తన మనసు మార్చుకుని ఎస్సీ వర్గీకరణకు అనుకూలమైన ప్రకటన చేయకపోతే రాబోవు కాలంలో మాదిగలంతా ఏకమై తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ సుధీర్ కుమార్, కార్పొరేట్ సోదా కిరణ్, పులి రజని కాంత్, బిరాస నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఇక నుంచి ఓట్లు, సీట్లు మావే

టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి సంగంరెడ్డి సుందర్‌రాజ్‌యాదవ్

నవతెలంగాణ-సుబేదారి



ఇక నుంచి ఓట్లు మావే సీట్లు మావే అని వరంగల్ - ఖమ్మం-నల్గొండ నియోజక వర్గ టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి సంగంరెడ్డి సుందర్ రాజ్ యాదవ్ అన్నారు. బీసీ యుద్ధ బేరి బహిరంగ సభను విజయవంతం చేయండని ఈసభ ఆరంభం మాత్రమే బీసీల మంతా ఏకమైనం అని అన్నారు. ఫిబ్రవరి 2న హన్మకొండలోని ఆర్ట్స్అండ్‌సైన్స్ కళాశాల మైదానం నిర్వహించే బీసీ రాజకీయ యుద్ధబేరి సభకు లక్షలాదిగా బీసీలు తరలి వచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. శుక్రవారం ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ మైదానంలో బహిరంగ సభ ఏర్పాట్లును బీసీనాయకులతో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయాలని, బీసీలకు 42శాతం రిజర్వేషన్లు స్థానిక సంస్థలలో మొదలు పెట్టి ఎమ్మెల్యే సీట్ల దాకా 6 శాతం ఉన్న మీకు 10శాతం రిజర్వేన్లు ఎందుకు అని ఈడబ్ల్యూఎస్ రిజర్వ్ షన్లను వెంటనే రద్దు చేయాలన్నారు. గత 77 ఏళ్లుగా ఎస్సీ, ఎస్టీ, బీసీలపై వివక్ష కొనసాగుతుందని ఇక వారి ఆటలు సాగవనే పరిస్థితికి బీసీలు చేరుకున్నారన్నారు. ఈ సభ ఆరంభం మాత్రమేనని..హన్మకొండ రేపు నిర్వహించే రాజకీయ యుద్ధబేరి సభ విజయభేరి సభగా మారబోతుందన్నారు. ఉపాధ్యాయుల సమస్యలు తెలిసినవాడిగా ఖమ్మం-నల్గొండ-వరంగల్ ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీగా ఇండిపెండెంట్ గా మీ ముందుకు వస్తున్నా ఆశిర్వదించాలని సుందర్ రాజ్ యాదవ్ కోరారు. ముదిరాజు రాష్ట్ర ప్రదాన కార్యదర్శి పల్లబోయిన అశోక్ మాట్లాడుతూ రాజకీయయుద్ధభేరి సభకు వరంగల్ జిల్లా గ్రామాల నుండి స్వచ్ఛందంగా తరలివచ్చేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ సభ తర్వత తెలంగాణలో రాజకీయ మార్పులు రాబోతున్నాయన్నారు.

ఈ సమావేశంలో సంఘాల నాయకులు బోనగాని యదగిరి గౌడ్, గిరబోయిన రాజయ్య, వేణుగౌడ్, పులి రజనికాంత్, బుట్టి శ్యాం యాదవ్, మల్లేషం, నరేష్‌గౌడ్, నరేందర్, శ్రీనివాస్, అరుణ, ఓదేలు, సోమయ్య, కనకరాజు, సురేందర్, శివశంకర్, రాజగోపాల్, రాజమహ్మద్, కందికోండ వేణుగోపాల్, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ తప్పదు

వరంగల్ ఈస్ట్ జోన్ డీసీపీ రవీందర్

నవతెలంగాణ-ఆత్మకూరు



ఆత్మకూరు పోలీస్ స్టేషన్లో సబ్ ఇన్స్పెక్టర్ గ పని చేస్తున్న తంగేళ్ల గోవర్ధన్ గురువారం పదవి విరమణ పొందారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వరంగల్ ఈస్ట్ జోన్ డీసీపీ రవీందర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు పదవీవిరమణ అనివార్యమని అన్నారు. పోలీస్ శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులకు,ఇతర ఉద్యోగుల కన్నా ప్రత్యేక బాధ్యతలు ఉంటాయని అన్నారు. పోలీస్‌శాఖ అంటేనే అన్ని శాఖల, ప్రజల బాగోగులను చూసు కోవడం మాపోలీస్ ఉద్యోగుల ప్రత్యేకవిధి అని కొనియాడారు. ప్రజాసేవలో రాజ్యాంగబద్ధంగా ఉద్యోగం చేయడం మావిధి అన్నారు.పదవి విరమణ పొందుతున్న తంగేళ్ల గోవర్ధన్ 41ఏళ్లు ఉద్యోగం చేసి ప్రజల మన్ననలు పొంది మన పోలీస్ శాఖ నుండి విరమణ పొందడం నాకెంతో బాధ కలిగిస్తుందన్నారు. శేష జీవితంలో వారి కుటుంబ సభ్యులతో కలిసి గోవర్ధన్ దంపతులు జీవిస్తారని ఆశిస్తూ మరొకసారి వారు ఆయురారోగ్యాలతో శేష జీవితం గడపాలని కోరుకుంటున్నాను.

ఈ కార్యక్రమంలో పరకాల ఏసీపి సతీష్ బాబు, ఆత్మకూరు సిఐ ఆర్ సంతోష్‌కుమార్, పరకాల సిఐ క్రాంతి కుమార్, శాయంపేట సబ్ ఇన్స్పెక్టర్ పరమేశ్వర్, స్థానిక ఎస్సై తిరుపతి, స్థానిక పోలీస్ స్టేషన్ సిబ్బంది, గోవర్ధన్ కుటుంబ సభ్యులు, స్నేహితులు, జర్నలిస్టులు, కాలనీవాసులు ఎస్సై గోవర్ధన్ ఉమాదేవి దంపతులను ఘనంగా సన్మానించారు.

వాకర్స్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



వాకర్స్ ఆధ్వర్యంలో ఏకశిలా పార్కు చుట్టు ఉన్న గుంతల్లో రీసైకిల్ మెటీ రియల్‌తో శుక్రవారం పూడ్చివేశారు. విద్యా వికాస ప్రేరణ ఫౌండేషన్ అధ్యక్షు లు పెండ్లి ఉపేందర్‌రెడ్డి మాట్లాడుతూ అందరి సహకారంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు.

మెజారిటీ ప్రజలు సంఘటితం కావాలి

- ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



ఫిబ్రవరి 2న వరంగల్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల సుబేదారి ప్రాంగణంలో జరుగు తున్న బీసీ రాజకీయ యుద్ధభేరి బహిరంగ సభను విజయవంతం చేయడం 90 శాతం బడుగు, బలహీన, మైనారిటీ వర్గాల బాధ్యతగా గుర్తించాలని విశ్రాంత ప్రొఫెసర్ కూరపాటి వెంకట్ నారాయణ పిలుపునిచ్చారు. హనుమకొండలో తన స్వగహములో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వెంకట్ నారాయణతో పాటు ప్రొఫెసర్ దినేష్‌కుమార్, ఫోరం ఫర్ బెటర్ వరంగల్ అధ్యక్షులు పుల్లూరుసుధాకర్, సీనియర్ అడ్వకేట్ గుడిమల్ల రవికుమార్, ధారబోయిన సతీష్. కేయూ పరిశోధక విద్యార్థి సూత్రపు అనిల్‌తో పాటు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గుర్తించబడిన 34 వెనుకబడిన కులాల జనాభా రాష్ట్ర మొత్తం జనాభాలో 54శాతం లేదా 2 కోట్ల 40 లక్షల వరకు ఉంటుందని స్వాతంత్ర్యం వచ్చిన 75 ఏళ్ల నుండి రాజ్యాంగం అమలు జరుగుతున్నప్పటికీ వెనుకబడిన కులాల రాజకీయ, ఆర్థిక, సామాజిక స్థితిగతులు మాత్రం మారలేదన్నారనీ విశ్రాంత ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ అన్నారు. ప్రత్యేక రాష్ట్రంలో కూడా పరిస్థితులు ఇలా కొనసాగితే బీసీ ముఖ్యమంత్రి కావడానికి అవకాశాలు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రస్తుతం కనీసం బీసీ కులాల జనాభా దామాషా ప్రకారం కూడా రాష్ట్ర మంత్రివర్గంలో స్థానం కల్పించడం లేదని 75 సంవత్సరాల నుండి రెండు మూడు కులాలు మాత్రమే అధికారాన్ని గుప్పిట పెట్టుకొని ఉన్నత పదవులన్నీ పంచుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

యూనివర్సిటీల్లో నియామకాలు చేపట్టాలి

- ఆకుట్ కార్యదర్శి ప్రొఫెసర్ మామిడాల ఇస్తారి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని యూనివర్సిటీ ప్రొఫెసర్ల పదవీ విరమణ వయసు 60 నుండి 65 సంవత్సరాలకు పెంచడాన్ని అసోసియేషన్ ఆఫ్ కాకతీయ యునివర్సిటీ టీచర్స్ (అకుట్) హర్శిస్తుందని శుక్రవారం కేయూలో జరిగిన అకుట్ పాలక మండలి సమావేశంలో ఆ సంఘం జనరల్ సెక్రటరి ప్రొఫెసర్ మామిడాల ఇస్తారి అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఉన్నత విద్యా ప్రమాణాలను మెరుగుపరిచేందుకు 2025 జనవరి 28న విడుదలైన జీవో ఎంఎస్ నెం.3 ద్వారా వర్సిటీ టీచర్ల పదవీ విరమణ వయస్సు పెంచడం ఓ చారిత్రాత్మక నిర్ణయం అని అన్నారు. అనుభవజ్ఞులైన అధ్యాపకులను కొనసాగించడమే కాకుండా, విశ్వవిద్యాలయాల విద్యా ప్రమాణాలు, విద్యా స్థాయిని కూడా మెరుగుపరచటంలో ప్రభుత్వ నిర్ణయం తోడ్పడుతుందని అన్నారు. రాష్ట్రం లోని అన్ని వర్సిటీల్లో ఖాళీగా వున్న అసిస్టెంట్, అసోసియేట్, ప్రొఫెసర్ల పోస్టులను వెంటనే భర్తీ చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆకుట్ సంయుక్త కార్యదర్శి కిషోర్ కుమార్, ట్రెజరర్ ప్రో. శ్రీనివాస్, పాలక మండలి సభ్యులు రామచంద్రం, రాజేందర్, ప్రొఫెసర్‌లు వెంకయ్య, నాగరాజు, కుంట ఐలయ్య, శ్రీసం నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఆంజనేయ ఆలయంలో రేవూరి ప్రత్యేక పూజలు

వతెలంగాణ-నడికూడ



మండలంలోని చౌటుప్పర్తిలో శ్రీ అభయ వీరాంజనేయ స్వామి విగ్రహ పునరుద్ధరణ కార్యక్రమంలో భాగంగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రజలు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామిని కోరుకున్నారు. ఎమ్మెల్యే వెంట పూజలో మాజీ సర్పంచ్ గూడెం కృష్ణమూర్తి, ఆలయ కమిటీ మెంబర్స్, అలాగే కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

శిక్షణ నిలయంలో ప్రవేశాలకు దరఖాస్తులు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

సన్మార్గం సత్ ప్రవర్తన శిక్షణ నిలయంలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సన్మార్గంసత్ ప్రవర్తనశిక్షణ ప్రధాన పర్యవేక్షకులు కుసుమ శ్రీనివాస్ కొలన్ పాక సుమన్ శాస్త్రిలు తెలిపారు. జనవరి 31 నుండి ఏప్రిల్ నెల వరకు అడ్మిషన్ కొనసాగుతుందన్నారు. శిక్షణ వేదిక ప్రోగ్రెస్ హై స్కూల్ దగ్గర, ఇందిరా నగర్ రోడ్, యాదవ నగర్ హనుమకొండ లో నిర్వహిస్తానమని వారు మీడియా పరంగా తెలిపారు. వివరాలకు 9849267993, 9908443451 నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

జేఏ ఆత్మహత్యకు కారకులను సస్పెండ్ చేయాలి

- ట్రెంగ రాష్ట్ర అధ్యక్షులు కొండమల్ల రవి

నవతెలంగాణ-సుబేదారి

ప్రవీణ్ కుమార్ ఆత్మహత్య గల కారకులను వెంటనే సస్పెండ్ చేయాలని తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ నాన్-గెజిటెడ్ అసోసియేషన్ (ట్రెంగ) రాష్ట్ర అధ్యక్షులు కొండమల్ల రవి డిమాండ్ చేశారు. నల్లగొండ జిల్లా మిర్యాలగూడ తహశీల్దారు కార్యాలయంలో జూనియర్ సహాయకునిగా పనిచేస్తున్న ప్రవీణ్ కుమార్ ఉదయం నుండి రాత్రి వరకు గ్రామాల్లో సర్వేచేయడం వలన మానసికంగా ఒత్తిడికి లోనై తన తల్లికి ఫోన్ చేసి నేను ఈ ఉద్యోగం చేయలేనని చెప్పికాల్వలో దూకి ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. వేధించిన అధికారులను వెంటనే సస్పెండ్ చేసి చర్యలు తీసుకోవాలని, మరణించిన ప్రవీణ్ కుమార్ కుటుంబంలోని ఒకరికి ఉద్యోగం ఇప్పించి వారికుటుంబానికి న్యాయం చేయాలన్నారు. ఇలాంటి సంఘటనలు మరెక్కడా జరుగకుండా చూడాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఆర్ట్స్ కళాశాల డిగ్రీ సెమిస్టర్ పరీక్షల ఫలితాలు వెల్లడి

నవతెలంగాణ-సుబేదారి



కేయూ ఆర్ట్స్అండ్‌సైన్స్ కళాశాల గత నవంబర్, డిసెంబర్‌లో నిర్వహించిన బిఏ, బీకాం, బీఎస్సీ డిగ్రీ మొదటి, మూడవ, ఐదవ సెమిస్టర్ పరీక్షల ఫలితాలను శుక్రవారం ప్రిన్సిపల్ కార్యాలయంలో కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి, కాకతీయ విశ్వవిద్యాలయం పరీక్షల నియంత్రణ అధికారి ప్రొఫెసర్ కట్ల రాజేందర్ విడుదల చేశారు. ఇందులో మొదటి సెమిస్టర్ 592 మంది ఉత్తీర్ణత 43.5 9 శాతం, మూడవ సెమిస్టర్‌లో 601మంది ఉత్తీర్ణత 58.69, ఐదవ సెమిస్టర్ పరీక్షలో 519 మంది 65.04 శాతం ఉత్తీర్ణత సాధించారు. మొత్తం 53.84 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జ్యోతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పుల్ల రమేష్, పరీక్షల విభాగం అధికారులు డాక్టర్ గిరిప్రసాద్, విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

జిమ్ సెంటర్‌ను ప్రారంభించిన మంత్రి శ్రీధర్‌బాబు

నవతెలంగాణ-మల్హర్‌రావు/కాటారం



కాటారం మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన జిమ్ సెంటర్‌ను తెలంగాణ రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ శరీర దారుఢ్యానికి జిమ్ ఎంతగానో ఉపయోగ పడుతుందని, ప్రతి ఒక్కరూ తమకు అనుకూల సమయాన్నిబట్టి జిమ్ చేస్తే ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ కాటారం మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్‌రెడ్డి గృహప్రవేశానికి హాజరై శుభాకాంక్షలు తెలిపారు. మంత్రిని జిమ్ నిర్వాహకులు శాలువాతో ఘనంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు యూత్ కాంగ్రెస్, మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కుష్టు వ్యాధిపై అవగాహనా సదస్సు

నవతెలంగాణ-మంగపేట



మండలంలోని చుంచుపల్లి బాలికల ఆశ్రమ పాఠశాలలో శుక్రవారం చుంచుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు చిన్న పాక యమున విద్యార్థులకు కుష్టి వ్యాధిపై అవగాహన సదస్సును నిర్వహించారు.ఈ సందర్భంగా కుష్టి వ్యాధి నిర్మూలనకు విద్యార్థినీలతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం యమునా విద్యా ర్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఒంటిపై ఎక్కడైనా మచ్చలు ఉంటే వాటిని గిల్లి పరీక్షించుకోవాలన్నారు. నొప్పి లేకుండా ఉంటే సమీపంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కుష్టు వ్యాధి నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



గద్దర్ విగ్రహం ఏర్పాటు చేస్తా

భూపాలపల్లిలో ప్రజా యుద్ధనౌక జయంతి

గద్దర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

గద్దర్ వర్ధంతి నాటికి భూపాలపల్లి లోని మంజునగర్ సెంటర్లో గద్దర్ విగ్రహం ఏర్పాటు చేస్తామని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ ఉద్యమ కెరటం, ప్రజా యుద్ధ నౌక గద్దర్(గుమ్మడి విఠల్)జయంతి ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ మహనీయుడికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు గద్దర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తన కలం గళంతో గద్దర్ తెలంగాణ ఉద్యమానికి ఊపిరులూదారని అన్నారు. సమాజంలో ఉన్న అసమానతలు, వివక్షలకు వ్యతిరేకంగా ఎలుగెత్తిన గొంతుక గద్దర్ అని స్మరించుకున్నారు. గద్దర్ జయంతిని ప్రజా ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడంతో పాటు, వారి పేరుతో అవార్డు నెలకొల్పి ప్రతి ఏటా కవులు, కళాకారులు, సినీ ప్రముఖులకు ప్రదానం చేయాలని నిర్ణయించిన విషయాన్ని ఎమ్మెల్యే గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికారిక ప్రతినిధి గాజర్ల అశోక్, మాజీ కౌన్సిలర్‌లు దాట్ల శ్రీనివాస్, చల్లూరి రేణుక.కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పిప్పాల రాజేందర్, టిపిసిసి సభ్యులు చల్లూరి మధు,కాంగ్రెస్ నాయకులు అంబాల శ్రీనివాస్, నరేష్,తోట రంజిత్ మహిళా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



హెల్మెట్ ధరించి రోడ్డు ప్రమాదాలు నివారించాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

హెల్మెట్ ధరించి రోడ్డు ప్రమాదాలను నివారించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే తెలిపారు.శుక్రవారం జాతీయ రహదారి భద్రత మాసోత్సవంలో భాగంగా రవాణా శాఖ మరియు పోలీసులు శాఖా సంయుక్త ఆధ్వర్యంలో హెల్మెట్ మోటార్ సైకిల్ అవగాహన ర్యాలీ ని జాతీయ రహదారి మాస ఉత్సవాల ముగింపు సందర్భంగా కలెక్టర్ కార్యాలయం నుండి గణేష్ చౌక్ మీదుగా అంబేద్కర్ కూడలి వరకు , కలెక్టర్, ఎస్పీ, డిఎస్పీ స్వయంగా హెల్మెట్ ధరించి బైక్ ర్యాలీని నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ, జిల్లా ఎస్పీ కిరణ్‌ఖరే మాట్లాడుతూ...రోడ్డు భద్రతను తప్పనిసరిగా పాటించాలని,తద్వారా మనకు మన కుటుంబాలకు ఎంతోమేలు చేసిన వారం అవుతామని తెలిపారు. జిల్లా పోలీసు శాఖ, జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ చేపట్టి యువతకు డ్రైవింగ్ లైసెన్స్ అందించాలన్నారు. కారు నడిపేటప్పుడు విధిగా సీట్ బెల్టు ధరించాలని, ఆటో డ్రైవర్లు విధిగా యూనిఫామ్ డ్రైవింగ్ లైసెన్స్ వాహనానికి సంబంధించిన అన్ని ధ్రువీకరణ పత్రాలు వెంట ఉంచుకోవాలని అన్నారు. మద్యం సేవించి వాహనం నడిపితే కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఎదురవుతుందని అన్నారు.రాష్ డ్రైవింగ్ త్రిబుల్ రైడింగ్ చేయకూడదని దేశంలో 70శాతం ప్రమాదాలలో ముఖ్యంగా ద్విచక్ర వాహనాల ప్రమాదాలు ఎక్కువగా జరిగాయన్నారు.కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పీ బోనాల కిషన్, జిల్లా రవాణా శాఖ అధికారి సామ్యూని, డి.ఎస్.పి సంపత్ రావు, ఎమ్మార్వో శ్రీనివాస్, భూపాలపల్లి సిఐ డి నరేష్ కుమార్, చిట్యాల సిఐ మల్లేష్ యాదవ్, జిల్లా మెడికల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ కిరణ్, పోలీసు,రవాణా శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



అవకాశాలను అందిపుచ్చుకోవాలి

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రమణరావు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

యువత అవకాశాలను సద్వినియోగం చేసుకొని నేటి సమాజంలోని ప్రతి సమస్యను క్షుణ్ణంగా అర్థం చేసుకొని సృజనాత్మకత ఆలోచనలతో విద్యార్థులందరూ ఉపాధి ఉద్యోగ వ్యాపార అవకాశాలుగా మలుచుకోవాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రమణరావు తెలిపారు. శుక్రవారం భూపాలపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో యూత్ ఫర్ సోషల్ ఇంపాక్ట్ (వై ఎఫ్ ఎస్ ఐ) అవగాహన కార్యక్రమంలో ప్రిన్సిపల్ రమణారావు మాట్లాడుతూ... నేటి యువత గ్రామీణ ప్రాంతాల్లోని సమస్యలపై అవగాహన కలిగి ఉండి పరిష్కార మార్గాలను అన్వేషించి తద్వారా వచ్చిన అవకాశాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అకాడ మిక్ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ కోఆర్డినేటర్ డాక్టర్ కాత్య మరియు అధ్యాపక బృందం, విద్యార్థులు, అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

పద్మశాలి సంఘం మండల కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-టేకుమట్ల

మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం చేనేత విభాగం నాయకులు ఆడెపు సంపత్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం మండల కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా దూడం రాజు, ఉపాధ్యక్షులు ఆడిచర్ల బలరామమూర్తి ప్రధాన కార్యదర్శి కుడికాల రాజేందర్, సహాయ కార్యదర్శి ఆనందపు రాజేందర్, కోశాధికారి నాగుల సాంబశివుడు, ప్రచార కార్యదర్శి డాక్టర్ పెంట రంజిత్‌కుమార్, కార్యవర్గ సభ్యులుగా గాజుల ఓదెలు, ఊషకోయాల శంకర్, కోమాకుల హనుమంతు, పెంట రంజిత్, బండి మహేందర్‌ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు ఎలగొండ రాజేంద్రప్రసాద్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ అడ్డగట్ల శ్రీధర్ , యువజన విభాగం రాష్ట్ర నాయకులు సంఘం శ్రావణ్ హాజరయ్యారు.

సైబర్ క్రైమ్ నేరాలపై అవగాహన కల్పించాలి

డ్రగ్స్ రహిత జిల్లాగా ములుగును తీర్చిదిద్దాలి

మావోయిస్టు కార్యకలాపాలపై నిఘా పెట్టాలి

ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండాలి

హోంగార్డ్, ఆర్గనైజేషన్ అడిషనల్ డీజీపీ స్వాతి లాక్రా

నవతెలంగాణ-ములుగు



ములుగు జిల్లాలోని ప్రజలకు సైబర్ క్రైమ్ నేరాలపై అవగాహన కల్పించాలని, యువత డ్రగ్స్‌కి బానిసలు కాకుండా చర్యలు తీసుకోవాలని డ్రగ్స్ రహిత జిల్లాగా ములుగును మార్చాలని, గ్రామీణ యువత నిషేధిత మావోయిస్టు భావజాలానికి లోను కాకుండా ఉద్యోగ అవకాశాలు కల్పించాలి అని, మావోయిస్టు కార్యకర్తలపై అనునిత్యం నిగా ఉంచాలని, ములుగును మావోయిస్టు రహిత జిల్లాగా మార్చాలని ఆర్గనైజేషన్, హోంగార్డ్స్ అడిషనల్ డీజీపీ స్వాతి లక్రా అధికారులకు సూచించారు. వార్షిక తనీఖీల్లో భాగంగా ములుగు జిల్లా పోలీస్ తనీఖీ కోసం శుక్రవారం ఉదయం ఆర్అండ్‌బి అతిథి గృహానికి చేరుకున్న అడిషినల్ డీజీపీకి ములుగు జిల్లా ఎస్పీ డా.శబరీష్.పి పుష్పగుచ్చాలు అందజేసి స్వాగతం పలికారు. సాయుధ పోలీసులు గౌరవవందనం చేసారు. ఈ తనీఖీలో భాగంగా ఆర్అండ్‌బి అతిథి గృహంలో ములుగు జిల్లాకు చెందిన పోలీస్ అధికారులతో సమావేశమైన అడిషినల్ డీజీపీకి ముందుగా ములుగు జిల్లా విభాగం పనీతీరును, శాంతి భద్రత నియంత్రయణలో భాగంగా తీసుకుంటున్న ముందస్తు చర్యలపై జిల్లా ఎస్పీ పవర్ పాయింట్ ప్రజేంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా అడిషనల్ డీజీపీ మాట్లాడుతూ నేర నియంత్రణలో ములుగు జిల్లా పోలీస్ చేస్తున్న కృషిని, శాంతి భద్రతల్లో తీసుకుంటున్న రక్షణ చర్యలను, లోక్ అదాలత్ ద్వారా కేసుల సత్వర పరిష్కారానికి చేస్తున్న కృషిని ప్రశంసించారు. మహిళలకు సంబంధించి ఫిర్యాదులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాల్సి వుంటుందని, మహిళ రక్షణకై ఏర్పాటయిన షీ టీం పట్ల ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, షీటీంలో ఇచ్చే ఫిర్యాదుల విషయం అధికారులు సున్నితంగా వ్యహహరించాల్సి వుంటుందని, బాధితులకు న్యాయం కల్పించడంతో పాటు నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, డయల్ 100 నుండి వచ్చే ఫిర్యాదులపై స్టేషన్ అధికారులు, సిబ్బంది తక్షణమే స్పందించి సంఘటన స్థలానికి చేరుకోవాలన్నారు. సైబర్ నేరాలకు సంబంధించి వచ్చే ఫిర్యాదులపై స్టేషన్ అధికారులు తప్పక కేసు నమోదు చేయాలని, కోర్టుల్లో ట్రయల్స్ లో ఉన్న కేసులను అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండాలని, రోడ్డు ప్రమాదాల నివారణ కోసం సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రధానంగా విద్యార్థుల్లో ట్రాఫిక్, మత్తుపదార్థాలు , సైబర్ నేరాలు, ర్యాగింగ్‌లపై అవగాహన కల్పించేందుకు ప్రతి కళాశాలలో సేఫ్టీ వుమెన్, యాంటీ డ్రగ్స్, ట్రాఫిక్ స్టేఫ్టీ, ర్యాగింగ్‌కు లోను కాకుండా యాంటీ ర్యాగింగ్ కమిటీలుఏక్లబ్స్‌ను ప్రతి పీఎస్ పరిధిలో ఏర్పాటు చేసి సంబంధిత అధికారులు పర్యవేక్షించాలన్నారు. వీటీపై ప్రజలకు అవగాహన కల్పించేలా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని, బాలకార్మికుల వ్యవస్థ నిర్మూలకోసం నిరంతరం తనీఖీలు కోనసాగించాలని అడిషినల్ డీజీపీ తెలిపారు. అనంతరం జాకారంలోని డిటిసి సెంటర్‌ను, ఏఆర్ హెడ్ క్వార్టర్స్‌లోని డాగ్ స్కాడ్, ప్రస్తుత డిపిఓ భవనాన్ని పరిశీలించారు.ఈ కార్యక్రమములో ములుగు జిల్లా ఓఎస్డి గీతే మహేష్ బాబా సాహెబ్, ఏఆర్ అడిషనల్ ఎస్పీ సదానందం, ఏటూరునాగారం ఏఎస్పి శివం ఉపాధ్యాయ, ములుగు డిఎస్పి ఎన్ రవీందర్ తో పాటు ఇన్స్‌పెక్టర్లు, ఆర్.ఐ లు ఎస్సైలు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

తాగునీటిపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

నవతెలంగాణ-భూపాలపల్లి



వేసవిలో తాగునీటికి ఇబ్బందులు తలెత్తకుండా రానున్న 10 రోజుల పాటు ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమం నిర్వహించాలని జిల్లాకలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో గ్రామ పంచాయితీ, మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓలు, ఎంపీఓలు, మిషన్ భగీరథ ఇంజినీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాబోవు వేసవిని దృష్టిలో ఉంచుకొని గ్రామాలలో మంచినీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపట్టాలని అధికారులను అదేశించారు. ఫిబ్రవరి 1వ తేది నుండి 10 రోజుల పాటు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి గ్రామాలలో నిరుపయోగంగా ఉన్న బోర్లు, చేతి పంపులు, పైపులైను లీకేజీలు, కొత్త పైపులైన్లు ఏర్పాటు, గేట్ వాల్స్ లీకేజీలను గుర్తించి నివేదిక అందచేయాలని ఆదేశించారు. గ్రామాలలో మంచినీటికి సంబంధించి ఏదైనా సమస్య ఉండి మిషన్ భగీరథ ద్వారా నీరు సరఫరా జరగకపోతే ప్రత్యామ్నయంగా గ్రామాలలోని ప్రైవేటు బోరు వెల్స్, బావులను గుర్తించాలని సూచించారు. నీటి సమస్య ఉన్న ప్రాంతాల్లో నీటి సరఫరాకు ట్యాంకర్లను పంపడానికి కార్యాచరణ సిద్ధం చేయాలని ఆదేశించారు. గత వేసవిలో సమస్య ఎదురైన గ్రామాల్లోనే కాక అన్నిచోట్ల నీటి పంపులు, పైపులను తనిఖీ చేస్తారని, ఎక్కడైనా సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించి వచ్చే ఐదు నెలల పాటు నీటి సరఫరా సాగేలా ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు.తాగునీటి సరఫరాలో ఎదురవుతున్న అవాంతరాలను ఎప్పటికప్పుడు తెలుసుకునేలా గ్రామ, మండల స్థాయి కమిటీలు ఏర్పాటు చేయను న్నామని, ఈ కమిటీలతో పాటు అధికారులు సైతం క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యలను గుర్తిస్తారని తెలిపారు. వీటిని పరిష్కరించడం ద్వారా నీటి సరఫరా ఇక్కట్లను అధిగమించేందుకు మిషన్ భగీరథ నీటి విజియోహంపై అవగాహన సదస్సులు నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్,విజయలక్ష్మి, జిల్లా పంచాయితీ అధికారి నారాయణరావు, మండల ప్రత్యేక అధికారులు, మిషన్ భగీరథ ఇంజినీరింగ్ అధికారులు, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, ఎంపిఓలు పాల్గొన్నారు.

పాఠకులకు పుస్తకాలు అందుబాటులో ఉంచాలి

జిల్లా అదనపు కలెక్టర్ ఎల్ విజయలక్ష్మి

నవతెలంగాణ-భూపాలపల్లి



పోటీ పరీక్షలకు సిద్ధపడే పాఠకులకు పుస్తకాలు అందుబాటులో ఉంచాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎల్ విజయలక్ష్మి తెలిపారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో గ్రంథాలయ పాలకవర్గ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పుస్తక ప్రియులకు, పోటీ పరీక్షలకు సిద్ధపడే వారికి ఉపయోగకరంగా జిల్లాలోని గ్రంథాలయాలను అభివృద్ధి చేయాలన్నారు. జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయతీ, మునిసిపాలిటీ నుండి ఎప్పటికప్పుడు గ్రంథాలయ పన్ను చెల్లించాలని అదనపు సంబంధిత అధికారులకు సూచించారు. జిల్లాలోని ప్రతి గ్రంథాలయంలో విజ్ఞానాన్ని అందించే పుస్తకాలను పాఠకులకు అందుబాటులో ఉంచాలని సూచించారు. 2024-2025ఆర్థిక సంవత్సరంలో ఖర్చు చేసిన వివరాలు, 2025-2026 బడ్జెట్ అంచనాల ఆమోదం కోసం పంపేందుకు అధికారులతో సమీక్షించారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి సత్యనారాయణరావు, జిల్లా గ్రంధాల సంస్థ కార్యదరి టి. శ్రీలత, జిల్లా విద్యాశాఖ నుండి రమేష్, పౌర సంబంధాల సమాచార శాఖ నుండి హన్మంత్, గ్రంథాలయ సిబ్బంది చంద్రమౌళి, రవీందర్ పాల్గొన్నారు.

సైన్స్ టాలెంట్ టెస్టులో కాటాపూర్ విద్యార్థుల ప్రతిభ

ఎంఈఓ చేతుల మీదుగా బహుమతులు ప్రదానం

నవతెలంగాణ-తాడ్వాయి



ఫిబ్రవరి 28 నాడు జరిగే సైన్స్ టాలెంట్ టెస్టలను పురస్కరించుకొని శుక్రవారం మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనంలో ఆన్లైన్ ద్వారా సైన్స్ టాలెంట్ టెస్టులను ఎంఈఓ రేగ కేశవరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇందులో మండలంలోని కాటాపూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాల చెందిన విద్యార్థులు పి ఎబిలైజర్ కు ప్రథమ బహుమతి, ఎస్.కె నిజాముద్దీన్ అనే విద్యార్థికి ద్వితీయ బహుమతి, టి అస్మిత కేజీబీవీ పాఠశాలకు చెందిన విద్యార్థినికి తతీయ బహుమతి గెలుపొందారు. ప్రతిభ కనబరిచిన సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో ప్రథమ, ద్వితీయ రెండు బహుమతులు సాధించి ప్రతిభ కనబరిచిన కాటాపూర్ జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల విద్యార్థులకు, ఎంఈఓ రేగ కేశవరావు, ఉపాధ్యాయ బందం అభినందించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి రేగ కేశవరావు మాట్లాడుతూ సైన్స్‌లో ఉత్తమ ప్రతిభ ను వెలికితీయడంలో భాగంగా నిర్వహించిన ఆన్లైన్ సైన్స్ టాలెంట్ టెస్టులో ప్రథమ ద్వితీయ బహుమతులు పొందడం ఎంతో అభినందనీయమని, వీరు ఇంకా జిల్లా రాష్ట్రస్థాయిలో కూడా ప్రతిభ కనబరిచి ఉత్తమ విద్యార్థులుగా విజేతలుగా నిలవాలని మన మండలం పేరు రాష్ట్రస్థాయిలో ఉంచుతారని ఆకాంక్షించారు. ప్రధానోపాధ్యాయులు బాణాల సుధాకర్, సైన్స్ సబ్జెక్టు టీచర్లకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి రేగ కేశవరావు, ఉపాధ్యాయులు సక్రు నాయక్, భుజంగరావు చంద్రారెడ్డి శ్రీదేవి సుజాత లక్ష్మయ్య రమేష్ పాల్గొన్నారు.

కోటగుళ్ల శిల్ప సంపద అద్భుతం

కాగ్ సీనియర్ ఆడిట్ అధికారి శివకుమార్

నవతెలంగాణ-గణపురం



కాకతీయులు నిర్మించిన కోటగుళ్ల శిల్ప సంపద మహా అద్భుతమని కాగ్ సీనియర్ ఆడిట్ అధికారి శివకుమార్ అన్నారు. కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లలో శుక్రవారం ఆయన స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించారు. భూపాలపల్లి జిల్లాకు అధికారిక కార్యక్రమంలో భాగంగా వచ్చిన సందర్భంగా కోట గుళ్లను సందర్శించారు. ఈ సందర్భంగా కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కోటగుళ్ల ఆలయం రామప్ప నిర్మాణాన్ని పోలినవిధంగా ఉందని, ఇక్కడి శివలింగం ఎంతో అద్భుతంగా ఉందన్నారు. ఆలయాన్ని సందర్శించి స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించడం ఆనందంగా ఉందని అన్నారు.అనంతరం ఆలయ అర్చకులు నాగరాజు వారిని శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. ఆయన వెంట అసిస్టెంట్ ఆడిట్ అధికారి రవికుమార్, గణపురం ఎస్ఐ రేఖ అశోక్ లు ఉన్నారు.



మిషన్ భగీరథ తాగునీటి సరఫరాపై ఆరా తీయాలి

యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

నవతెలంగాణ-ములుగు

ఇంటింటికి వెళ్లి మిషన్ భగీరథ త్రాగునీటి సరఫరాపై ఆరా తీయాలని, ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్ మూడు నెలలకు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మిషన్ భగీరథ వాటర్ సప్లై పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వేసవికాలం సమీపిస్తున్నందున ముందస్తు చర్యల్లో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి మిషన్ భగీరథ వాటర్ సప్లై గురించి అడిగి తెలుసుకుని ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్ మూడు నెలలకు గాను ప్రణాళికలు రూపొందించుకోవాలని అధికారులను ఆదేశించారు. గతేడాది అనుభవం దృష్టిలో పెట్టుకొని వేసవిలో తాగునీటి సమస్యలు రాకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సూచించారు. సమీపంలో ఉన్న బావులు, చెరువులు, హ్యాండ్ పంపులు, లోకల్ బోర్వెల్స్, ట్యూబ్ వెల్స్, వ్యవసాయ బోర్లు గుర్తించి ముందస్తుగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో కే సురేష్ మిషన్ భగీరథ సి ఈ వరంగల్, మల్లేశం ఎస్ ఈ, ఆర్డబ్ల్యూఎస్ డీఈలు ఏఈలు, 9 మండలాల ఎంపీడీవోలు, ఎంపీలు, జిల్లాలోని పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



ఉద్యోగ విరమణ పొందిన ఊకే నాగమణి

ఉపాధ్యాయురాలికి సన్మానం

నవతెలంగాణ-తాడ్వాయి

ఉద్యోగ విరమణ పొందిన ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయురాలు ఊకే నాగమణికి ఉపాధ్యాయ బృందం ఘనంగా వీడ్కోలు తెలిపారు. మండల వ్యాప్తంగా ఉన్న ఆశ్రమ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలు, వివిధ శాఖలకు సంబంధించిన ఉద్యోగస్తులు కూడా నాగమణి పదవీ విరమణ పొందిన నేపథ్యంలో వారికి శుక్రవారం పాఠశాలలో వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేసి విద్యార్థులు ఉపాధ్యాయులు ఘనంగా శాలువాలతో సత్కరించారు. అనంతరం మండల విద్యాశాఖ అధికారి రేగ కేశవరావు, ఉపాధ్యాయ సంఘాల నేతలు, ఉపాధ్యాయులు వివిధ శాఖల అధికారులు మాట్లాడుతూ.. ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైందని, విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల కృషి మరువలేనిదని తెలిపారు. పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయులు ఈ పాఠశాలలో చాలా కాలం పని చేసి విద్యార్థులకు సేవలందించారని అన్నారు. అంకిత భావంతో పనిచేసే విద్యార్థుల పాఠశాల ప్రగతికి కృషి చేసిన ఉపాధ్యాయులను సన్మానించడం ఆనందంగా ఉందని అన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా పాఠశాలలో పనిచేసిన ఉపాధ్యాయులు పదవి విరమణ పొంది వెళ్లడం బాధగా ఉన్నప్పటికీ, ఉద్యోగ నిర్వహణలో తప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏటూర్ నాగారం ఐటిడిఏ డిడి పోచం, స్థానిక డిప్యూటీ తాసిల్దార్ సురేష్‌బాబు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వివిధ శాఖల అధికారులు, వారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.



ఉద్యోగ విరమణ సహజం : ఎంఈఓ మేనక

నవతెలంగాణ మంగపేట

ఏ రంగంలో పనిచేసే ఉద్యోగి కైనా జీవితంలో ఉద్యోగ విరమణ అనేది సహజమని మండల విద్యాశాఖ అధికారి పోదెం మేనక అన్నారు. శుక్రవారం మండలంలోని దోమెడ ప్రాథమిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కోమండ్ల రామిరెడ్డి ఉద్యోగ విరమణ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి ఎంఈఓ మేనక ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులదే కీలకపాత్ర అని అలాంటి పాత్రను రామిరెడ్డి సమర్థవంతంగా పోషించాడని రామిరెడ్డి సేవలను కొనియాడారు.అనంతరం శాలువ పూలమాలతో రామిరెడ్డి దంపతులను ఆమె సత్కరించారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు మండల శాఖ అధ్యక్షుడు జండా భద్రయ్య రాజుపేట, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు బానోతు బాలాజీ, ఉపాధ్యాయులు గొల్లమండ్ల నాగరాజు కృష్ణమూర్తి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గొత్తి కోయ విద్యార్థులు విద్యలో రాణించాలి

ఎస్ఐ తాజుద్దీన్

నవతెలంగాణ-ఏటూరు నాగారం ఐటిడిఏ



గుత్తికోయ విద్యార్థులు విద్యను అలవర్చుకొని అందరితో పాటు సమానంగా విద్యలో రాణించాలని ఎస్సై తాజుద్దీన్ అన్నారు. శుక్రవారం మండలంలోని సంద్రగూడెం గొత్తి కోయగూడాన్ని ఎస్ఐ సందర్శించారు. అక్కడ చదువుకుంటున్న విద్యార్థులను వారి తల్లిదండ్రులతో మమేకమయ్యారు అనంతరం వారి ఉద్దేశించి మాట్లాడారు. ఎవరైతే ఇష్టపడి కష్టపడి చదువుతారో వారికి బంగారు భవిష్యత్తు ఉంటుందన్నారు. చదువు ఒక నిచ్చెన లాంటిదని నువ్వు ఎంత కష్టపడి ఎక్కితే అంత పైకి వెళ్తారు అన్నారు. చదువుకోవడం వల్ల కలిగే లాభాలను విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు క్షుణ్ణంగా తెలిపారు. అనంతరం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు నోటుబుక్కులు పెన్నులు పెన్సిలను తినుబండారాలను అందించారు. గూడెంలోకి కొత్త వ్యక్తులను ఎవరిని రానివ్వొద్దని ఎవరికైనా అనుమతిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిఆర్పిఎఫ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ 4

జనగామ

శనివారం | ఫిబ్రవరి 01, 2025 | www.navatelangana.com

పాఠశాలల నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలి

- జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్



నవతెలంగాణ-పాలకుర్తి

అమ్మ ఆదర్శ పాఠశాలల నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేసి, పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. శుక్రవారం మండలంలోని పాలకుర్తి, దర్దేపల్లి, మల్లంపల్లి, విసునూరు, చెన్నూరు గ్రామాల్లో అమ్మ ఆదర్శ పాఠశాలల నిర్మాణ పనులను, మౌలిక సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పింకేష్‌కుమార్ మాట్లాడుతూ పాఠశాలల్లో మూత్రశాలలను, మరుగుదొడ్లను, మంచినీటి సౌకర్యాన్ని కల్పించాలని సూచించారు. మూత్రశాలలు లేక విద్యార్థిని విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తమ దృష్టికివచ్చిందని తెలిపారు. నివారణ చర్యలు చేపట్టేందుకు అధికారులు యుద్ధ ప్రాతిపదికన నిర్మాణపనులు పూర్తిచేయాలన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో మరమ్మతు పనులు చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. పాఠశాల తో పాటు అంగన్వాడీ కేంద్రాల్లో విద్యుత్ సమస్యను పరిష్కరించాలన్నారు. నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అంతకుముందు పాలకుర్తి ఉన్నత పాఠశాలలో అదనప కలెక్టర్ పింకేష్ కుమార్‌కు హెచ్ఎం శోభారాణి పుష్పగుచ్ఛాన్ని అందజేసి స్వాగతంపలికారు.

ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆవుల రాములు, ఎంఈఓ పోతుగంటి నర్సయ్య, జిల్లా విద్యాశాఖ బాధ్యులు పెనుగొండ రమేష్, ప్రధానోపాధ్యాయులు పుస్కూరు రమేష్, జిల్లా శిశుసంక్షేమ అధికారి, అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

కొనసాగుతున్న సీపీఐ(ఎం) రిలే నిరాహార దీక్షలు



నవతెలంగాణ-జనగామ

పట్టణంలోని హైదరాబాద్ ప్రధాన రహదారి, బైపాస్ రోడ్డులో అండర్ పాస్ బ్రిడ్జిని తప్పని సరిగా నిర్మించాలని సీపీఐ (ఎం) ఆధ్వర్యంలో రిలే నిరాహ దీక్షలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా పట్టణ కార్యదర్శి చొప్పరి సోమయ్య మాట్లాడుతూ అఖిలపక్షాల ఆధ్వర్యంలో ఈ రిలే నిరాహార దీక్షలను ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. వెంటనే ప్రభుత్వ అధికారులు స్పందించి ప్రజలపక్షాన నిలబడి అండర్ పాస్ బ్రిడ్జిని మంజూరి చేయించాలన్నారు. లేదంటేప్రజలకు తీవ్రమైన నష్టం జరిగేటటువంటి ప్రమాదం ఉందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు శ్రద్ధ చూపాలన్నారు. తక్షణమే జిల్లా కలెక్టర్ స్పందించి ప్రజల ఇబ్బందులను తొలగిపోయేలా చర్యలు తీసుకోవాలని కోరారు. లేని పక్షంలో ప్రజల్ని, అన్ని పార్టీలను ఏకం చేసి సమస్య పరిష్కారం అయ్యేంత వరకూ ఉద్యమిస్తామని హెచ్చరించారు.

ఈ దీక్షల్లో కోటయ్య, కర్రే కవిత, బూడిది రాజలక్ష్మి, ఎర్రోజు సరిత, బత్తుల అరుణ, పందిళ్ళ అనుష, మేడ ఆనందం, తాటి వసంత, కాసుల నీల, గుగ్గిళ్ళ పద్మ, మాలోతు ఈరమ్మ, కాసుల రాజేశ్వరి, సరోజ, మాచర్ల మౌనిక, శ్రీపతి మమత దీక్షలో కూర్చోనగా ఈ కార్యక్రమంలో పట్టణం సభ్యులు కళ్యాణం లింగం, బూ డిద ప్రశాంత్, ధరావత్ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధుడిపై ఫోక్సో కేసు నమోదు

నవతెలంగాణ-తరిగొప్పుల

మండలంలో ఓ బాలికపై అత్యాచారయత్నం ఘటన కలకలం రేపింది. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. స్థానికులు తెలిపిన వివరాలు మండల కేంద్రంలోని ఓ 6 ఏళ్ల బాలికలపై ఆదే గ్రామానికి చెందిన ఓ వద్దుడు అఘయిత్యానికి పాల్పడ్డాడు. ఇంటి వద్ద ఆడుకుంటున్న చిన్నారిని చాక్లెట్ ఇస్తానని ఆశచూపి తన ఇంటిలోకి తీసుకువెళ్లి అఘాయిత్యానికి పాల్పడుతుండగా చిన్నారి తల్లి గమనించి స్థానికుల సహాయంతో నిందితుడిని చితకబాది పోలీసులకు అప్పగించి నట్లు సమాచారం. బాధిత చిన్నారి కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు ఘటనాస్థలికి చేరుకొని వివరాలు సేకరించి ఫోక్సో కేసునమోదు చేసినట్లు సమాచారం.

ఉత్తమ పోలీసు ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా శుక్రవారం పోలీసుశాఖలోని ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసాపత్రాల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీసీపీ రాజమహేంద్రనాయక్, ఏఎస్పీ పండారి చేతన్ నితిన్ లతో కలిసి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో పౌరుల భద్రతకు ఎంతగానో కృషి చేసిన పోలీసు శాఖకు చెందిన అధికారులు, సిబ్బందితో మొత్తం కలిపి 69 మందికి ఉత్తమ ఉద్యోగి, ఉద్యోగినులకు ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పోలీసుశాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీనివాస్ గౌడ్‌ను సన్మానించిన పోలీస్ కమిషనర్



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో దాదాపు 28 ఏళ్లుగా డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తూ ప్రమాద రహిత డ్రైవర్‌గా పేరు పొందిన జనగామ డిపోకు చెందిన బూరుగు శ్రీనివాస్ గౌడ్‌ను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఘనంగా సన్మానించారు. రోడ్డు భద్రత మాసోత్సవాల ముగింపు సందర్భంగా శుక్రవారం రీజనల్ కేంద్రమైన హన్మకొండ డిపోలో రీజినల్ మేనేజర్ విజయ భాను అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో శ్రీనివాస్‌గౌడ్‌ను సిపి సన్మానించారు. ఈ కార్యక్రమంలో జనగామ డిపో మేనేజర్ స్వాతి, సూపరింటెండెంట్ యాదమణిరావు, వరంగల్ రీజన్ పరిధిలోని డిపోల మేనేజర్లు, డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి పెద్ద నివారణ చర్యలు

నవతెలంగాణ కొడకండ్ల

వేసవి కాలం సమీపిస్తున్నందున గ్రామాలలో ప్రజలు త్రాగునీటికి ఇబ్బంది పడకుండా చర్యలు చేపట్టాలని డీఈఈ సంధ్య అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులతో సమ్మర్ యాక్షన్ ప్లాన్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఫిబ్రవరి 1నుండి10 వరకు గ్రామాల్లో మిషన్ భగీరథ అధికారులు పర్యటించడం జరుగుతుందని గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు అం దుబాటులో ఉండి వేసవికాలంలో ప్రజలు త్రాగునీటిపై ఇబ్బందులు ఎదుర్కోకుండా ఉండేందుకు సమస్యను పరిష్కరించాలన్నారు.ఈకార్యక్రమంలో ఎంపీడీవో నాగశేషాద్రిసూరి, ఎంపిఓ ఇందిర, పంచాయతీ కార్యదర్శుల పాల్గొన్నారు.

గుండెపోటుతో ఆటో కార్మికుడి మృతి



నవతెలంగాణ-బచ్చన్నపేట

బచ్చన్నపేట మండల కేంద్రంలో ఆటో కార్మికుడు గుంటిపల్లి శ్రీనివాస్ అకస్మాత్తు గుండెపోటు రావడంతో మతి చెందారు. రోజువారీగా జనగామ-బచ్చన్నపేట రూట్ లో ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషించేవారు. శుక్రవారం అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో తనఆటోలోనే ఆసుపత్రికి వెళ్లిఅక్కడే మృతిచెందారు. ఆ కుటుంబాన్ని ప్రభుత్వం, దాతలు ఆదుకోవాలని బచ్చన్నపేట ఆటో యూనియన్ అధ్యక్షుడు పస్తం ఐలయ్య కోరారు. ఈ సందర్భంగా ఆటో యూనియన్ సభ్యులు ఆటో కార్మికుడి పార్థివ దేహా నికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎద్దు రమేష్, సందెల లక్ష్మణ్, సిద్ధులు, సుధాకర్ రెడ్డి, భాస్కర్, లక్ష్మణ్, కరుణాకర్ ఉన్నారు.

బీసీ గర్జన జయప్రదం చేయాలి

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

ఫిబ్రవరి 2న వరంగల్ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో జరగబోయే బీసీగర్జన సభను జయప్రదం చేయాలని మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కార్యదర్శి చిగురు విజయ్‌కుమార్, బీసీ సంఘం జిల్లా నాయకులు పోశాల క్రిష్ణ కోరారు. శుక్రవారం శివునిపల్లిలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో 60శాతంపైగా ఉన్న బీసీలను రాజకీయ, ఆర్థిక, విద్యాపరంగా అణచివేతకు గురవుతున్నారన్నారు. తక్కువ శాతమున్న అగ్రకులాలు బీసీల ఓట్లను దండుకుని పెత్తనం చెలాయిస్తూ, బీసీ ఓట్లను వాడుకుంటున్నారని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో జీఎంపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మేకల మల్లేశం,బూర్ల రాజు, కుమ్మం సతీష్, కుమ్మం ఉపేందర్, పింగిలి బిక్షపతి, నీల రాములు, రాజన్ బాబు, బండారి రవి, గోరంతల మధు, సంపత్, అంజద్ పాషా, నగేష్ పాల్గొన్నారు.

కంది పంట కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన కలెక్టర్



నవతెలంగాణ-జనగామ

జనగామ జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ లో శుక్రవారం కంది పంట కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కంది పంట సాగు చేసిన రైతులు తమ పంటకు రాష్ట్ర ప్రభుత్వం మార్క్ఫెడ్ ద్వారా ఒక క్వింటాకు మద్దతు ధర రూ.7550 లు కల్పించి కొనుగోలు చేస్తున్నందున రైతులందరూ తమ పంటను విక్రయించి ప్రభుత్వం నిర్ణయించిన మద్దతుధర పొందాలని కలెక్టర్ కోరారు. రైతులు కూడా తమ పంటను ప్రమాణాల కనుగుణంగా శుభ్రపరచి ఏఈఓ వద్ద ధ్రువీకరణ పత్రంతో పాటు తమ పట్టాదారు పాసుబుక్ , ఆధార్‌కార్డు, బ్యాంకు అకౌంట్ నెంబర్ జిరాక్స్ కాపీలను వెంట తీసుకొని రావాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్క్ ఫెడ్ అధికారి రంజిత్ రెడ్డి, మార్కెటింగ్ అధికారి నరేంద్ర , వ్యవసాయ శాఖ అధికారి రామారావు నాయక్ , వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ సెక్రటరీ శ్రీనివాస్, పిఎసిఎస్ చీటకోడూరు సీఈవో భాస్కర్ రెడ్డి , రైతులు తదితరులు పాల్గొన్నారు.

రహదారి భద్రత నియమాలను ప్రతీఒక్కరు పాటించాలి

- జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ప్రమాదాల నివారణకు రహదారులపై హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పేర్కొన్నారు. కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో శుక్రవారం డీసీపీ రాజ మహేంద్ర నాయక్, ఏఎస్పీ పండారి చేతన్ నితిన్ లతో కలిసి కలెక్టర్ రహదారి భద్రతపై జిల్లా స్థాయి రహదారి భద్రత కమిటీ సభ్యులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ, ఇతర ప్రధాన రహదారులు కలిసే ప్రాంతాల్లో స్పీడ్ బ్రేకర్ (వేగ నియంత్రికలు) లను ఏర్పాటు చేయాలన్నారు. ప్రమాదాలు జరిగేందుకు అవకాశం ఉన్న చోట్లలో ప్రమాద హెచ్చరిక సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని, రోడ్డుకు ఇరువైపులా దట్టంగా పెరిగిన మొక్కల కొమ్మలను తొలగించాలని సంబంధిత అధికారులకు సూచించారు. హైదరాబాద్ జాతీయ రహదారి, శామీర్పేట్, ఉడుముల ఆసుపత్రి నుంచి యశ్వంతాపూర్, నెల్లుట్ల బ్రిడ్జి వద్ద, రాఘవపూర్ శివారు నుంచి బస్టాండ్ వరకు, ఛాగల్ శివారు నుంచి బస్టాండ్ వరకు పెండింగ్ లో ఉన్న రోడ్డు పునరుద్ధరణ పనులను త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. అలాగే జనగామ మున్సిపాలిటీ పరిధిలోని డివైడర్ ల వద్ద, పెంబర్తి, నిడిగొండ, పాలకుర్తి నియోజకవర్గంలోని వావిలాల, మల్లంపల్లి, ఘనపూర్ (స్టేషన్) నియోజకవర్గంలోని కరుణాపురం, చిన్న పెండ్యాల గ్రామాల వద్ద, టోల్ గేట్ వద్ద ప్రజలు ప్రమాదాలకు గురికాకుండా రెయిలింగ్, సీసీ కెమెరాలు, లైటింగ్ ను, రేడియం లైటింగ్ తో హెచ్చరిక బోర్డులను, ప్రమాద సూచిక బోర్డులను, పాదాచారుల క్రాసింగ్ ను ఏర్పాటు చేయాలని, రహదారుల నుంచి నిర్దేశిత దూరం పాటించే విధంగా మద్యం దుకాణాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్, రహదారుల శాఖ అధికారులను ఆదేశించారు. అదే విధంగా ప్రమాదాలు జరగకుండా ఎన్జీఓల సహకారంతో బ్యారికేడ్ లను ఏర్పాటు చేయాలని, జిల్లాలో 90 శాతం మేర ద్విచక్ర వాహనదారుల ప్రమాదాలు జరుగుతున్నాయని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా శిరస్త్రాణం (హెల్మెట్) ధరించాలని, పోలీసు, రవాణా శాఖ అధికారులు సంయుక్తంగా పాఠశాలల, కళాశాలల బస్ చోదకులతో సమావేశాలను నిర్వహించి, అవగాహన కల్పించాలని, అలాగే ప్రత్యేక డ్రైవ్ ద్వారా శిరస్త్రాణం లేని ద్విచక్ర వాహనదారులకు జరిమానాలు విధించాలని, మైనర్ లు ద్విచక్ర వాహనం నడిపితే వారి తల్లిదండ్రులపై కేసులు నమోదవుతాయని స్పష్టం చేశారు. రహదారి భద్రతా ప్రమాణాలను ప్రతి ఒక్కరూ ఖచ్చితంగా పాటించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా రవాణా అధికారి జీవి. శ్రీనివాస్ గౌడ్, మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఘనపూర్ (స్టేషన్) ఏసీపీ భీం శర్మ, ఇతర సంబంధిత జిల్లా అధికారులు, పోలీసు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఇబ్బంది లేకుండా సేవలందించాలి : కడియం



నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్

రైస్ మిల్లుకు ధాన్యం తీసుకువచ్చే రైతులకు ఇబ్బందులు కలగకుండా, నాణ్యమైన సేవలు అందించాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరి సూచించారు. చిల్పూర్ మండలం పల్లగుట్టలో బెలిదే సతీష్ నిర్వహణలో నూతనంగా నిర్మించిన మారుతీ ఆగ్రో ఇండస్ట్రీ రైస్‌మిల్లు ప్రారంభోత్సవానికి శుక్రవారం ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పాల్గొని ప్రారంభించారు. రైస్ మిల్లు మిషనరీని పరిశీలించి, పని తీరును మిల్లుయజమానిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం రాష్ట్ర,జిల్లా రైస్‌మిల్లర్ల నాయకులతో కలిసి రైస్ మిల్లర్ల అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, రూరల్ జిల్లా అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బెలిదే వెంకన్న, జిల్లా రైస్ మిల్లర్ల సీనియర్ నాయకులు ఎడవెల్లి మాధవ రెడ్డి, ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు. ఈకార్యక్రమంలో రైస్ మిల్లర్ల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గంపా నాగేందర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పెద్ది వెంకట నారాయణ గౌడ్, చిల్పూర్ గుట్ట దేవస్థాన కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, డైరెక్టర్ గోలి రాజశేఖర్, సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు మామిడాల లింగారెడ్డి, ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు తోట సంపత్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు గడ్డమీది సురేష్, పెద్ది ప్రవీణ్, జొన్నల రాజేశ్వర్‌రావు, బూర్ల శంకర్, ఎర్రబెల్లి జగన్, మణికాంత్, గాదె శ్రీనివాస్, చిర్ర నాగరాజు, రంగు రమేష్, వేల్పుల రాజు, జీడి ఆనందం, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

డీఈవో, డీటీవోలను సస్పెండ్ చేయాలి : ఎస్ఎఫ్ఐ



నవతెలంగాణ-బచ్చన్నపేట

జిల్లా రవాణాఅధికారి, విద్యాశాఖ అధికారిని సస్పెండ్ చేయాలి అని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షురాలు దాసగాని సుమా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి మండల కార్యదర్శి దండుగుల మురళీకృష్ణ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా దాసగని సుమా హాజరై మాట్లాడుతూ గత రెండునెలల క్రితం దేవరుప్పుల మండలంలోని బాలయేసు స్కూల్ పై డీఈవోకు ఫిర్యాదు చేస్తే కనీసం విచారణ కూడా జరపలేదన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ పేద విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నా డీఈవోను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. అనుభవం లేని డ్రైవర్స్ తో బస్సులను నడుపుతుందని డీటీవోకు ఫిర్యాదు చేస్తే తన ఇష్టానుసారంగా విచారణ జరిపి అవగాహన కల్పించామనిచేతులు దులుపుకున్నారన్నారు. శిక్షణ లేని డ్రైవింగ్ లైసెన్స్ లేని డ్రైవర్లతో 100 మంది విద్యార్థులను బస్సులలో కిక్కిరిసి తరలిస్తుండగా ప్రమాదాలు జరిగినప్పుడు ఎవరు బాధ్యత వహించాలి అని ప్రశ్నించారు. విద్యాహక్కు చట్టం ప్రకారం ఫీజులు వసూలు చేయాలనే నిబంధనలున్నా చట్టాన్ని ఉల్లంఘిస్తున్నారన్నారు. స్కూల్ యాజమాన్యం నిర్లక్ష్యం వలన రెండు నెలల క్రితం పేద విద్యార్థి బస్సు కింద పడి చనిపోతే రాజకీయ నాయకుల అండదండలతో రాజీ చేసుకున్నారు అన్నారు. జిల్లా అదనపు కలెక్టర్, జిల్లా కలెక్టర్ గతంలో డీఈవోను విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని ఆదేశించినప్పటికీ నివేదిక ఇవ్వకపోవడం పైఅనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు. వెంటనే జిల్లా కలక్టర్ విచారణ జరిపి డీఈవోను సస్పెండ్ చేయాలని డీటీవోపై చర్యలు తీసుకోవాలని, పాఠశాల యాజమాన్యం పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు ఆర్య, లక్ష్మణ్, ప్రణయ్ పాల్గొన్నారు.

స్థానిక సంస్థల్లో రానున్నది బీసీల రాజ్యాధికారం ఖాయం



నవతెలంగాణ-పాలకుర్తి

రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల రాజ్యాధికారమే రానున్నదని, రాజ్యాధికారం కోసం బీసీలు ఐక్యం కావలసిన సమయం ఆసన్నమైందని తెలంగాణ గ్రాడ్యుయేట్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మేడారపు సుధాకర్ అన్నారు. ఫిబ్రవరి 2న వరంగల్‌లో జరిగే బీసీ యుద్ధభేరి సభను విజయవంతం చేయాలని కోరుతూ శుక్రవారం మండల కేంద్రంలో గల రాజీవ్ చౌరస్తాలో యుద్ధభేరి పోస్టర్ ను పిసి ఇంటలెక్చువల్‌ఫోరం రాష్ట్ర జాయింట్ సెక్రటరీ డాక్టర్ కూరపాటి రమేష్, పద్మశాలి సంఘం అసోసియేట్ అధ్యక్షుడు దుస్సా శివశంకర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామిగౌడ్‌లతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయ యుద్ధభేరి మహాసభకు స్థానిక సంస్థల్లో 42 శాతం వాటా కోసం, బిసి బిడ్డల పొట్టకొడుతున్న ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ రద్దు కోసం, బీసీ కులాల రక్షణ కోసం బీసీ యాక్ట్ సాధన కోసం బిసిలందరూ దండెత్తి తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి పులి గణేష్‌గౌడ్, కుల, ప్రజాసంఘాల రాష్ట్ర, జిల్లా నాయకులు పెనుగొండ రమేష్, చందా మల్లయ్య, మామిండ్ల లక్ష్మణ్, బొమ్మిశెట్టి ఎల్లేష్, జంపాల కృష్ణ, చిలకమారి వెంకటేశ్వర్లు, కాటబత్తిని రమేష్, పెనుగొండ వెంకటేశ్వర్లు, సమ్మయ్య, కామారపు సునీల్, చిలకమారి శ్రీధర్, ఎనగందుల శ్రీనివాస్, పెనుగొండ సోమశేఖర్, వల్లాల సునీల్, అంజి తదితర కులసంఘ నాయకులు పాల్గొన్నారు .

సీసీరోడ్లు నాణ్యతగా నిర్మించాలి : సీపీఐ(ఎం)





నవతెలంగాణ-జఫర్‌గఢ్

రోడ్డుమధ్యలో ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించి, నాణ్యతతో కూడిన సిసి రోడ్ పనులు చేపట్టాలని సిపిఎం గ్రామ శాఖ అధ్యక్షులు వడ్లకొండ సుధాకర్ అన్నారు. మండలంలోని తమ్మడపల్లి జి గ్రామంలో శుక్రవారం సిపిఎం పార్టీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో గ్రామంలో జరుగుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను సందర్శించారు. ఈ సందర్భంగా రోడ్డుపై ఉన్న కరెంటు స్తంభాలను తొలగించి నాణ్యత ప్రమాణాలు పాటించాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం మండల గ్రామ కార్యదర్శులు గుండెబోయిన రాజు, వడ్లకొండ సుధాకర్లు మాట్లాడుతూ ప్రభుత్వం రవాణా సౌకర్యాన్ని సులభతరం చేస్తూ రాకపోకలు సజావుగా సాగేందుకు మండలానికి మంజూరు చేసిన రోడ్ల నిర్మాణం ప్రభుత్వ నిబంధన మేరకు కాంట్రాక్టర్ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఉన్నతాధికారులు స్పందించి క్షేత్రస్థాయిలో పరిశీలించి రోడ్డు నిర్మాణ పనులు నిబంధనల మేరకు జరిగే వి ధంగా తగు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున గ్రామ ప్రజలను సమీకరించి చేపడతామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు ఎండి షబానా ,గ్రామ నాయకులు వేల్పుల చిలువేరి మల్లేష్, నక్క యాకయ్య, ముక్కెర రాజు ,వేల్పుల రవి ,ఎండి శంషుద్దీన్, వేల్పుల రాములు ,పులిగిల్ల నాగరాజు, రాపర్తి సోమయ్య, మల్లేష్, ఉప్పునూతల సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

బీటీరోడ్ల మరమత్తుకు రూ.9.31 కోట్లు మంజూరు

- డీసీసీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జనగామ నియోజకవర్గం లోని బీటీరోడ్ల మరమత్తులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులను మంజూరు చేసినట్లు కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి శుక్రవారం తెలిపారు. జనగామ మండలంలోని పెంబర్తి నుండి ఎల్లంల క్రాస్‌రోడ్, సిద్దెంకి గ్రామం మీదుగా పెదరాంచెర్ల నుండి బచ్చన్నపేట మండలం పోచన్నపేట వరకు ఉన్న 7.90 కిలోమీటర్ల బీటీ రోడ్డు మరమత్తుకు రూ.3.19 కోట్లు, ఇదే నియోజకవర్గంలోని సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం పీడబ్ల్యుడి రోడ్డు నుండి కమలాయపల్లి వరకు ఉన్న 9.70 కిలోమీటర్ల బీటీరోడ్డు మరమత్తుకు రూ.6.12 కోట్లు, మొత్తం రూ.9.31 కోట్లు మంజూరైనట్లు కొమ్మూరి పేర్కొన్నారు. నిధులు మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కకు ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

మరమ్మత్తులను వేగవంతంగా పూర్తి చేయాలి

నవతెలంగాణ-లింగాలఘణపురం

జనగామ జిల్లా లోని జనగామ మండలం వడ్లకొండ, లింగాల గణపురం మండలం కుందారం జిల్లా పరిషత్ హై స్కూల్ లలో చేపడుతున్న మరమ్మత్తు పనులను శుక్రవారం అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పింకేష్ కుమార్ సంబంధిత అధికారులతో సందర్శించి పరిశీలించారు. ప్రధానంగా అత్యవసరమైన పనులను త్వరగా చేపట్టి పూర్తి చేయాలన్నారు. పనులను నాణ్యతతో చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. అదరపు కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ మండల విద్యాశాఖ అధికారులు విష్ణు మూర్తి ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఓకే ఐడితో రెండు ఆధార్ కేంద్రాల నిర్వహణ

- అనుమతులు లేకుండానే ఆన్లైన్ సేవలు
- ఆన్‌లైన్ కేంద్రాన్ని సీజ్ చేసిన రెవెన్యూ ఇన్‌స్పెక్టర్



నవతెలంగాణ-పాలకుర్తి

ఓకే ఐడి పేరుతో రెండు ఆధార్ కేంద్రాలను యదేచ్ఛగా నిర్వహించడం పాలకుర్తిలో చోటు చేసుకుంది. మండలంలోని టీజీపీ బ్యాంకులో ఆధార్ కేంద్రాన్ని నిర్వహిస్తూ ప్రజలకు సేవలందిస్తుండడంతో అదే ఐడి పేరుతో పాలకుర్తిలో గల రాజారమ్యనర్సింగ్ సమీపంలో కీర్తిక కామన్ సర్వీస్ సెంటర్ పేరుతో నిబంధనలకు విరుద్ధంగా ఆధార్ కేంద్రాన్ని నిర్వహిస్తున్నారు. పాఠశాలల్లోనే అప్డేట్ చేయాల్సి ఉండగా నిబంధనలకు విరుద్ధంగా ఆధార్ లు అప్డేట్ చేయడంతో పాటు ఇతర ధ్రువపత్రాలను నమోదు చేయడం, అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని విమర్శలు ఉన్నాయి. స్పందించిన రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాకేష్ శుక్రవారం అనుమతులు లేని ఆధార్ కేంద్రాన్ని సందర్శించి తనిఖీ చేశారు. ఆధార్ నిర్వహణకు ఎలాంటి అనుమతులు లేకపోవడంతో ఓకే ఐడిపేరుతో రెండు ఆధార్ కేంద్రాలను నిర్వహిస్తున్నట్లు తనిఖీలు వెల్లడైందని ఆర్ఐ తెలిపారు. అనుమతులు లేని ఆధార్, ఆన్లైన్ కేంద్రం నుండి రెండు లాప్టాప్ లను, రెండు ప్రింటర్లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామని తెలిపారు. ఓకే ఐడి పేరుతో రెండు ఆధార్ కేంద్రాలు నిర్వహించడం పట్ల పూర్తిస్థాయి విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

వాటర్ ప్లాంట్ ప్రారంభం

నవతెలంగాణ-బచ్చన్నపేట

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బచ్చన్నపేట లో వైటెక్ సొల్యూషన్ ఆసియా ప్రైవేట్ లిమిటెడ్ సహకారం తో ఏర్పాటు చేసిన నీటి శుద్ధీకరణ యంత్రాన్ని సంస్థ సభ్యులు ప్రారంభించారు. హెచ్ఎం వెంకటరెడ్డి మాట్లాడుతూ పేద విద్యార్థులకు తాగునీటి సౌకర్యం కల్పించినందుకు యంత్రాన్ని ఏర్పాటు చేసిన సంస్థ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు శ్రీనివాస్ జొన్నల, అనూష, శ్రావ్య రోహిత్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రతీ ఉద్యోగికి విరమణ తప్పనిసరి



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

ప్రతీ ఉద్యోగికి ఉద్యోగ విరమణ తప్పనిసరి అని మాజీ వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి అన్నారు. మండలంలోని తాటికొండ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత హెచ్ఎం కొడగాని రాజేందర్ శుక్రవారం ఉద్యోగ విరమణ పొందారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొని మాజీ వైస్ ఎంపీపీ మాట్లాడారు. అనంతరం రాజేందర్ దంపతులను శాలువాతో సత్కరించారు. ఈకార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ బేతి మంజుల, మాజీ ఉపసర్పంచ్ మారపాక రాములు, ప్రధానోపాధ్యాయులు జయసాగర్, ఉపాధ్యాయ బందం, తదితరులు పాల్గొన్నారు.

పట్టణంలో ద్విచక్రవాహన ర్యాలీ



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా శుక్రవారం ముగింపు కార్యక్రమాన్ని పురస్కరించుకొని జనగామ చౌరస్తా నుంచి కలెక్టర్ ఆఫీస్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెల్మెట్ ధరించడం గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా రవాణాఅధికారి జీవీ. శ్రీనివాస్ గౌడ్, కానిస్టేబుల్ వెంకటేష్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఉత్తమ సేవలకు అవార్డులు



నవతెలంగాణ-పాలకుర్తి

శాంతిభద్రతలను కాపాడడంలో విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన పాలకుర్తి సీఐ గట్ల మహేందర్ రెడ్డి, ఎస్సై దూలం పవన్ కుమార్, కానిస్టేబుళ్లు వల్లాల రాజకుమార్, పొలాస యాకయ్య, హెూంగార్డులు బండిపెల్లి మారయ్య, గోవర్ధనలకు 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాష, జనగామ డిసిపి రాజమహేంద్ర నాయక్, స్టేషన్ ఘన్పూర్ ఏసిపి భీమ్ శర్మ లు శుక్రవారం అవార్డులతో పాటు ప్రశంశాపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా సీఐ గట్ల మహేందర్ రెడ్డి, ఎస్సై దూలం పవన్ కుమార్ లు మాట్లాడుతూ అవార్డులు, ప్రశంసా పత్రాలతో మరింత బాధ్యత పెరిగిందని అన్నారు. శాంతిభద్రతలను కాపాడడం తోపాటు నేరాల నివారణకు పటిష్టమైన చర్యలు చేపడతామని తెలిపారు.

నవతెలంగాణ
5
మహబూబాబాద్
శనివారం ఫిబ్రవరి 01, 2025 www.navatelangana.com



బీసీలకు కేంద్ర బడ్జెట్‌లో రూ.లక్షకోట్లు కేటాయించాలి

- బీసీ బ్యాంకు ఏర్పాటు చేసి ఆర్థిక చేయూతనివ్వాలి
- శంతన్ రామరాజు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి

నవతెలంగాణ-మహబూబాబాద్

కేంద్ర బడ్జెట్‌లో బీసీలకు రూ.లక్షకోట్లు కేటాయించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్రకార్యదర్శి శంతన్ రామరాజు గుజరాతీ భాషలో ప్రధానమంత్రి నరేంద్రమోడీకి విజ్ఞప్తి చేశారు. కేంద్ర ఆర్థిక బడ్జెట్ మొదటి సెషన్ సమావేశాలు ప్రారంభమవుతున్న సందర్భంగా స్థానిక అంబేద్కర్ సెంటర్‌లో విలేకరుల సమావేశం శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో శంతన్ రామరాజు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. దేశంలో సగానికిపైగా ఉండి ఉత్పత్తిశ్రేణి వర్గాలుగా దేశ, రాష్ట్ర ఆర్థిక రంగానికి వెన్నెముక గా ఉన్న బీసీలు అన్నిరంగాల్లో వెనుకబడి పోయారని ఆవేదన వ్యక్తంచేశారు. బీసీలను ఓటు బ్యాంకుగానే చూస్తున్న ప్రభుత్వాలు ఇకనైనా కళ్ళు తెరవాలన్నారు. ఈబడ్జెట్ సమావేశాల్లోనే బీసీలకు రూ.లక్షకోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. బీసీ బ్యాంకు ఏర్పాటు చేసి యువతకు ఉపాధికల్పనకై ఆర్థిక తోడ్పాటునందించాలని సూచించారు. బీసీ అట్రాసిటీ చట్టం అమలుచేసి బీసీ కులాల ఆత్మగౌరవాన్ని పెయించాలన్నారు.జనాభా దామాషా ప్రకారం బీసీలకు అన్ని హక్కులు కల్పించాలన్నారు. విద్య, వైద్య, ఉపాధి, రాజకీయ, పదోన్నతుల్లో బీసీలు తీవ్ర అసమానతలు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో బీసీలు ఒకరికొకరు సహకరించుకొని విజయం సాధించాలని హితవు పలికారు. ఈకార్యక్రమంలో జిల్లా ఆటో యూనియన్ అధ్యక్షులు నాలమాస సాయి, విద్యార్థి సంఘ నాయకులు చిత్తారి సోమన్న, జర్నలిస్ట్ నాయకులు దొంతు పురుషోత్తం నేత, కొండి సాయికిరణ్ నేత, కాంగ్రెస్ యువ నాయకులు గండ్రాతి మల్లేష్, ఆటో డ్రైవర్స్ అసోసియేషన్ నాయకులు జక్క శంతన్, గుంజె హనుమంతు, గంగాధరి బాలరాజు, అలువాల లాలయ్య, తోట సురేష్ తదితరులు పాల్గొన్నారు.

రాజకీయంగా బీసీలు ఎదగాలి

- జిల్లా ముదిరాజ్ మహాసభ ప్రధాన కార్యదర్శి అలువాల సోమయ్య



నవతెలంగాణ-తొర్రూరు

జనాభాలో 60 శాతంగా ఉన్న బీసీలు రాజకీయంగా వెనుకబడి ఉన్నారని, బీసీలు రాజ్యాధికార దిశగా అడుగులు వేయాలని ముదిరాజ్ మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి అలువాల సోమయ్య అన్నారు. శుక్రవారం స్థానిక రోడ్లు భవనాల శాఖ అతిథిగృహంలో హలో ముదిరాజ్ -చలో వరంగల్ బీసీ రాజకీయ యుద్ధభేరి ముదిరాజ్ మహాసభ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమనికి ముఖ్య అతిథి గా మహబూబాబాద్ జిల్లా ముదిరాజ్ మహాసభ ప్రధాన కార్యదర్శి అలువాలా సోమయ్య ముదిరాజ్ పాల్గొన్నారు. ఫిబ్రవరి 2న వరంగల్‌లో జరుపబోయే బీసీ సభకు అధిక సంఖ్య లో ముదిరాజ్ లు పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. బీసీలు ఏకం కావాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో, అసెంబ్లీ నుంచి పార్లమెంటు వరకు బీసీలు అధిక సంఖ్యలో ప్రాతినిధ్యం ఉండేలా అందరం కలిసి కృషి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో తొర్రూర్ మండలం ముదిరాజ్ మహాసభ ప్రధాన కార్యదర్శి గంధం చంద్రమూర్తి, దంతాలపల్లి ప్రధాన కార్యదర్శి సాధు రాములు ముదిరాజ్, తొర్రూర్ గౌరవ సలహాదారులు కొండా వెంకన్న, చెర్లపాలెం ముదిరాజ్ సొసైటీ సెక్రటరీ పులుగుజ్జ మహేష్, కమిటీ నాయకులు పులుగుజ్జా రాంచంద్రు, కాగు నవీన్ ముదిరాజ్, తొర్రూర్ మండలం ముదిరాజ్ యూత్ నాయకులు గుంటుక వెంకటేష్, ముదిరాజ్, పూర్ణచందర్ ముదిరాజ్ సంఘ నాయకులు పాల్గొన్నారు.

హలో బీసీ.. ఛలో వరంగల్‌కు తరలిరావాలి

- సగర సంఘం రాష్ట్ర కోశాధికారి, కుమారస్వామి

నవతెలంగాణ-పెద్దవంగర:



హలో బీసీ, ఛలో వరంగల్ సభకు బీసీలు తరలిరావాలని సగర సంఘం రాష్ట్ర కోశాధికారి కుమారస్వామి పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని ఉప్పెరగూడెం గ్రామంలో బీసీ రాజకీయ యుద్ధ భేరి పోస్టర్‌ను ఆయన సగర సంఘం జిల్లా అధ్యక్షుడు దుంపల సమ్మయ్య జమున, జిల్లా ఉపాధ్యక్షుడు బైన భిక్షపతితో కలిసి ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఫిబ్రవరి 2న వరంగల్‌లో జరిగే బీసీ సభకు భారీ ఎత్తున తరలి వచ్చి, విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో సగర సంఘం మహిళా ఉపాధ్యక్షురాలు బైన మేనకా, గ్రామ అధ్యక్షుడు నీలం సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

నిరంతర విద్యుత్ సరఫరాకు కృషి చేయాలి

- జిల్లా విద్యుత్ సూపరింటెండెంట్ ఇంజనీర్ నరేష్

నవతెలంగాణ-పెద్దవంగర:



నాణ్యమైన నిరంతర విద్యుత్ సరఫరాకు అధికారులు, సిబ్బంది కృషి చేయాలని మహబూబాబాద్ జిల్లా విద్యుత్ సూపరింటెండెంట్ ఇంజనీర్ నరేష్ అన్నారు. మండలంలోని అవుతాపురం గ్రామంలో కొనసాగుతున్న విద్యుత్ మరమ్మత్తు పనులు ఆయన తొర్రూరు డీఈ మధుసూదన్‌తో కలిసి శుక్రవారం పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకుని, విద్యుత్ సరఫరాలో వోల్టేజీ సమస్యలుంటే పరిష్కరించాలన్నారు. ఉద్యోగులు స్థానికంగా ఉండి సమస్యలను పరిష్కరించాలన్నారు. ఎలాంటి సమస్యలు ఉన్నా విద్యుత్ శాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. ఈకార్యక్రమంలో ఏడీ చలపతిరావు, ఏఈ రమేష్ బాబు, సబ్ ఇంజనీర్ నీహల్ తదితరులు పాల్గొన్నారు.

సీజ్ చేసిన ఇసుక నేడు వేలం పాట

నవతెలంగాణ-గార్ల:

నేడు స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఉదయం 11:30 గంటలకు ఇటీవల రెవెన్యూ, పోలీస్ అధికారులు రాంపురంలో సీజన్ ఇసుకను వేలం పాట వేయనున్నట్లు ఇన్‌ఛార్జ్ తహశీల్దార్ కృష్ణ వేణి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాంపురం సమీపంలో అక్రమంగా నిల్వ చేసిన నలభై ట్రాక్టర్ల ఇసుకను వేలం పాట వేయనున్నామని ఆసక్తి ఉన్న వారు నిర్ణీత సమయానికి తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించే వేలం పాటకు హజరు కావాలని సూచించారు.

మాజీ చైర్మన్, వైస్ చైర్మన్‌లకు ఘన సన్మానం

నవతెలంగాణ-మహబూబాబాద్



హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో మహబూబాబాద్ మున్సిపల్ మాజీ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, మాజీ వైస్‌చైర్మన్ మారినేని వెంకన్నలు గత నాలుగు సంవత్సరాలు పదవీ కాలం పూర్తి చేసిన సందర్భంగా కేటీఆర్ వారిని ఘనంగా సన్మానించారు. వారికి కేటీఆర్ స్వయంగా శాలువా కప్పి పూల బొకే ఇచ్చి జ్ఞాపికను ఇచ్చి సత్కరించారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్సీ సత్య వతి రాథోడ్, మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్ మాజీ వైస్ చైర్మన్ ఎండీ.ఫరీద్, మార్నేని రఘు తదితరులు ఉన్నారు.

మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి

- జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్
- జడ్పీఎస్ఎస్, బాలికల ఆశ్రమ పాఠశాలల తనిఖీ..

నవతెలంగాణ-మహబూబాబాద్



విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని మెనూ ప్రకారం అందజేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. శుక్రవారం మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని శనిగాపురం, కంకర బోర్డు జడ్పీహెచ్ఎస్ పాఠశాలలు, బాలికల ఆశ్రమ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా మధ్యాహ్న భోజనంలో విద్యార్థులకు వడ్డిస్తున్న మెనూ వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులను భోజనం ఎలా ఉందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఏజెన్సీ వారు సరఫరా చేసే సామాగ్రి, నాణ్యత వివరాలు అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం రుచికరమైన బోజనాన్ని అందించాలన్నారు. డైనింగ్ హాల్, కిచెన్ షెడ్‌లను తనిఖీ చేశారు. చుట్టూ పరిసరాలను పరిశుభ్రతను పాటిస్తూ విద్యార్థులకు పరిశుభ్రమైన ఆహారాన్ని అందించాలన్నారు. టాయిలెట్లను తనిఖీ చేసి శుభ్రంగా ఉంచాలన్నారు. పట్టణంలోని కంకరబోర్డు ప్రాంతంలోని జిల్లా పరిషత్ పాఠశాలను తనిఖీ చేసి మధ్యాహ్న బోజనం మెనూ ప్రకారం రుచికరమైన భోజనం అందించాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. షెడ్యూల్ ప్రకారం వైద్య పరీక్షలు నిర్వహించాలని సూచించారు. ప్రతి విద్యార్థి యొక్క సామర్థ్యాలను అంచనా వేస్తూ సబ్జెక్టుల వారిగా విద్యా బోధనలు అందించాలని సూచించారు. నూరు శాతం ఫలితాలను సాధించేందుకు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు నిత్యం కృషి చేయాలని తెలిపారు. ఈతనిఖీలో సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఉన్నారు.

నాణ్యమైన విద్యుత్‌కు సమ్మర్ యాక్షన్ ప్లాన్

- ఎస్ఈ నరేష్

నవతెలంగాణ-మరిపెడ



రానున్న వేసవిలో మెరుగైన నాణ్యమైన విద్యుత్ అందించేందుకు నిరంతర విద్యుత్ సరఫరాకు సమ్మర్ యాక్షన్ ప్లాన్‌ను సిద్ధం చేసినట్లు ఎన్పీడీ సీఎల్ మహబూబాబాద్ ఎస్ఈ నరేష్ అన్నారు. శుక్రవారం మరిపెడ పట్టణ కేంద్రంలోని బోడా అమతండా శివారులో సమ్మర్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా ఏర్పాటు చేసిన 100 కేవీ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఎస్ఈ నరేష్ పరిశీలించారు. అనంతరం తొర్రూర్ డివిజనల్ అధికారి మధుసూదన్‌తో కలిసి సమ్మర్ యాక్షన్ ప్లాన్‌పై సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని విద్యుత్ సరఫరాలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు ప్లాన్ చేసుకుంటున్నట్లు తెలిపారు. ఈసమావేశంలో మరిపెడ సబ్ డివిజన్ ఏడిఈ బి.అజయ్, ఏఈలు పావని, నవ్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

నామమాత్రంగా సామాజిక తనిఖీలు..





- ఉపాధి హామీ పథకంలో రూ:5,37,383 అవినీతి
- కొండను తవ్వి ఎలుకను పట్టిన తనిఖీ బృందం..

నవతెలంగాణ -మరిపెడ

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం పనుల సోషల్ ఆడిట్ నామమాత్రంగా సాగింది. 14వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక జనవరి 30, 31న మరిపెడ మండలం పరిషత్ కార్యాలయం హౌస్ లో డీఆర్‌డీఏ పీడీ మధుసూదన్ రాజ్ అధ్యక్షతన 2023 ఏప్రిల్ 1 నుంచి 2024 మార్చి 31 వరకు జరిగిన ఉపాధి పనుల చెల్లింపు సంబంధించిన పనులపై సామాజిక తనిఖీ నిర్వహించారు. ముందుగా ఎస్ఎస్ఏఏటీ హైదరాబాద్ తెలంగాణ వారి ఆధ్వర్యంలో మండలంలోని 44 గ్రామాలలో జరిగిన ఉపాధి పనుల నివేదికలను గ్రామస్థాయిలో తనిఖీ చేసి గ్రామసభలు నిర్వహించారు. అనంతరం మండల కేంద్రంలో జరిగిన సామాజిక తనిఖీ ప్రజావేదికలో ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, కార్యదర్శులు ఉపాధి పనులలో ప్రదర్శించిన తీరును సామాజిక తనిఖీ బందం బట్టబయలు చేసింది. మరిపెడ మండలంలో 44 గ్రామపంచాయతీలు ఉండగా 38,346 జాబ్ కార్డులు ఉండగా, 18,670 జాబ్ కార్డులు వాడుతుండగా, కేవలం 12,524 జాబ్ కార్డులు మాత్రమే యాక్టింగ్ లో ఉన్నట్లు తేలింది. 23,331 పనులకుగాను రూ:5,93,57,772 నిధులు కేటాయించినట్లు తేలింది. రూ:22,60,422 మెటీరియల్ కింద ఖర్చయినట్లు తేలింది.ఆధార్ కార్డు లింక్ లేకుండా వివిధ కారణాలతో సుమారు 6,146 జాబ్ కార్డులు పనిచేయడం లేదని తేలింది. దీంతో వారు పనిచేసిన సాంకేతిక కారణాలతో డబ్బులు రాక ఇబ్బందులు పడుతున్న పరిస్థితి నెలకొంది. ఈసందర్భంగా జరిగిన చర్చలలో డీఆర్‌డీఏ పీడీ జి.మధుసూదన్ రాజ్ మాట్లాడుతూ పని చేయని జాబ్ కార్డులను తొలగించి తలనొప్పి తగ్గించుకోవాలని టెక్నికల్ అసిస్టెంట్లకు, ఫీల్డ్ అసిస్టెంట్లకు ఆయన సూచించారు. పండుగలు, ఆదివారం లాంటి రోజులలో పనులు చేయవద్దని, చేసినా డబ్బులు రావనే విషయాన్ని ఉపాధి కూలీలకు నొక్కి చెప్పాలని సూచించారు. ఇప్పటివరకు జాబ్ కార్డు ఉండి చనిపోయిన లబ్ధిదారులు ఎవరైతే ఉంటారో వారందరిని ఉపాధి పనుల నుండి తక్షణమే తొలగించాలని వారి పేర్లు లిస్ట్ పంపిస్తే డిలీట్ చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా అంబుడ్స్ మాన్ అధికారి బెస్త ఆదాం, ఇన్‌ఛార్జ్ ఎంపీడీవో డి.కనకదుర్గ, ఎంపీవో డి.సోమ్లానాయక్, ఏపీవో ఎస్.మంగమ్మ, సామాజిక తనఖీ ఏపీసీ అంజి గౌడ్, ఎస్ఆర్‌పీలు చెన్నకేశవులు, కొమరయ్య డీఆర్పీలు, టెక్నికల్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్‌పీలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, తదితరులు ఉన్నారు.

- ఉపాధి పనులలో రూ.5,37,383 నిధుల దుర్వినియోగం..
- రికవరీకి ఆదేశించిన డీఆర్‌డీఏ పీడీ మధుసూదన్ రాజ్

మరిపెడ మండలం 44 గ్రామాలలో జరిగిన సామాజిక తనిఖీలలో రూ. 5,37,383 అవినీతి జరిగినట్టు తనిఖీ బందం గుర్తించింది. ఎడ్జెర్ల గ్రామంలో రూ.55,373, తాళ్ల ఉకల్ లో రూ.2,16,61, ఎల్లంపేట లోరూ.1,27,32, అబ్బాయి పాలెంలో రూ.9230, వీరారంలో1రూ.3554, ఉల్లెపల్లిలో రూ.42880, నిలుకుర్తిలోరూ.1,21241, గుర్రపు తండాలోరూ.8102, స్టేజి తండాలో రూ.9912, బోజ్యతండాలో రూ.3308, తండాధర్మారంలో రూ.1237, పురుషోత్తమాయ గూడెం లో రూ.1840, దంటకుంట తండాలోరూ.29727, బురహాన్ పురంలో రూ.3402, గాలివారి గూడెంలో రూ.14,499, సోమ్లతండాలో రూ.7535, గిరిపురంలో రూ.2370, ఆనేపురంలో రూ.15,824, వెంకటయ్యతండాలో రూ.8239, అమనాయక్ తండాలో రూ.9796, వెంకంపాడులో రూ.3455, మూలమర్రి తండాలో రూ.2862, రాంపూర్‌లో రూ.9694, తానంచర్లలో రూ.6656, లక్ష్మా తండాలో రూ.6134, బుర్కీ తండాలో రూ.9818, చింతల గడ్డ తండాలో రూ.3538, బాల్య తండాలో రూ.5012, మాల్యా తండాలో రూ.2018, పాముబండ తండాలో రూ.4235, లచ్య తండాలో రూ.7558, గుండెపూడి లో3002, ధరావత్ తండాలో రూ.6204 కోట్య తండ లో రూ.3498, బావోజిగూడెం లో రూ.1490, అజ్మీర తండాలో రూ.2192, లక్ష్మా తండాలో రూ.7915, డిఎస్ఆర్ జండాల తండాలో రూ.3024, చిల్లంచర్లలో రూ.11590 భూక్య తండాలో రూ.6561, బాల్య తండాలో రూ.12920, ఎలమంచిలి తండా రూ.968 మొత్తం రూ 5: లక్షల37 వేల, 383 నిధులు దుర్వినియోగం జరిగినట్లు గుర్తించారు. విధుల పట్ల నిర్లక్ష్యం చేసిన వారిపై చర్యలు తీసుకుంటామని, నిధుల దుర్వినియోగం జరిగిన నిలుకుర్తి, ఎల్లంపేట గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్ల పై వచ్చిన ఫిర్యాదులపై విచారణ జరిపించి వాటిని రికవరికి ఆదేశించినట్లు డీఆర్‌డీఏ పీడీ జై.మధుసూదనరాజు తెలిపారు. అంతేగాక మొత్తం మండలంలో సామాజిక తనిఖీల సందర్భంగా బయటికి రాని విషయాలు ఇంకేమైనా ఉంటే సంస్థాగతంగా విచారించి చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

ఏ సమస్య వచ్చినా కలవండి

ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్


నవతెలంగాణ-మహబూబాబాద్



విధి నిర్వహణలో పగలనకా రాత్రనక ఎండనక వాననక పండగ సెలవులు రోజుల్లో పని చేసి సుదీర్ఘంగా సేవలందించి పదవీ విరమణ పొందిన ఉద్యోగులు ఏ సమస్య వచ్చినా తనను కలవండని అని ఎస్పీ సుధీర్‌రామ్‌ణాథ్ కేకన్ అన్నారు. శుక్రవారం పదవీ విరమణ పొందిన ఎస్సై భీమారెడ్డి, ఎఎస్సై తారాచంద్‌లకు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా వీడ్కోలు పలికారు. ఈసందర్భంగా వారికి శాలువా కప్పి జ్ఞాపికను అందజేసి ఘనంగా సన్మానం చేశారు. ఈసందర్భంగా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ మాట్లాడుతూ అంకిత భావంతో పనిచేసి అందరి మన్ననలను పొందారని శుభాకాంక్షలు తెలియజేశారు. పోలీస్ విభాగంలో సుదీర్ఘకాంగా విధులు నిర్వహించి పదవీవిరమణ చేసిన సిబ్బంది సేవలను మరువమని, పదవీవిరమణ చేసిన మీరు పోలీస్ కుటుంబంలో ఎలాంటి సమస్య వచ్చిన తనను సంప్రదించవచ్చన్నారు. ఈకార్యక్రమంలో డీఎస్పీ తిరుపతిరావు, సీఐ దేవేందర్, ఆర్ఐ నాగేశ్వర్‌రావు, పదవీ విరమణ పొందిన అధికారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

హనుమాన్ మెడికల్ స్టోర్‌ను ప్రారంభించిన ఎఎంసీ చైర్మన్

నవతెలంగాణ-కేసముద్రంరూరల్



కల్వల గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన హనుమాన్ మెడికల్ జనరల్ స్టోర్‌ను కేసముద్రం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా హనుమాన్ మెడికల్ జనరల్ స్టోర్ యజమాని, ఆర్ఎంపీ వైద్యులు శీలం శ్రీనివాస్‌ను అభినందించారు. గ్రామంలోని ప్రజలకే కాకుండా చుట్టుపక్కల ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఆర్ఎంపీ వైద్యుల సంఘం మండల ప్రెసిడెంట్ పిల్లి శ్రీనివాస్, డాక్టర్ నజీర్ అహ్మద్, గ్రామ నాయకులు ఆకుల సుధాకర్, కూన భద్రాద్రి, చింతనూరి రమేష్, లింగాల పిచ్చయ్య, డొనికెని నాగేశ్వర్‌రావు, డొనికెని వెంకన్న, నలమాస శ్రీను, బొల్లోజు వీరన్న, విజయ్, సామల దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

మండల డిప్యూటీ తహసీల్దార్‌గా తోట శ్రీనాథ్ బాధ్యతల స్వీకరణ

నవతెలంగాణ-ఇనుగుర్తి



ఇనుగుర్తి మండల డిప్యూటీ తహసీల్దార్‌గా తోట శ్రీనాథ్ గురువారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పదవీ బాధ్యతలను స్వీకరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు.

సీసీ డ్యాగ సాయిమల్లును ఆదర్శంగా తీసుకోవాలి

సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఎండీ.యాకూబ్.

నవతెలంగాణ-తొర్రూర్‌రూరల్



22 సంవత్సరాలుగా మహిళా సమైక్య సంఘాల సీసీగా నిబద్ధతగా మచ్చలేని వ్యక్తిగా విధులు నిర్వహించిన సీసీ డ్యాగ సాయి మల్లును ఆదర్శంగా తీసుకుని మహిళా సంఘాలలో విధులు నిర్వహిస్తున్న సీఏలు, సీసీలు తదితర పోస్టులలో విధులు నిర్వహిస్తున్న వారు ప్రజల కోసమే మహిళల అభ్యున్నతి కోసమే సక్రమంగా విధులు నిర్వహించాలని సీపీఐ(ఎం) తొర్రూరు మండల కార్యదర్శి ఎండీ. యాకూబ్ అన్నారు. శుక్రవారం తొర్రూరు మండల కేంద్రంలోని ఫతేపురం శివారులోని బాల మైసమ్మ దేవాలయ ఆవరణంలో తొర్రూరు మండల ఏపీఎం సంజీవ ఆధ్వర్యంలో నిర్వహించిన పదవీ విరమణ కార్యక్రమంలో సాయిమల్లు ను సీపీఐ(ఎం) తొర్రూరు మండల కమిటీ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా యాకూబ్ మాట్లాడుతూ మహిళా సమైక్య సంఘాల బలోపేతానికి మహిళల అభివృద్ధికి ఎనలేని సేవ చేసిన వ్యక్తి సాయి మల్లు అని కొనియాడారు. అలాంటి వ్యక్తి ఉన్న మహిళా సంఘాలలో ఎలాంటి అవకతవకలు లేకుండా విధులు నిర్వహించాలని, మహిళా సమైక్య సంఘాల సీసీలను, సీఏలను అధ్యక్షులను కోరారు. ఇంత మంచి వ్యక్తి మహిళా సంఘాల అభివృద్ధికి ఎనలేని కృషి చేసిన వ్యక్తికి మచ్చ తీసుకురాకుండా విధులు నిర్వహించాలన్నారు. ఈకార్యక్రమంలో ఏపీఎంలు, సీసీలు, సీఏలు, సీపీఐ(ఎం) నాయకులు సోమిరెడ్డి, వెంకటేశ్వర్లు, మర్క సాంబయ్య, బోరస్వామి, గజ్జి రామ్మూర్తి, కొమ్మనబోయిన యాకయ్య, 108 ఉద్యోగి ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

కారు ఆటో ఢీ..

ప్రయాణికులకు గాయాలు

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్



వరంగల్ ఖమ్మం ప్రధాన రహదారిపై ఫతేపురం గ్రామ శివారు వద్ద ఖమ్మం వైపు నుండి వస్తున్న కారు అతివేగంగా వచ్చి ఆటోను ఢీకొట్టగా ఆటోలో ప్రయాణిస్తున్న సంగే మౌనిక, మేచరాజుపల్లి తాళ్ల నర్సయ్య, ఆటో డ్రైవర్ తాళ్ల సందీప లకు తీవ్ర గాయాలయ్యాయి. అతి వేగంగా నడిపిన కారు డ్రైవర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని ఎస్సై ఉపేందర్ తెలిపారు.

బడి మానేసిన విద్యార్థిని గుర్తింపు

తక్షణమే అడ్మిషన్ చేసిన అధికారులు

నవతెలంగాణ-గూడూరు



మండలంలోని అయోధ్య పురం గ్రామ శివారులోని ఆవాస ప్రాంతంలో డ్రాప్‌బౌట్ సర్వే చేస్తున్న క్రమంలో టేకుల తండాకు చెందిన విద్యార్థిని బడి బయట విద్యార్థిగా శుక్రవారం గుర్తించారు. ఈవిద్యార్థి అయోధ్యపురం పాఠశాలలో అడ్మిషన్ అయ్యేవిధంగా చర్యలు తీసుకున్నారు. ఈకార్యక్రమంలో గూడూరు విద్యాశాఖాధికారి శ రవికుమార్, అధికారులు సీఆర్‌పీ రవి పాల్గొన్నారు.

మహిళ హత్య కేసును చేధించిన టౌన్ పోలీసులు

ఐదుగురు నిందితుల అరెస్ట్.. మరొకరు పరారీ..

నవతెలంగాణ-మహబూబాబాద్



ఈనెల 16వ తేదీన మహబూబాబాద్ పట్టణంలోని సిగ్నల్ కాలనీ లో భూపతి అంజయ్య ఇంట్లో ఒక మహిళను పాతిపెట్టబడి ఉండగా, అట్టి విషయంలో మహబూబాబాద్ టౌన్ పోలీస్ వారు అనుమానస్పద మృతి కింద కేసు నమోదు చేశారు. అట్టి కేసును మహబూబాబాద్ టౌన్ పోలీస్‌లు సవాల్‌గా తీసుకొని, చేధించి, నిందితులను అరెస్ట్ చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పాల్వంచ మండలం, మొండికట్ట గ్రామానికి చెందిన కాటి రాములు లక్ష్మిలకు ఒక పాప, బాబు సంతానం. 12 సంవత్సరాల క్రితం బతుకుదేరువు కోసం వారు మహబూబాబాద్‌కు వచ్చి సిగ్నల్‌కాలనీలో ఒక రూమ్ కిరాయి తీసుకొని ఉండేవారు. వారి కొడుకు కాటి గోపి సుతారి పని కోసం ఏలూరు వెళ్ళగా అక్కడ నాగమణి అను ఆమె పరిచయం అయింది. ఆమెకు ఇదివరకే పెండ్లి అయి, ఇద్దరు పిల్లలు ఉన్నారు. అప్పటికే ఆమె భర్త చనిపోయి ఉండగా ఆమెను మచ్చిక చేసుకొని, పెండ్లి చేసుకొని నాగమణిని ఆమె ఇద్దరు పిల్లల్ని మహబూబాబాద్‌కు తీసుకొని వచ్చినాడు. కాటి గోపి నాగమణిని పెండ్లి చేసుకోవడం, కాటి రాములు అతని భార్య లక్ష్మి అల్లుడు కూతురు అయిన హెచ్చు మహేందర్, దుర్గలకు ఇష్టం లేదు. దీంతో గోపి గుండ్ల కుంటకాలనీ లో ఒక గది కిరాయికి తీసుకొని కూలి పనులు చేసుకునేవారు. కొద్దిరోజులకు గోపి తన భార్యను తన తల్లిదండ్రుల వద్దకు వెళ్లమంటే అందుకు ఆమె నిరాకరించడంతో అప్పటి నుండి గోపి తాగి వచ్చి నాగమణిని ఆమె ఇద్దరు కొడుకుల్ని కొట్టేవాడు. ఈ క్రమంలో నాగమణి ఇద్దరు కొడుకులు సంవత్సరంన్నర క్రితం ఇంట్లో నుండి పారిపోయి, ఆంధ్ర ప్రదేశ్ లోని మంగళగిరిలో వాళ్ళ అమ్మమ్మ దగ్గర ఉంటున్నారు. అయినా కూడా నాగమణి గోపి వాళ్ళ తల్లిదండ్రుల దగ్గరకు వెళ్ళడానికి నిరాకరించడంతో తరుచూ ఆమెను కొట్టేవాడు. అదే క్రమంలో జనవరి నెల మొదటి వారంలో కూడా కాటి గోపి తన భార్య నాగమణి తో గొడవ పడి చేతులు, కర్రలతో హెచ్‌పీ గ్యాస్ ఆఫీస్ వద్ద బాగా కొట్టగా, ఆమెకు బలమైన దెబ్బలు తగలడంతో ఆమెను ఈ నెల 7వ తేదీన కాటి గోపి సిగ్నల్ కాలనీ లోని అతని తల్లిదండ్రులు, చెల్లె, బావలు కిరాయికి ఉంటున్న ఇంటికి తీసుకెళ్ళి, అదే రోజు ఆమె తలను ఇంట్లో బండల మీద గుద్ది చంపాడు. ఆమెను చంపిన విషయం ఎవరికీ తెలియకూడదని అదే రోజు రాత్రి నాగమణి మృతదేహాన్ని వాళ్ళు కిరాయికి ఉంటున్న ఇంటి ముందు కాటి గోపి అతని తల్లిదండ్రులైన కాటి రాములు, కాటి లక్ష్మి అతని చెల్లె బావ అయిన హెచ్చు మహేందర్, దుర్గ తన మేన మామ బత్తుల వెంకటేశ్వర్లు సహాయంతో బొంద తీసి దాంట్లో బొందపెట్టారు.. మళ్ళీ వారం రోజులకు నాగమణి మృతదేహాన్నిబయటకు తీసి ఎక్కడైనా పెడదామని బొంద తీయగా వాసన వస్తుండడంతో నాగమణి మృతదేహం అదే బొందలో పాతిపెట్టి బయటకు వాసనరాకుండా దానిపైన రోజు అలుకు చల్లేవారు. ఈ క్రమంలో కాలనీ వాసులకు వాళ్ళ ఇంట్లో అందరూ ఉండి, నాగమణి కనిపించక పోవడంతో ఆమె ఆచూకి అడగడంతో వారు అందరూ ఈ సంక్రాంతి పండుగ రోజున ఇల్లు విడిచిపెట్టి పారిపోయిందని సమాధానం చెప్పారు. అరెస్ట్ చేయబడిన నిందితుల వివరాలు కాటి గోపి, కాటి రాములు, కాటి లక్ష్మి, హెచ్చు మహేందర్, హెచ్చు దుర్గ, బత్తుల వెంకటేశ్వర్లు పరారిలో ఉన్నారు. నిందితుల వద్ద నుండి గడ్డపార, ఒక పార, 3సెల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈకేసులలో నిందితులను అరెస్ట్ చేయుటకు ప్రతిభ కనబరిచిన డీఎస్పీ ఎస్.తిరుపతిరావు, ఎస్సై.దేవేందర్, కానిస్టేబుళ్లు, సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

కేటీపీపీలో నిరసన

నవతెలంగాణ-గణపురం



చండీగర్ ఉత్తర ప్రదేశ్ విద్యుత్ సంస్థల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో కెటిపిపిలో శుక్రవారం నిరసన తెలిపారు. కెటిపిపి బ్రాంచ్ అధ్యక్షులు ఇనుగాల కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జెన్కో యూనిట్ చిలువేరు మల్లయ్య. మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చే జీవోను వెంటనే ఉపసంహరించుకోవాలని, లేకుంటే దేశవ్యాప్తంగా విద్యుత్ కేంద్రాల ముందు నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో బ్రాంచ్ సెక్రటరీ పెరుమండ్ల కష్ణమూర్తి. జెన్కో జాయింట్ సెక్రెటరీ కోడెపాక కిరణ్, బ్రాంచ్ వర్కింగ్ ప్రెసిడెంట్ భూమయ్య, నరసయ్య, రాకేష్, రాజేందర్, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

నవతెలంగాణ-ములుగు



సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, రహదారి భద్రత మన అందరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని రవాణా శాఖ కార్యాలయం నుంచి జాతీయ రోడ్డు భద్రతా మసోత్సవం ముగింపు సందర్భంగా రహదారి సురక్ష అభియాన్-శ్రద్ధ రోడ్డు భద్రత అవగాహన ర్యాలీని జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. రోడ్డు భద్రతలో ప్రజలు భాగస్వామ్యం అయితే ప్రమాదాలు నివారించవచ్చని ఆయన తెలిపారు. వాహనాలను జాగ్రత్తగా నడపాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ తదితరులున్నారు.

ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పాటించాలి

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

నవతెలంగాణ-భూపాలపల్లి



వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికలు, కరీంనగర్-మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్ పట్టభద్రులు,ఉపాధ్యాయ ఎన్నికల, షెడ్యూల్‌ను ఎన్నికల సంఘం విడుదల చేయడంతో జిల్లాలో తక్షణమే ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందని, జిల్లా పరిధిలో అభ్యర్థులు, ప్రజలు, రాజకీయ నాయకులు ఎన్నికల ప్రవర్తనా నియమావళి పాటిం చాలని, భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికలకు ఫిబ్రవరి 3 నోటిఫికేషన్ రానుందని, మార్చి 8న ఎన్నికల ప్రక్రియ పూర్తవుతుందని తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని, అందరూ పాటించాలని, ర్యాలీలు, సభలు, సమావేశాలకు సంబంధిత అధికారుల నుంచి అనుమతి తీసుకోవాలని కోరారు. అభ్యర్థులు, నేతలు వారి ప్రచారంలో కులం, మతం పేరుతో రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయవద్దని, ప్రార్థన స్థలాల్లో ప్రచారం వంటివి చేయకూడదని, ఓటర్లను ఎలాంటి ప్రలోభాలకు గురి చేయవద్దని అన్నారు. సోషల్ మీడియాలో ఇతరులను కించపరిచే విధంగా పోస్టులు పెట్టవద్దని సూచించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘిస్తే చట్ట పరంగా చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.



ఉత్తమ ఉపాధ్యాయుడికి సన్మానం

నవతెలంగాణ-చిట్యాల

మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ గోల్కొండ బిక్షపతికి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు వచ్చిన సందర్భంగా శుక్రవారం అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు సరిగమ్ముల రాజేందర్ అధ్యక్షతన శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్య అతిథిగా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్రప్రచారం కార్యదర్శి పుల్ల మల్లయ్య మాట్లాడుతూ ఐదేండ్లుగా చిట్యాల గురుకులం వెలుగు పాఠశాలకు ప్రిన్సిపాల్‌గా గోల్కొండ బిక్షపతి చేస్తున్న సేవలు గుర్తించి 2సార్లు అవార్డు రావడం గొప్ప విషయమని కొనియాడారు. ఈ కార్యక్రంలో ఏబీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు గోల్కొండ సురేష్, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు గుర్రం తిరుపతి, గుర్రం రాజమౌళి,చందర్ కట్కూరి రాజేందర్ పాల్గొన్నారు.



విజేతలైన క్రీడాకారులకు బహుమతులు అందజేత

నవతెలంగాణ-మహదేవపూర్

నెహ్రూ యువ కేంద్రం వరంగల్ వారి ఆధ్వర్యంలో నిర్వహించబడిన మహదేవపూర్ మండలంలోని బెంగుళూరు గ్రామంలో రెండు రోజుల పాటు నిర్వహించిన మహాదేవపూర్ బ్లాక్ స్థాయి క్రీడా పోటీల్లో విజేతలైన క్రీడాకారులకు శుక్రవారం బహుమతులను అందజేశారు. బాలికల కబడ్డీ విభాగంలో మొదటి బహుమతి బెగులూరు గ్రామ బాలికలు, ద్వితీయ బహుమతి బెగులూరు బాలికలు గెలుచుకున్నారు. వాలీబాల్ విభాగంలో సూరారం యువకులు మొదటి బహుమతి గెలుచుకున్నారు. ద్వితీయ బహుమతి బెగులూరు ఆదర్శ యూత్ గెలుచుకున్నారు. షటిల్ విభాగంలో అంబటిపెల్లి యువకులు మొదటి బహుమతి, ద్వితీయ బహుమతి బెగులూరు యువకులు గెలుచుకున్నారు. బాలికల రన్నింగ్ విభాగంలో బెగులూరు యువతి మొదటి బహుమతి కొత్త బెగులూరు యువతి ద్వితీయ బహుమతి గెలుచుకున్నారు. ముఖ్యఅతిథిగా బెగులూరు గ్రామ కార్యదర్శి బిళ్ల దామోదర్‌రెడ్డి పాల్గొని బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో పిటీ చల్ల రాజేష్‌రెడ్డి, మహాదేవపూర్ రైజింగ్ స్టార్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు చల్లా దీపక్‌రెడ్డి, యూత్ ప్రధాన కార్యదర్శి చల్లా సిద్ధార్థ్ యాదవ్, గ్రామ యువత పాల్గొని క్రీడాకారులకు సహకారాలు అందించారు.



ఉత్తమ జర్నలిస్టుకు కాంగ్రెస్ నాయకుల సన్మానం

నవతెలంగాణ-చిట్యాల

మండలంలోని గోపాలపురం గ్రామానికి చెందిన ప్రజాపక్షం దినపత్రిక జర్నలిస్టు ఐలయ్య రాష్ట్ర అవార్డును అందుకున్న సందర్భాన్ని పురస్కరించుకుని శుక్రవారం చిట్యాల మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రెస్‌క్లబ్‌లో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చిట్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుట్ల తిరుపతి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజల పక్షాన ప్రజలకు ప్రభుత్వానికి అనుసంధాగా వ్యవహరించే జర్నలిస్టు ఐలన్న ఉమ్మడి వరంగల్ జిల్లా మారుమూల ప్రాంతం గోపాలపురంలో పుట్టి సమాజంలో జరుగుతున్న అన్యాయాలను వెలికితీస్తూ పేద ప్రజల పక్షాన నిరంతరం శ్రమిస్తూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా నిలుస్తూ అనేక సమస్యలను వార్తల పరంగా ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి ప్రజలకు సేవలు అందించి పత్రికా రంగంలో ఎదిగి రాష్ట్ర అవార్డును అందుకోవటం హర్షనీయమన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య, మండల ప్రధాన కార్యదర్శి గడ్డం కొమరయ్య, చిట్యాల మండల యూత్ చిట్యాల టౌన్ అధ్యక్షులు బుర్ర లక్ష్మణ్‌గౌడ్, కాంగ్రెస్ యూత్ మండల అధ్యక్షులు అల్లకొండ కుమార్, శీలపాక రాజేందర్, వికలాంగుల సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు పిట్టల సాంబయ్య, చిట్యాల యూత్ కాంగ్రెస్‌టౌన్ అధ్యక్షులు అల్లంరాజు, నాయకులు బుర్ర మల్లేష్, గోల్కొండ నాగరాజు, డీలర్ శీలపాక రాజేందర్, అందుగుల రాజు తదితరులు పాల్గొన్నారు.

అన్ని దానాల్లోకెల్లా నేత్రదానం గొప్పది

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ-రేగొండ



దానాల్లోకెల్లా నేత్రదానం మహా గొప్పదని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మండలంలోని తిరుమలగిరి గ్రామానికి చెందిన గంగుల చంద్రారెడ్డి పంచాయతీ కార్యదర్శి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా శుక్రవారం తన స్వగృహం తిరుమలగిరిలో సంస్మరణ సభలో ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. అనంతరం మండలంలోని తిరుమలగిరి గ్రామంలో సదాశయ ఫౌండేషన్ పరకాల కన్వీనర్ గుంటోజు వెంకటనారాయణ ఆధ్వర్యంలో నేత్ర అవయవాలపై అవగాహన సదస్సును నిర్వహించగా సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రావణ్ కుమార్ కార్యక్రమానికి విచ్చేసిన బంధు మిత్రులకు, అతిథులకు గ్రామస్తులకు, నేత్ర అవయవ శరీర దానాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమం అనంతరం గండ్ర సత్యనారాయణరావు చేతుల మీదుగా జ్ఞాపికను నేత్రదాత కాంగ్రెస్ నాయకులు గంగుల రమణారెడ్డి, మృతుడు చంద్రారెడ్డి కుమార్తెలు ప్రవళిక, స్రవంతిలకు అందజేసి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మాజీ సర్పంచ్ కట్లరాణి మధుసూదన్‌రెడ్డి, కాంగ్రెస్ గ్రామ కమిటీల అధ్యక్షులు నిమ్మల విజేందర్ బుగులోని జాతర చైర్మన్ రొంటాల వెంకటస్వామి ఎంఆర్‌పిఎస్ నాయకులు రొంటాల రఘుపతి, తిరుమలగిరి గ్రామస్తులు పాల్గొన్నారు.

టూరిజం హబ్‌గా తీర్చిదిద్దేందుకు కషి చేయాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

నవతెలంగాణ-భూపాలపల్లి



జిల్లాలో పర్యాటకరంగాన్ని అభివృద్ధి చేసి టూరిజం హబ్‌గా తీర్చిదిద్దే దిశగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ తెలిపారు. శనివారం ఐడిఓసి కార్యాలయంలో అటవి, దేవాదాయ, ఆర్కియాలజీ మ్యూజియం, విద్యా, ఇరిగేషన్, పర్యాటక శాఖ, పర్యాటక సంస్థ, సమాచార, యువజన సర్వీసులు, మైనార్టీ శాఖల అధికారులతో జిల్లా పర్యాటక అభివృద్ధి మండలి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలో పర్యాటక రంగం అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలు, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలనే అంశాలపై చర్చించారు. పర్యాటక శాఖ ద్వారా మంజూరైన నిధులను సమర్థవంతంగా వినియోగిస్తూ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని సూచించారు. గణపురం చెరువు, పాండవుల గుట్ట వద్ద చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షించారు. కొడవటంచలో రాష్ట్ర పర్యాటక శాఖ ద్వారా విడుదలైన బడ్జెట్ వినియోగించాలనే అంశంపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. మే నెలలో జరుగనున్న సరస్వతి పుష్కరాల సందర్భంగా కాళేశ్వరం వద్ద అవసరమైన ఏర్పాట్లు, మైలారం ప్రాంతంలోని అభివృద్ధి పనులకు అటవీ శాఖ భాగస్వామ్యం, పాఠశాలలు, కాలేజీల్లో యువ టూరిజం క్లబ్‌లు ఏర్పాటు ద్వారా టూరిజం అభివృద్ధి చేసే అంశాలపై చర్చించారు. తెలంగాణదర్శిని ద్వారా పర్యాటక ప్యాకేజీలను రూపొందించి పర్యాటకులకు అందుబాటులోకి తేవాలని సూచించారు. ఈ సమావేశంలో అటవీశాఖ అధికారి నవీన్‌రెడ్డి, పర్యాటక, యువజన సర్వీసుల శాఖ అధికారి రఘు, పర్యాటక శాఖ ఏఈ విజయ్, ఆర్కియాలజీ ఏడీ రాములు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఇతర కీలక నిర్ణయాలు..

జిల్లాలో కొత్త టూరిజం ప్రాంతాలను గుర్తించడం, ఘనపురం గ్రూప్ ఆఫ్ టెంపుల్స్ అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించడం. జిల్లాలో బడ్జెట్ హోటల్, హరిత హోటల్ అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయడం. కేంద్ర ప్రభుత్వ సహకారంతో టూరిస్ట్ హోం స్టే ప్రాజెక్ట్‌ను అమలు చేయడం వంటి కార్యక్రమాలు గురించి చర్చించారు.

ఎన్‌హెచ్‌ఆర్‌సీ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-ములుగు



జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్హెచ్ఆర్సి) తెలంగాణ రాష్ట్ర కమిటీ క్యాలెండర్‌ను ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ శుక్రవారం ఆవిష్కరించారు. ములుగు జిల్లా అధ్యక్షులు పెట్టేం రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి సన్నగుండ్ల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లా డుతూ భారత రాజ్యాంగ చట్టాలను అనుసరించి ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడం అభినందనీయమని అన్నారు. అవినీతి, అక్రమాలకు తావులేని సమాజం కోసం జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్‌హెచ్‌ఆర్ సి) సంస్థ చేస్తున్న కార్యక్రమాలను కమిటీ నాయకుల ద్వారా తెలుసుకొని అభినందించారు. సామాజిక సేవలు అందిస్తూ ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉండేందుకు ఎన్ హెచ్ ఆర్ సి సంస్థ ముందుకు రావడం సంతోషకరమని కలెక్టర్ అన్నారు. అనంతరం జిల్లా రవాణా శాఖ అధికారి (ఆర్టీవో) శ్రీనివాసులకు క్యాలెండర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు డాక్టర్ పోరిక రవీందర్, గోగులమూడి హరికష్ణ, స్టేట్ సోషల్ మీడియా కో కన్వీనర్ కోడిపాక రవి, జిల్లా అధికార ప్రతినిధి కట్టయ్య యాదవ్, మల్లంపల్లి, ములుగు వెంకటాపూర్, గోవిందరావుపేట, కన్నాయిగూడెం మండలాల అధ్యక్షులు గట్ల రవి, రాము, ఎనబోతుల రాజు, కొండి రమేష్, చునార్కని శ్యామ్, ములుగు పట్టణ అధ్యక్షురాలు ఉప్పుల కోమల, ములుగు మండల ఉపాధ్యక్షులు బుద్దే మల్లయ్య, వెంకటాపూర్ మండల ప్రధాన కార్యదర్శి వెలిశోజు లతా ప్రేమ్ సాగర్, ములుగు పట్టణ ప్రధాన కార్యదర్శి బలుగూరి జనార్ధన్ తదితరులు పాల్గొని జిల్లా కేంద్రంలో ఘనంగా క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ఐదుగురు పిల్లలకు గుండె శస్త్ర చికిత్స అవసరం

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు

నవతెలంగాణ-ములుగు



అపోలో ఆసుపత్రి హైదరాబాద్ వారి సహకారంతో గురువారం ఆర్బిఎస్ కే డైక్ (డిఇఐసి) ఎంజీఎం హాస్పిటల్ వరంగల్‌లో గుండెకు సంబంధించిన అనారోగ్య సమస్యల నిర్ధారణ పరీక్షల శిబిరాన్ని నిర్వహించారని, ఈ శిబిరంలో పుట్టుకతో గుండెలో రంధ్రం, శ్వాస తీసుకోవడం లో ఇబ్బందులు, గుండె శబ్దంలో మార్పులు, చాతిలో నొప్పి, బరువు పెరగకపోవడం లాంటి సమస్యలు ఉన్న వారికి వైద్య పరీక్షలు నిర్వహించి, గుండె సంబంధిత వ్యాధులను గుర్తించారని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు శుక్రవారం తెలిపారు.ఈ క్రమంలో ములుగు జిల్లా నుండి ఆర్బిఎస్కే వాహనం ద్వారా ఉచిత రవాణాతో, ఆర్బిఎస్కే వైద్య బృందం 27 మంది పిల్లలను శిబిరానికి తీసుకుపోయి పరీక్షలు జరిపించారు. ఏడుగురు(7) పిల్లలను గుర్తించారని, అందులో ఐదుగురికి(5) గుండె శస్త్ర చికిత్స అవసరమని, మరో(2) ఇద్దరికి రెండు నెలల తర్వాత మళ్లీ పరీక్షలు నిర్వహించి గుండె సమస్యకు నిర్ధారణకు వస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్బిఎస్కే ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రణధీర్ ,ఆర్బిఎస్కే కోఆర్డినేటర్ డాక్టర్ నరహరి, డాక్టర్ శ్రీలత, స్వప్న డాక్టర్ ప్రత్యూష ,డాక్టర్. వెంకటేష్ ,డాక్టర్. నవీన్ ఏఎన్ఎంలు రమా,సుభాషిని, నాగమణి పాల్గొన్నారు.



'పేదల పెన్నిధి భూక్య జంపన్న'

నవతెలంగాణ-ములుగు

బీఆర్ఎస్ ములుగు జిల్లా నియోజకవర్గ నాయకులు భూక్య జంపన్న ఆధ్వర్యంలో గత బుధవారం జరిగిన ఉచిత కంటి శిబిరం బిపి షుగర్ కంటి వైద్య శిబిరానికి దాదాపు 370మంది పైగా ఓపి చూపించుకోగా 74మంది కంటి సమస్యతో బాధపడుతున్నారని డాక్టర్లు గుర్తించగా వారిని బుధవారం హైదరాబాద్లోని శంకర ఆసుపత్రికి తరలించగా వారికి గురువారం ఉచితంగా కంటి ఆపరేషన్ విజయవంతంగా చేశారు. వారిని శుక్రవారం హైదరాబాదు నుండి క్షేమంగా ములుగు నియోజకవర్గ కొత్తగూడ మండలంలో చేర్చారు. వారితో పాటు బిఆర్ఎస్ ములుగు నియోజకవర్గ, జిల్లా నాయకులు భూక్య జంపన్న బస్సు ప్రయాణం చేసి వారి ఆపరేషన్ గురించి మాట్లాడుతూ వారి యోగక్షేమాలు తెలుసుకొని ఉచిత కంటి ఆపరేషన్ తరువాత వారు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఆపరేషన్ చేయించుకున్న వారికి వివరిస్తూ కొత్తగూడ మండలంలో సురక్షితంగా వారి వారి ఇంటికి పంపించారు. భూక్య జంపన్న మాట్లాడుతూ తదుపరి క్యాంపు కొత్తగూడ మండలం, గంగారం మండలాలలో త్వరలోనే నిర్వహిస్తామని తెలిపారు.



మండల స్థాయి ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ కాంప్లెక్స్ పరిధిలో శుక్రవారం మండల స్థాయి ఫిజికల్ సైన్స్ టాలెంట్‌టెస్ట్‌ను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫిజికల్ సైన్స్ ఫోరం అధ్యక్షులు మడక మధు ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మహదేవ్‌పూర్ ఎస్సై పవన్‌కుమార్ హాజరై మాట్లాడుతూ నేటి యువత సెల్ ఫోన్‌కు బానిసలై తమ విలువైన సమయాన్ని కోల్పోతున్నారని, విద్యార్థులుగా మీరు పుస్తకాలికే పరిమితమై సమయాన్ని జాగ్రత్తగా వినియోగించుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. టాలెంట్ టెస్టులో కాళేశ్వరం జెడ్పీహెచ్ఎస్ విద్యార్థి అలేఖ్య మొదటి స్థానం, మహదేవ్‌పూర్ జిల్లా పరిషత్ బాలికల పాఠశాల విద్యార్థి మస్క యక్షిత రెండో స్థానం, జిల్లా పరిషత్ బాలుర పాఠశాలకు చెందిన విద్యార్థి మమ్మద్ ఇక్ర మూడో స్థానం సాధించినట్టు తెలిపారు. వీరు ఫిబ్రవరి 4న జరిగే జిల్లాస్థాయి టాలెంట్ టెస్టుకు హాజరవుతారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ గర్ల్స్ హెడ్మాస్టర్ సరిత బొక్కల ప్రభాకర్‌రెడ్డి, దేవేందర్‌రెడ్డి, సారంగపాణి, పద్మతో పాటు మండలంలోని ఫిజికల్ సైన్స్ టీచర్లు పాల్గొన్నారు.



విద్యార్థులకు పరీక్షల మెళకువలు నేర్పించాలి

ఎంఈవో సామల శ్రీనివాసులు

పదో విద్యార్థులకు మోటివేషన్ తరగతులు

నవతెలంగాణ-ములుగు

విద్యార్థులకు పరీక్షల మెళకువలతో పాటు వ్యక్తిత్వ వికాసానికి సంబంధించిన అనేక అంవాలను తెలియజేయాలని ఎంఈవో సామల శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం ములుగు ప్రభుత్వ ఉన్నతపాఠశాల పదో తరగతి విద్యార్థులకు మోటివేషన్ తరగతులను ప్రధానోపాధ్యాయులు వినోద్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఎంఈవో, డిసిఇబి కార్యదర్శి సూర్యనారాయణ, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఝాన్సీ ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి మోటివేటర్లుగా డాక్టర్ కోలా రవికుమార్, కే వెంకన్నలు హాజరై విద్యార్థులకు పరీక్షలకు సంబంధించిన మెళకువలతో పాటు వ్యక్తిత్వ వికాసానికి సంబంధించిన అనేక అంశాలను తెలియజేసి ఉత్తేజపరిచారు. వెంకన్న మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని సూచించారు. డాక్టర్ కోలా రవికుమార్ మాట్లాడుతూ క్రమశిక్షణ కలిగిన వ్యక్తులు మాత్రమే చరిత్రలో ఉన్నత శిఖరాలను అధిరోహించారని విద్యార్థులు కూడా ఉన్నత ఫలితాలను సాధించడానికి క్రమశిక్షణతో పాటు నిరంతర కషి అవసరమని తెలిపారు.ఈ కార్యక్రమానికి సమన్వయ కర్త గా ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఇంగ్లీషు ఉపాధ్యాయులు ఎండి ఖలీల్, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఇంగ్లీష్ ఉపాధ్యాయులు ఝాన్సీలు వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గన్‌రెడ్డి ఆదిరెడ్డి, ఎండి హమీద్, వీరనారాయణ, ఎండీ యాసిన్, విజయ, మమత ఎండీ నైముద్దీన్ తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

కాంగ్రెస్‌ను విమర్శించే స్థాయి బీఆర్ఎస్ నాయకులకు లేదు

బీరెల్లి మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బెజ్జూరి శ్రీనివాస్

నవతెలంగాణ-తాడ్వాయి



తెలంగాణ రాష్ట్రాన్ని 10 ఏండ్లుగా ఏగతాడిగా పాలించిన బిఆర్ఎస్ పార్టీ, కెసిఆర్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేయడం తప్ప, అభివద్ధి చేసింది ఏమీ లేదని, బంగారు తెలంగాణ చేస్తా అని, అప్పుల తెలంగాణ చేసిండు అని, కాంగ్రెస్ పార్టీని విమర్శించే స్థాయి బి ఆర్ ఎస్ కు, బిజెపి నాయకులకు లేదు అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ బెజ్జూర్ శ్రీనివాస్ మండల కేంద్రంలో ఓ ప్రకటనలో తెలిపారు. దళిత ముఖ్యమంత్రి అని మాట చెప్పి, తీరా ఎన్నికల్లో గెలిచాక సీఎం కుర్చీ కైవసం చేసుకుని, దళితులను మోసం చేశాడని అన్నారు. పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తానని చెప్పి, అరకురగా కట్టి చేతులు దులుపుకున్న ఘనత కేసీఆర్‌దే అన్నారు. రైతన్నలకు ఉచిత ఎరువులు యూరియా పంపిణీ చేస్తా అని రైతన్నల నడ్డి విరిచిన చరిత్ర కేసీఆర్‌దే అని విమర్శించారు. బీఆర్ఎస్ నాయకులు పదేండ్ల పాలనలో చేయలేని అభివద్ధిని, ఒకటే సంవత్సరంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసి చూపించిందన్నారు.

మల్లంపల్లి మండలానికి ప్రభుత్వ

నిబంధనల మేరకే అధికారులను నియమించాలి

సేవాలాల్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు, జిల్లా ఇన్చార్జి రాహుల్ నాయక్

నవతెలంగాణ-ములుగు



నూతనంగా పరిపాలన సౌలభ్యం కోసం నేరుగా ప్రజలకే సేవలందించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం మల్లంపల్లిని మండలంగా ప్రకటించిన విషయం మనందరికి తెలిసిందే కానీ అధికారులు మాత్రం మండలాధికారుల నియమించే విషయంలో నియమ నిబంధనలు పాటించట్లేదని సేవాలాల్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు, జిల్లా ఇన్చార్జి రాహుల్ నాయక్ శుక్రవారం అన్నారు. జిల్లాలో పనిచేస్తున్న సీనియర్ పంచాయతీ కార్యదర్శులను, ఎంపీవోలుగా నియమించడం జరగాలి కానీ దానికి విరుద్ధంగా జూనియర్లకు నియమిస్తే పరిపాలన కుంటుపడే అవకాశం ఉంటుందన్నారు. అన్ని శాఖల వారిని అనుభవం వున్నవారిని మాత్రమే నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



మృతుల కుటుంబాలకు పరామర్శ

నవతెలంగాణ-ములుగు

ములుగు మండల బీఆర్ఎస్ అధ్యక్షులు సాని కొమ్ము రమేష్‌రెడ్డి నాయనమ్మ సీతారామమ్మ గురువారం రాత్రి మృతి చెందిన విషయం తెలుసుకున్న ములుగు జిల్లా మాజీ జడ్పీ చైర్పర్సన్, బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇన్చార్జి బడే నాగజ్యోతి శుక్రవారం సీతా రామమ్మ మృత దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం కాసిందిపేట గ్రామానికి చెందిన మహమ్మద్ సర్వర్ ఇసీయా మృతి చెందగా ఆమె మతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాడ సానుభూతి తెలిపారు.

రైతుల సమస్యలు అధికారుల దృష్టికి తీసుకురావాలి

నవతెలంగాణ-చిట్యాల



మండలంలోని కొన్ని గ్రామాల మీదుగా వెళుతున్న నేషనల్ గ్రీన్‌ఫీల్డ్ హైవేలో రైతులకు ఎలాంటి సమస్యలు ఉన్న అధికారుల దృష్టికి తీసుకు రావాలని రెవెన్యూ డివిజనల్ అధికారి ఎన్ .రవి అన్నారు. శుక్రవారం మండలంలోని పెద్దముత్తారం, కాల్వపెల్లి గ్రామాలను తహసిల్దార్ హేమతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా రైతులతో ఆయన మాట్లాడుతూ గ్రీన్ ఫీల్డ్ హైవే పనులు ప్రారంభమైనందున పనులకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా చూసుకోవాలని రైతులు ఏదైనా సమస్య ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో మండల రెవెన్యూ సిబ్బంది కాల్వపల్లి, గిద్దెముత్తారం రైతులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ-గణపురం

మండంలోని చెల్పూర్ గ్రామంలో శుక్రవారం కేటీఆర్ సేన నియోజకవర్గ అధ్యక్షుడు పిన్నింటి మణిదీప్ ఆధ్వర్యంలో 2025వసంవత్సర క్యాలెండర్‌ను భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో గడపాలన్నారు. నియోజక వర్గంలోని ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మధుసూదన్, రావు. మాజీ ఉప సర్పంచ్ రజియా, మాజీ ఎంపీటీసీ దాసరి రవి,సీనియర్ నాయకులు పిన్నింటి శ్రీనివాస్ రావు,రామదాసు రాజు, సాంబారెడ్డి, ప్రమీల, వైనాలా వెంకటేష్, దాసరి నగేష్, కరే ప్రవీణ్, దేవేందర్, శ్రీనివాస్, గుండె సుమన్ తదితరులు పాల్గొన్నారు.



అంబటిపల్లిలో పౌర హక్కుల దినోత్సవం

నవతెలంగాణ-మహదేవపూర్

మండలంలోని అంబట్‌పల్లి గ్రామంలో శుక్రవారంపౌర హక్కుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి తహసీల్దార్ పహ్లాద్‌రాథోడ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. షెడ్యూల్డ్ తెగలు, కులాలపై గ్రామంలో అంటరానితనంగాని, అస్పృశ్యతగాని, వివక్షత గాని ఉంటే వాటి గురించి చర్చించి అవ గాహన కల్పించారు. సర్వే నెంబర్ 167 సంబంధించి ఎప్పటి నుండో ఫారెస్ట్, రెవెన్యూ భూ సమస్య గురించి లేవనెత్తగా త్వరలోని ఫారెస్ట్, రెవెన్యూ జాయింట్ సర్వే చేసి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహశీల్దార్ కె.క్రిష్ణ గిర్దావర్ బి.జగన్, మోహన్‌రెడ్డి, ఎంపీఓ ప్రసాద్, ఫారెస్ట్ బిట్ ఆఫీసర్ ఎస్సీ, ఎస్టీ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.





క్యాలెండర్ ఆవిష్కరించిన మంత్రి

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం బ్యాంక్ వారి నూతన క్యాలెండర్‌ను మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు శుక్రవారంకాటారం మండలం ధనవాడలో అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మహదేవపూర్ పిఏసిఎస్ చైర్మన్ చల్లా తిరుపతిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోట రాజబాబు, మహదేవపూర్, కాటారం కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ,పిఏసిఎస్ డైరెక్టర్లు పాల్గొన్నారు



వాసవి కన్యకాపరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవం

నవతెలంగాణ-మహదేవపూర్

మండల కేంద్రంలో ఆర్యవైశ్య కులదేవత ఆరాధ్య దైవమైన శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి మాతా ఆత్మార్పణ దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ఆర్యవైశ్య యువజన సంఘం భవనంలో శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి మాతకు అర్చన పూజలు నిర్వహించారు. అమ్మవారి భక్తి పాటలు, లలిత సహస్రనామాలు, హనుమాన్ చాలీసా కార్యక్రమాలు నిర్వహించారు. పూజల అనంతరం భక్తులకు పూజారి శ్రీరామ్ మూర్తి శర్మ తీర్థ ప్రసాదాలు వితరణ చేసి భక్తులకు ఆశీర్వాదాన్ని అందజేశారు. ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు చిటికేసి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మహదేవపూర్ మాజీ జెడ్పిటిసి గుడాల అరుణ, సంఘ ఉపాధ్యక్షుడు నర్సిన కష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శి ముక్తి మనోజ్,కోశాధికారి ఇమ్మడి జగదీశ్వర్, సహాయ కార్యదర్శి ఆకుల రాందాస్, నాగభూషణం పాల్గొన్నారు.

బాధితుడికి ఎల్ఓసి చెక్ అందజేత

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

వం వశ వంం త్తా ర ం మండలంలోని పిపి స్తంభంపల్లి గ్రామానికి చెందిన పూజారి నరేష్ అనారోగ్యం బాధ పడుతూ నిమ్స్ ఆస్పత్రిలో వైద్యం చేయించుకుంటున్నాడు. వైద్య సాయం కోసం మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును కుటుంబ సభ్యులు సంప్రదించగా రూ.2లక్షల50వేల ఎల్‌ఓసిని మంజూరు చేయించారు. ఈ చెక్‌ను మంత్రి ఆస్పత్రి సహాయకులు శుక్రవారం బాధిత కుటుంబ సభ్యులకు హైదరాబాద్‌లోని క్యాంపు కార్యాలయంలో అందచేశారు.





నర్సరీ సందర్శించిన ఎంపీఓ

నవతెలంగాణ-మహదేవపూర్

మండలంలోని పెద్దంపేట గ్రామపంచాయతీ రికార్డ్స్, పాఠశాలను నర్సరీ, పల్లెప్రకతి వనాన్ని, సెగ్రిగేషన్ షెడ్‌ను, వైకుంఠదామాన్ని శుక్రవారం ఎంపీవో ప్రసాద్ శుక్రవారం తనిఖీ చేశారు.ఈ తనిఖీ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బల్ల సృజన్ ఉన్నారు.



విద్యార్థులకు బహుమతులు

నవతెలంగాణ-గణపురం

భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రీడోత్సవాల్లో జిల్లా స్థాయిలో మోడల్ పాఠశాల విద్యార్థులు బహుమతులు గెలుచుకున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ తిరుపతి తెలిపారు. కబడ్డీ, ఖోఖోలో ప్రథమ బహుమతి, వాలీబాల్‌లో ద్వితీయ బహుమతి సాధించినట్లు తెలిపారు. కబడ్డీలో జి.వంశి, ఖోఖోలో పి.శివ, వాలీబాల్ ఎల్.శివకుమార్ జిల్లా స్థాయిలో బహుమతులు సాధించినట్లు తెలిపారు. బహుమతులు పొందిన విద్యార్థులనుఉపాధ్యాయులు అభినందించారు.

గర్భిణులకు సామూహిక సీమంతాలు

నవతెలంగాణ-టేకుమట్ల

టేకుమట్ల సెక్టార్‌లో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సరోజన ఆధ్వ ర్యంలో శుక్రవారం సామూహిక సీమాంతాలు, అన్నప్రాసన కార్యక్ర మాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్ వైజర్ సరోజన మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు పోషకాహారాన్ని తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, గర్భిణులు తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికల నియమావళిని పగడ్బందీగా అమలు చేయాలి

జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ రాహుల్ శర్మ

నవతెలంగాణ-భూపాలపల్లి

ఎన్నికల నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికలకు నోటిఫికేషన్ ప్రకటించినందున ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పకడ్బందీగా అమలు చేయుటకు నోడల్ అధికారులను నియమిస్తూ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు షెడ్యూల్ విడుదల చేసిన నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చిందన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకారం వరంగల్-ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. జిల్లాలో తక్షణమే ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందని తెలిపారు. ఈ నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పకడ్బంధీగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు.



ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, నియమ నిబంధ నలు, చట్టాలపై నోడల్ అధికారులు సమగ్రమైన అవగా హన కలిగి ఉండాలని సూచించారు. ప్రభుత్వ కార్యా లయాల్లో రాజకీయ నాయకులకు సంబంధించిన ఫొటోలు, ప్రకటనలు, పోస్టర్లు, బ్యానర్లు తొలగించాలని, బస్టాండ్ వంటి ప్రాంతాల్లో ఉన్న హోర్డింగులు, బ్యానర్లు, స్టిక్కర్లు తొలగించాలని ఆదేశించారు. ప్రజలను ప్రభావితం చేసేలా గోడలపై ఉన్న రాతలను చెరిపి వేయాలని, దేశ, రాష్ట్ర, స్థానిక రాజకీయ నాయకులకు సంబంధించిన విగ్రహాలను కవర్ చేయాలని ఆదేశించారు. ప్రతి రోజు నివేది కలు అందచేయాలని స్పష్టం చేశారు.

బిసి యుద్ధభేరి సభను విజయవంతం చేయాలి

ఇంటెలెక్చువల్ ఫోరం నాయకులు సంపత్

నవతెలంగాణ-రేగొండ

బీసీ యుద్ధభేరి సభకు బీసీలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని ఇంటెలెక్చువల్ ఫోరం జిల్లా నాయకులు పెండెల సంపత్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఇందిరమ్మ విగ్రహం వద్ద హలో బిసి.. చలో వరంగల్ గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్‌లో జరిగే బీసీ యుద్ధభేరి సభకు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ముఖ్యఅతిథిగా వస్తున్నారని, ఈసభకు మండలంలోని బీసీలు సంఘటితంగా అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో బీసీ జాక్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాదండి దేవేందర్, బీసీ జాక్ ఉపాధ్యక్షులు చేపూరి ఓదెలు, ఓబిసి జిల్లా కార్యవర్గ సభ్యులు పాలిక వెంకటేశ్వర్లు, కోసరి శ్రీనివాస్, జంబుల రఘు తదితరులు పాల్గొన్నారు.



నర్సింగంఉపాధ్యక్షులు కుంట సదానందం, దుండి రమేష్, బొంతల శంకర్, ముద్రవేణి నితిన్, కుంట భూమయ్య కుంట సది, చిగురికి క్రాంతి కుమార్, గోస్కుల ప్రశాంత్, రాకేష్, రాజమల్లు, ఓదెలు, తిరుపతి, రాజేష్ పాల్గొన్నారు.

మల్హర్‌రావు : ఫిబ్రవరి 2వ తేదీ ఆదివారం ఆర్ట్స్ కళాశాలలోని ప్రొఫెసర్ జయశంకర్‌సార్ ప్రాంగణంలో నిర్వహించనున్న బిసి రాజకీయ యుద్ధబేరికి మండల ముదిరాజ్ బంధువులు తరలి రావాలని భూపాలపల్లి జిల్లా యూత్ ఉపాధ్యక్షులు ముద్రవేణి సురేష్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో చలో వరంగల్ బిసి గర్జనకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షులు అక్కినేని సమ్మయ్య ముదిరాజ్,ఆకుల

గణపురం : బీసీ రాజకీయ యుద్ధభేరికి తరలి రావాలని ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు ఆకుల సుభాష్ ముదిరాజ్ తెలిపారు. శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పిబ్రవరి 2 ఆర్ట్స్ కళాశాలలోని ప్రొపెసర్ జయశంకర్ ప్రాంగణంలో నిర్వహించనున్న బి సి రాజకీయ యుద్ధబెరికి జరిగే జిల్లా ముదిరాజ్ బంధువులు అందరూ తరలి రావాలని ఆకుల సుభాష్ ముదిరాజ్ కోరారు.

లక్ష డప్పులు వేల గొంతుల ప్రదర్శినను విజయవంతం చేయాలి

సీనిగేయ రచయిత మిట్టపల్లి సురేందర్

చలో హైదరాబాద్ గోడపత్రిక ఆవిష్కరణ

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ప్రతి ఒక్క మాదిగ జాతి బిడ్డ రానున్న ఫిబ్రవరి 7న ఎస్సి వర్గీకరణ కోసం జరిగే భారీ సాంస్కతిక భారీ ప్రదర్శకు పాల్గొని విజయవంతం చేయాలని సీనిగేయ రచయిత, నంది అవార్డుగ్రహీత మిట్టపల్లి సురేందర్ పిలుపునిచ్చారు. శుక్రవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కాకతీయ ప్రెస్‌క్లబ్‌లో ఎమ్మార్పీ ఎస్‌ఎ,మ్ఎస్పి జిల్లా ఇంచార్జీ అంబాల చంద్రమౌళి మాదిగ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మిట్టపెల్లి సురేందర్ మాట్లాడుతూ.. గత 30ఏండ్లుగా ఒక్కడే మంద కృష్ణ మాదిక వర్గీకరణ ఉద్యమం ప్రారంబించారని, ఎస్సివర్గీకరణ చివరి దశకు చేరిందని అన్నారు. ఈ నెల 7న హైదరాబాద్‌లో నిర్వహించే లక్షడప్పులు వేలగొంతుల భారీ ప్రదర్శన డప్పు చప్పుడు ప్రపంచ స్థాయికి వినిపించే విధంగా జరుగుతున్న సభకు జాతి బిడ్డలు లక్షలల్లో డప్పులతో తరలి రావాలన్నారు. ఎస్సీ ఎబిసిడి వర్గీకరణకు కులాలకు అతీతంగా మద్దతు తెలుపుతున్నారని, పండగ వాతావరణంలో ఫిబ్రవరి 7న ఇంట్లో ఉన్న వారంత తరలిరావాలని మిట్టపల్లి కోరారు.అనంతరం 7న జరిగే భారీ ప్రదర్శిన గోడ పత్రికను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో పుల్ల శ్రీనివాస్,ఎమ్మార్పీఎస్ నాయకులు నోముల శ్రీనివాస్, భూపాలపల్లి ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



అల్బెండజోల్ మాత్రలు తప్పని సరిగా వేయాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

నవతెలంగాణ-భూపాలపల్లి

నులి పురుగుల నివారణకు అల్బెండజోల్ మాత్రలు తప్పని సరిగా వేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ తెలిపారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో నేషనల్ డి వార్మింగ్ డే జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటి సన్నాహక సమావేశంలో జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ పాల్గొని అధికారులకు పలు సూచనలు చేశారు. ఫిబ్రవరి 10న తీసుకొని వారికి తిరిగి 17వ తేదీన అల్బెండజోల్ మాత్రలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 69,652 మంది పిల్లలు గుర్తించడం జరిగిందని జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో వైద్యాధికారి నుండి మొదలు కొని ఆశా సిబ్బంది వరకు డి వార్మింగ్‌డేలో భాగస్వాములు కావాలని ఆదేశించారు. చిన్నారులకు వైద్య సిబ్బంది పర్యవేక్షణ లో మాత్రమే మాత్రలు ఇవ్వాలని పేర్కొన్నారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయ లక్ష్మి, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ శ్రీదేవి, ఉమాదేవి, చైల్డ్ హెల్త్ ప్రోగ్రాం అధికారి డా ప్రమోద్ వివిధ శాఖల జిల్లా అధికారులు, డాక్టర్లు పాల్గొన్నారు.



లక్ష డప్పులు వేల గొంతుకలు సభను విజయవంతం చేయండి

నంది అవార్డు గ్రహీత ప్రజా కవి మిట్టపల్లి సురేందర్

కోటగుళ్లలో పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-గణపురం

లక్ష డప్పులు వేల గొంతుకలు సభను విజయవంతం చేయాలని నంది అవార్డు గ్రహీత ప్రజా కవి మిట్టపల్లి సురేందర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని కోట గుళ్లలో సభ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ చేస్తున్న ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ ఉద్యమం చివరి దశకు చేరిందని, సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ జరిగి తీరాల్సిందే అని ఫిబ్రవరి ఏడవ తేదీన హైదరాబాద్ మహానగరంలో లక్ష డప్పులు వేల గొంతుకలు అనే కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో యూనివర్సిటీ ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షులు గోల్కొండ బుచ్చన్న, అడువాల తిరుపతి పటేల్ డాక్టర్ పుల్లా శ్రీనివాస్, దూడపాక శంకర్ కర్ర రగోత్తంరెడ్డి దూడ పాక అఖిల్ పున్నం రమేష్ తదితరులు పాల్గొన్నారు.



కుష్టు వ్యాధిపై అవగాహన

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

అంబటిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పలిమెల మండలంలోని సర్వాయిపేట గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో శుక్రవారం జాతీయ కుష్టువ్యాధి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. 15రోజులు యధావిధిగా లెప్రసీ అవగాహన సదస్సులు నిర్వహించనున్నట్లు హెచ్‌ఈఓ సోనాజి పేర్కొన్నారు. ఎవరికైనా శరీరంపై స్పర్శ లేని అనుమానిత మచ్చలు ఉంటే సమీపంలోని వైద్య సిబ్బందికి కానీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి కానీ పంపించి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు మాషుక్ అలీ, హెల్త్‌అసిస్టెంట్ సత్యనారాయణ, ల్యాబ్ టెక్నీషియన్ చంద్రమోహన్, ఆశా కార్యకర్త పాల్గొన్నారు.





ఐదేళ్లలో ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొన్నా..

కాలనీవాసుల ప్రోత్సాహంతో అన్ని రంగాల అభివృద్ధికి కషి చేశా

తాజా మాజీ కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్

ఘనంగా ఆత్మీయ వీడ్కోలు సన్మాన కార్యక్రమం

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

కాలనీవాసుల సహకారంతో అన్ని రంగాలలో అభివద్ధి చేశానని 16వ వార్డు మాజీ కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్ తెలిపారు.శుక్రవారం 16వ వార్డు కౌన్సిలర్‌గా ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కాలనీవాసులు ఆత్మీయ వీడుకోలు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ 16వ వార్డు ప్రజలు తనపై నమ్మకంతో కౌన్సిలర్‌గా భారీ మెజార్టీని కట్టబెట్టి అవకాశం కల్పించారని, సర్వ శక్తులను ఒడ్డి కాలనీ అభివృద్ధికి నిరంతరం పనిచేశానని తెలిపారు.కాలనీలో ప్రధానంగా మౌలిక సదుపాయాలైన సిసి రోడ్లు, సైడ్ డ్రైనేజీల నిర్మాణం, తాగునీటి సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించి అన్ని సౌకర్యాలు కల్పించానని తెలిపారు. గత బీఆర్ఎస్ పాలనలో కాలనీని అభివృద్ధి చేయొద్దనే ఉద్దేశంతో అనేక రకాలుగా ఇబ్బందులు పెట్టి అభివృద్ధిని అడ్డుకున్నారని, అయినప్పటికీ కాలనీవాసులందరి సహకారంతో వారిపై వీరోచితమైన పోరాటం చేసి అధికార పార్టీ వార్డుల కంటే ప్రతిపక్షంలో ఉన్న వార్డు అభివృద్ధి పథంలో ముందు వరుసలో ఉండేలా చూసానని పేర్కొన్నారు.

జై విశ్వకర్మ మండల అధ్యక్షుడిగా భగవతాచారి

నవతెలంగాణ-చిట్యాల

జై విశ్వకర్మ చిట్యాల మండల అధ్యక్షులుగా జడల్‌పేట గ్రామానికి చెందిన భాగవతాచారిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్ష్యులు ఆకునూరి సతీష్ చారి, ఉప అధ్యక్ష్యులు వీణవంక శ్రీనివాస్ చారీ, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రంగారపు రంగాచారీలు తెలిపారు. మండల అధ్యక్షునిగా మొగులోజు భగవతచారి, ఉపాధ్యక్షునిగా పోలోగు సతీష్‌చారి, ప్రధాన కార్యదర్శిగా తిరుమల రాజమౌలిచారి, కార్యదర్శిగా కల్వచర్ల కృష్ణమూర్తి, సహా కార్యదర్శిగా ములుకోజు రమేష్‌చారి, వర్కింగ్ ప్రెసిడెంట్ పోతుగంటి చంద్రమౌలిచారి, సలహా దారులుగా మొగులోజు అశోకచారి, ఇంద్రాల రమేష్‌చారి, మాటూరి రమేష్‌చారీని ఎన్నుకున్నట్లు తెలిపారు.



కుంటలో మునిగి వ్యక్తి మృతి

నవతెలంగాణ-మహదేవపూర్

పూల కోసం కుంటలో మునిగి ఓ వృద్ధుడు మృతి చెందిన ఘటన శుక్రవారం కాళేశ్వరంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మంచిర్యాల జిల్లా చెన్నూరుకు చెందిన మద్ద సమ్మయ్య(55) కాలేశ్వరం గుడి వద్ద ఉంటూ చెరువులోని పూలు తీసుకొని గుడి వద్ద అమ్ముకుంటూ జీవనం గడుపుతుండేవాడు. ఈ క్రమంలో కాలేశ్వరంలోని మంగలికుంటలో పూలు కోసేందుకు వెళ్లి ప్రమాదవశాత్తు కుంటలో మునిగి మృతి చెందాడు. ఈ విషయాన్ని గ్రామస్తులు మృతుడి భార్యకు తెలపడంతో ఆమె గుర్తించి పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



గైర్హాజరైన అధికారులపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-మహదేవపూర్

మండలంలోనిఅంబటిపల్లిలో శుక్రవారం సివిల్ రైట్స్‌డే నిర్వహించగా ఆ సమావేశానికి హాజరు కాని అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం మండల శాఖ ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు విన్నవించుకున్నారు. క్యాక్రమంలో ఆ సంఘం రాష్ట్ర ఆర్గనైజషనింగ్ సెక్రటరీ లింగాల రామయ్య, మండల అధ్యక్షులు మేరుగు లక్ష్మణ్, దళిత సంఘం నాయకులు దీకొండ మల్లేష్ పాల్గొన్నారు.

చల్లగరిగ బిఆర్ఎస్ గ్రామ కమిటీ

నవతెలంగాణ-చిట్యాల

మండలంలోని చల్లగరిగ బిఆర్ఎస్ గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు అల్లం రవీందర్ తెలిపారు. శుక్రవారం మండలంలోని చల్లగా గ్రామంలో టీఆర్ఎస్ నాయకులు మాజీ జెడ్పిటిసి గొర్రె సాగర్ పి ఎస్ ఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం తెలిపారు. అధ్యక్షులుగా దావు తిరుపతిరెడ్డి, ఉపాధ్యక్షులు: రావుల శ్రీనివాస్ సిరిపెల్లి సరన్న, ప్రధాన కార్యదర్శి: రావుల సురేష్, కొల్లూరి మొగిలి, కార్యదర్శి : అరెల్లి కుమారస్వామి జంగా లక్ష్మణ్ అల్లే స్వామి మ్యదరి రాజు నోముల వేణు, కోశాధికారి : పోలపల్లి సుధాకర్, కార్యవర్గ సభ్యులు. కర్రెసతీష్వర్ రెడ్డి బొనగని సదయ్య నోముల రాజయ్య దుడపాక సారాయ బి సిసెల్ కమిటీ అధ్యక్షులు : శ్రీ ప శ్రీనివాస్, ఉపాధ్యక్షులు . కొత్త శీను తోట రవి చర్లపల్లి సాంబయ్య పినగాని విఠల్, ప్రధాన కార్యదర్శి : రావుల మధుకర్. జంగ రామన్న, సభ్యులు. బేగడరాజమల్లు బుర్ర రాజు కన్నెవెన మల్లయ్య ఎస్టి సెల్ కేతిరి రాజమౌళి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దావు వినోద వీర రెడ్డి కర్రే అశోక్ రెడ్డిజిల్లా కబడ్డీఅసోసియేషన్ ప్రెసిడెంట్ఎండి రబ్బాని నాయకులు పిట్ట సురేష్ మండల ప్రధాన కార్యదర్శి ఏరుకొండరాజేందర్ గౌడ్ మడికొండ రవీందర్రావుయూత్ మాజీ సర్పంచ్ నాగరాజు ఇంచర్ల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

కెటిపిపిలో లక్ష డప్పులు వెయ్యి గొంతులు పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-గణపురం

మండలంలోని కాకతీయ థర్మల్ విద్యుత్ కేంద్రంలో శుక్రవారం రాత్రి కెటిపిపి ప్రధాన ముఖద్వారం అంబేద్కర్ విగ్రహం వద్ద మాదిగ ఉద్యోగుల అధ్వర్యంలో లక్ష డప్పులు వెయ్యి గొంతులు పోస్టర్ ను కవి సిని గేయ రచయిత గాయకులు మిట్టపల్లి సురేందర్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కెటిపిపి మాదిగ ఉద్యోగులు సీనియర్ కెమిస్ట్ మోతె తిరుపతి, సీనియర్ అకౌంట్ ఆఫీసర్ శ్యామలరావు, కార్మికులు బొమ్మకంటి రాజేందర్, చిలువేరు మల్లయ్య, బీరెల్లి రాజు, కొడెపాక రత్నాకర్, మేకల నర్సయ్య, నాగేంద్రం, తిరుపతి, పైడి, తదితరులు పాల్గొన్నారు.

ద్యుత్ షాక్ తో పాడి ఆవు మృతి

నవతెలంగాణ-గణపురం

మండలంలోని లక్ష్మారెడ్డిపల్లి గ్రామంలో విద్యుత్ షాక్‌తో శుక్రవారం సూడి ఆవు మృతి చెందింది. రైతు మొగిలి సమ్మయ్యకు చెందిన సూడి ఆవు మేసుకుంటూ వెళ్లి విద్యుత్ షాక్ గురై మృతి చెందినట్లు బాధితుడు తెలిపాడు. ఆవు కొద్దిరోజుల్లో దూడనిస్తుందని ఎంతో అపురూపంగా చుసుకుంటున్నాట్లు తెలిపారు. ఆవు విలువ 80 వేల రూపాయలు ఉంటుందన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ
శనివారం | ఫిబ్రవరి 01, 2025 | www.navatelangana.com

నేటి కేంద్ర బడ్జెట్‌లో పాలకుర్తికి రైలు కూత ప్రస్తావన వచ్చేనా

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్



కాంగ్రెస్ ప్రభుత్వం హయాము లో 2016 మార్చి 14 న పార్లమెంట్ లో అప్పటి రాజ్యసభ సభ్యుడు రాపోలు ఆనంద భాస్కర్ స్టేషన్‌ఘన్‌పూర్ నుండి పాలకుర్తి, కొడకండ్ల, మిర్యాల గూడ వరకు 200 కిలోమీటర్ల రైల్వేలైన్ వేయాలని రైల్ మార్గం ప్రాధాన్యత ప్రాముఖ్యతను ప్రతిపాదించారు. అదే సందర్భం లో కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని కూడా కోరారు. ఈ రైల్వేలైన్ సర్వేను కొంతవరకు చేసిమధ్యనే ఆపివేశారని అధికారులు చెబుతున్నారు. నాటినుండి నేటి వరకు మా ప్రాంతానికి రైల్వే లైన్ ఎప్పుడు వస్తుందో, రైలు కూత ఎప్పుడు వింటామా అని రైల్వే లైన్ ప్రతిపాదిత గ్రామాలకు సంబంధించిన ప్రజలు ఎదురుచూస్తున్నారు.

శనివారం నాడు పార్లమెంట్ లో కేంద్ర లోని బి జె పి ప్రభుత్వం ప్రవేశపెట్టే బడ్జెట్ లో నైనా పాలకుర్తి కి రైల్వే లైన్ మంజూరి వార్త వినిపిస్తుందా అని ఆశగా ఎదురు చూస్తున్నారు.

శ్రీ కోదండ రామాలయ నిర్మాణానికి భూమి పూజ

నవతెలంగాణ-ఎల్కతుర్తి



మండలంలోని సూరారం గ్రామంలో నూతనంగా నిర్మించ నున్న శ్రీ కోదండ రామాలయ నిర్మా ణానికి శ్రీశ్రీ త్రిదండి దేవనాథ రామానుజజీయర్‌స్వామి, శుక్రవా రం భూమిపూజ, శంకుస్థాపన చేశా రు. తంగెడ ఫౌండేషన్, గ్రామస్తుల సహాయంతో, నిర్మించనున్న ఈ ఆలయాన్ని త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్స్వామి మంగళాశాసనములతో నిర్మిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. డాక్టర్ ప్రేమానందరావు కక్షితో తంగెడ నారాయణరావు, పీతాంబరరావు, సుదర్శన్ రావు, రాంరావు, మోహన్రావు, దయానందరావు, వేణుగోపాల్రావులు ఆలయం నిర్మాణానికి భూమిని విరాళంగా ఇచ్చారు.

టీఎంఆర్‌పీఎస్ మండల అధ్యక్షులుగా బొంకూరి క్రాంతి

నవతెలంగాణ-ఎల్కతుర్తి

తెలంగాణ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడుగా మండలంలోని చింతలపల్లికి చెంది న బొంకూరి క్రాంతి మాదిగను హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఎడ్ల సమ్మయ్య మాదిగ నియమించారు. ఈ సందర్భంగా బొంకూరి క్రాంతికుమార్ మాదిగ మాట్లాడుతూ నాపై నమ్మకంతో కీలకమైన మండల బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర జిల్లా నాయకులకు కృ తజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజసాహెబ్, ఎడ్ల ఉపేందర్ మాదిగ, చిలుముల వినోద్, మైసశ్రీకాంత్, అలగొండ బాలు, మైసా ప్రశాంత్, చిలుముల ప్రమోద్, చిలుముల నరేష్, బొంకూరి శ్రీనివాస్, బొంకూరి ప్రభాకర్, చిలుముల అరుణ్ పాల్గొన్నారు.

విజ్ఞానవిహార యాత్రకు తరలివెళ్లిన విద్యార్థులు

నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే బాలుర గురుకుల పాఠశాల విద్యార్థులు శుక్రవారం రా మప్ప, అన్నవరం పర్యాటక ప్రాంతా లకు విజ్ఞాన విహార యాత్రకు తర లివెళ్లారు. ఈ సందన్భంగా ఉపా ధ్యాయులు విద్యార్థులకు రామప్ప శి ల్పాల చారిత్రాత్మక కట్టడాల గురించి వివరిస్తూ చారిత్రాత్మక విజ్ఞానంపై అవగాహన క ల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రేవంతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే రేవూరి

నవతెలంగాణ-నడికూడ



మండలంలోని కౌకొండ గ్రామానికి చెందిన ముక్కెర శ్రీనివా స్ విమల దంపతుల కూతురు కీర్తన అఖిల్ వివాహ మహోత్సవం లో పాల్గొని నూతన వధూవరులను పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రె డ్డి ఆశీర్వదించారు. ఎమ్మెల్యే వెంట ఏఎంసీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, పర్నెం మల్లారెడ్డి, గోల్కొండ సదానందం, మేకల చిరంజీవి, ముక్కెర సురేష్, పేరువాల భాస్కరరావు, లింగన్న, ధర్మల సదానందం, మేకల రఘుపతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పులకుర్తి ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ

నవతెలంగాణ-దామెర

ఫిబ్రవరి 7న జరగబోయే మాదిగల ప్రధాన కార్యదర్శిగా ఈదునూరు సేవా మాదిగమహాసంగ్రామ లక్ష డప్పులు వెయ్యి గొంతులు సభను విజయవంతం చేయడానికి మందకష్ణ మాదిగ కమిటీలను సారము గ్రామ కమిటీలను నిర్మించుచున్న సందర్భంగా దామర మండల అధ్యక్షుడు రవికుమార్ మాదిగ అధ్యక్షతన పులుకుర్తి గ్రామంలో ఎమ్మార్పీఎస్ నూతన కమిటీని నియమించారు. పులుకుర్తి గ్రామ ఎమ్మార్పీఎస్ అధ్యక్షు డు పరిమళ పాల్ మాదిగ, ఉపాధ్యక్షు డు ఈదునూరి శేవాగ్ మాదిగ, కమిటీ సభ్యులుగా గోవిందు సునీల్, మైపాల్ మాదిగ విజయ్ మాదిగ, యుగంధర్ మాదిగ, ఈ కార్యక్రమంలో అభి, వికాస్, విశాల్ తదితరులు పాల్గొన్నారు.

శిక్షణ నిలయంలో ప్రవేశాలకు దరఖాస్తులు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

సన్మార్గం సత్ ప్రవర్తన శిక్షణ నిలయంలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సన్మార్గంసత్ ప్రవర్తనశిక్షణ ప్రధాన పర్యవేక్షకులు కుసుమ శ్రీనివాస్ కొలన్ పాక సుమన్ శాస్త్రిలు తెలిపారు. జనవరి 31 నుండి ఏప్రిల్ నెల వరకు అడ్మిషన్ కొనసాగుతుందన్నారు. శిక్షణ వేదిక ప్రోగ్రెస్ హై స్కూల్ దగ్గర, ఇందిరా నగర్ రోడ్, యాదవ నగర్ హనుమకొండ లో నిర్వహిస్తామని వారు మీడియా పరంగా తెలిపారు. వివరాలకు 9849267993, 9908443451 నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

ఐక్య ఉద్యమాలతోనే రాష్ట్రంలో రాజ్యాధికారం సుసాధ్యం



నవతెలంగాణ-నయీంనగర్

తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధనతో పాటు కామారెడ్డి డిక్లరేషన్ అమలు డిమాండ్ చేస్తూ గత 13 రోజులుగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో కొనసాగుతున్న బిసి ఆజాది సైకిల్ యాత్రకు వివిధ బిసి సంఘాల నాయకులు సంఘీభావం తెలిపారు. జనవరి 19 న జనగామ జిల్లా ఖిలాషపూర్ లో ప్రారంభమైన బి.సి సైకిల్ యాత్ర శు క్రవారం హనుమకొండ జిల్లా కేంద్రం అంబేద్కర్ సెంటర్ కు చేరుకున్న సందర్భంగా బి.సి ఇంటలెక్చువల్ ఫోరం ఉమ్మడి వరంగల్ జిల్లా చీఫ్ కోఆర్డినేటర్ డాక్టర్ కొంగ వీరస్వామి, ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్ లు సంఘీభావం తెలిపి మాట్లాడారు. బిసి ఉద్యమకారులు బత్తుల సిద్దేశ్వర్లు, చాపర్తి కుమార్ ల బందం చేస్తున్న సైకిల్ యాత్ర చాలా గొప్పదని, చట్టసభల్లో బి.సి రిజర్వేషన్ల కోసం గత పార్లమెంటు ఎన్నికల ముందు 400 కిలోమీటర్ల పాదయాత్ర చేసిన వీరు స్థానిక సంస్థల్లో బిసి లకు 42 శాతం రిజర్వేషన్లు కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసినారని, బిసి ఉద్యమానికి ఊపిరిలాగ నిలుస్తున్న నాయకులకు మనం మద్దతుగా నిలవాల్సిన బాధ్యత వుందని అన్నారు. ఫిబ్రవరి 2 న జరుగు బి.సి రాజకీయ యుద్ధ భేరిలో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. బిసి ఇంటలెక్చువల్ ఫోరం రాష్ట్ర సహాయ కార్యదర్శి డాక్టర్ కూరపాటి రమేష్ మాట్లాడుతూ సబ్బండ వర్గాల ఐక్యంగా ముందుకు సాగితే మన వాటా మనం సాధించవచ్చని అన్నారు.

ఈ కార్యక్రమంలో కర్పూరి ఠాకూర్ ఫౌండేషన్ నాయకులు గొల్లపల్లి వీరస్వామి, పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు డాక్టర్ చంద మల్లయ్య, వివిధ సంఘాల నాయకులు సిలువేరు శంకర్, దిడ్డి ధనలక్ష్మి, తాటికొండ సద్గుణ, కొంగ నరహరి, నవ్య, సతీష్, శోభారాణి గౌడ్, కష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌ఓసీ, ఇంటిపత్రాలు ఇవ్వలేదంటే చావే శరణ్యం

శ్రీరామ్ చిట్స్ ఫైనాన్స్ బాధితుడు

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

కాజీపేట బ్రాంచి శ్రీరామ్ చిట్స్ ఫైనాన్స్ ద్వారా తాను లోన్ పొందానని, బకాయి పూర్తిగా చెల్లించి, 6నెలలు గడుస్తున్నా, ఇప్పటికీ ఎన్ఓసీ, ఇంటి పత్రాలు ఇవ్వడంలో జాప్యం చేస్తు, ఇబ్బందులకు గురి చేస్తున్నారని స్టేషన్ ఘనపూర్ కు చెందిన బాధితుడు గోనెల రాజు ఆరోపించారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మాట్లాడుతూ తన అవసరాల నిమిత్తం రూ. 13లక్షలు శ్రీరాం చిట్స్ ఫైనాన్స్ ద్వారా తనకున్న యాక్సిస్ బ్యాంకు ఖాతా నుంచి డిసెంబర్ 2021లో లోన్ డబ్బులు పొందానని తెలిపారు. ప్రతీ నెలా ఈఎంఐ చెల్లించేలా 60నెలలు కాలపరిమితిలో చెల్లించేలా నిర్ణయించుకున్నట్లు చెప్పారు. 32నెలలు సకాలంలో చెల్లిస్తూ వచ్చానని, తదుపరి మిగిలిన మొత్తం లోన్ డబ్బులు చెల్లిస్తానని, ఒకేసారి రూ. 10లక్షలు చెల్లిస్తే ముగుస్తుందనిఅపుడున్న మేనేజర్ తెలపడంతో ఫైనాన్స్ కంపెనీ ఖాతా పేరిట చెక్కు, నగదు ఇచ్చినట్లు తెలిపారు. ఈ క్రమంలో ఎన్ఓసీ కావాలని ఫైనాన్స్ అధికారులను సంప్రదించగా సదరు మేనేజర్ ప్రస్తుతం పనిచేయడం లేదని, తొలగించామని బ్రాంచ్ అధికారులు చెప్పగా ఆందోళనతో వెంటనే పోలీసు ఉన్నతాధికారులను సంప్రదించే సరికి, జనగామ, ఖాజీపేట బ్రాంచిల అధికారులు వచ్చి సదరు మేనేజర్ తో కలిసి, ఒప్పంద పత్రం రాసిచ్చి నచ్చజెప్పడంతో సమస్య పరిష్కారం అయిందని అనుకున్నానని, తరువాత మళ్లీ ఫైనాన్స్ వారే మాకు ఆడబ్బులతో ఎలాంటి సంబంధం లేదని, డబ్బులు చెల్లించాలని ఇప్పటికే రూ. 40వేల పైగా జరిమానా పడిందని ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వెలిబుచ్చారు. ఇప్పటికైనా ఫైనాన్స్ అప్పు నుంచి విముక్తి కలిగించి, మేనేజర్ పై చర్యలు తీసుకుని తన ఇంటి పత్రాలు, ఎన్ఓసీ ఇవ్వాలని లేదంటే చావే శరణ్యమని కన్నీరుమున్నీరుగా విలపించాడు.

కురుమ సంఘం ఉపాధ్యక్షుడిగా బండారి అశోక్

నవతెలంగాణ-బచ్చన్నపేట

యూవజన కురుమ సంఘం ఉపాధ్యక్షుడిగా బండారి అశోక్ కురుమ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం మండల కేంద్రంలో శ్రీ బీరప్ప దేవాలయంలో ఏర్పాటు చేసిన మండల అధ్యక్షుడు జూకంటి కిష్టయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో బచ్చన్నపేట మండల యూవజన కురుమ సంఘం కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన అధ్యక్షుడు మధుసూదన్, రాష్ట్ర యువజన ప్రధానకార్యదర్శి చౌదరిపల్లి రవి కుమార్, అలేటి రాజు, జయ మల్లేశం, రాగాల సారయ్య, గుల్లని మధు, బేజాడి సిద్దులు, తుప్పతి చంద్రయ్య, జంగిటి సిద్దులు, ఎనుగుల కనకయ్య, ఎంటె శ్రీనివాస్, కరికె కరుణాకర్, పరిదే సత్తయ్య, మల్ల సిద్దులు, మంత్రి కరుణాకర్, గుత్తి సిద్దులు, కర్రె మల్లేశం, మల్ల అనిల్, గున్నాల సందీప్ తదితరులు పాల్గొన్నారు.

బీసీల సభను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-జఫర్‌గడ్

తీన్మార్ మల్లన్న గారి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బీసీలు అన్ని రంగాల్లో అభివద్ధి చెందాలనే లక్ష్యంగా నిర్వహిస్తున్న బిసి రాజకీయ యుద్ధభేరి సభను విజయవంతం చేయాలని తెలంగాణ బీసీ గ్రాడ్యుయేట్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు మేడారపు సుధాకర్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రం లో బీసీ రాజకీయ యుద్ధభేరి సభ గోడ పత్రికను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈనెల 2న మధ్యాహ్నం 2 గంటలకు వరంగల్ ఆర్ట్స్ కాలేజీ మైదానంలో నిర్వహించనున్న బిసి రాజకీయ యుద్ధభేరి సభను విజయవంతం చేయడానికి మండల ప్రజలకు, మేధావులకు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు తాళ్లపల్లి నరేష్ గౌడ్, తాళ్ల పెల్లి సుభాష్ గౌడ్, పట్టపురివిజయ్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్ , మాచర్ల రమేష్ గౌడ్, అంజయ్య, యాదగిరి, బైరి అనిల్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

గాలికుంటు వ్యాధి నివారణకు వైద్య శిబిరాలు

నవతెలంగాణ-పాలకుర్తి

పశువులకు సోకే గాలికుంటు వ్యాధి నివారణకు గ్రామాల్లో ఉచిత పశు వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తున్నామని మండల పశువైద్యాధికారి దేవి రెడ్డి అశోక్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని దర్దేపల్లెల పశు గణాభివద్ధి సంస్థ, పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. పశు వైద్య శిబిరంలో జె వి.ఓ. శివప్రసాద్, గోపాలమిత్ర సూపర్వైజర్ ఎంపటి రాజేశ్వర్ రావు, గోపాల మిత్రలు చిక్కుడు సమ్మయ్య, రాగిరి సమ్మయ్య, మధుమోహన్, గ్రామ పాడి రైతులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ అమలుకు ఉద్యమించాలి

ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్ మాదిగ

నవతెలంగాణ-లింగాలఘణపురం


ఎస్సీ వర్గీకరణ అమలు కోసం మండే మాదిగల గుండె చప్పుడును వినిపించేందుకు రాజధాని గడ్డ మీద రణభేరిని మోగించేందుకు చేసే వేల గొంతులు-లక్ష డప్పుల మాదిగల సంస్కతిక మహా ప్రదర్శన విజయవం తానికి నేడు జనగామలో నిర్వహించే సన్నాహకంగా డప్పుల ప్రదర్శన ర్యాలీని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్ మాదిగ పిలుపునిచ్చారు. ఈ ర్యాలీకి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకష్ణ మాదిగ హాజరవుతున్నారని జిల్లా వ్యాప్తంగా ఉన్న మాదిగ, మాదిగ ఉపకులాల ప్రజలు సంకకు డప్పు వేసుకొని తరలిరావాలన్నారు.

ఈ సమావేశంలో దండోరా కళా మండలి అధ్యక్షులు గజావెల్లి ప్రతాప్ చందు, బొట్ల మహేష్ మాదిగ, గంధమల్ల ఉదయ్ కిరణ్ మాదిగ, వెంకటస్వామి, శ్రీనివాస్, రాజేష్, అశోక్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

సైన్స్ తోనే సమగ్ర అభివృద్ధి

ఎంఈవో రత్నమాల

నవతెలంగాణ-నెక్కొండ



సైన్స్ తోనే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని నెక్కొండ ఎంఈవో రత్నమాల అన్నారు. నెక్కొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మండల స్థాయి ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్ ను ప్రారంభించి మాట్లాడారు. పాఠశాల స్థాయి నుండి సైన్స్ సబ్జెక్టు అభ్యసించడం కష్టమనే భావనను విడనాడి సైన్స్ పట్ల అభిరుచిని పెంచుకోవాలన్నారు. నెక్కొండ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు రంగారావు మాట్లాడుతూ విద్యార్థులలో సృజనాత్మక శక్తులను, శాస్త్రీయ వైఖరులను వెలికితీసేందుకు టాలెంట్ టెస్టులు ఎంతగానో దోహదం చేస్తాయన్నారు. టాలెంట్ టెస్ట్ మండల ఇన్‌ఛార్జులు సురేందర్‌రెడ్డి, బెజుగం సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన టాలెంట్ టెస్టులు మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. మండల స్థాయి విజేతలను ప్రకటించారు. మండల స్థాయిలో ప్రతిభ చాటి జిల్లా స్థాయికి ముగ్గురు విద్యార్థులు ఎంపికైనట్లు ప్రకటించారు. నెక్కొండ టీజీ ఆర్ఎస్‌కు చెందిన విద్యార్థులు తంగెళ్లపల్లి సిరి చందన, బొండి లక్ష్మీ ప్రసన్న, అప్పలరావుపేట హైస్కూల్ విద్యార్థి మండ అశ్విత మండల స్థాయిలో టాపర్లుగా నిలిచి జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొనున్నారు. విజేతలకు ప్రధానోపాధ్యాయులు రంగారావు బహుమతులు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో గైడ్ టీచర్లు బూరుగుపల్లి శ్రవణ్ కుమార్, విజయభాస్కర్, పూర్ణిమ సరిత, లక్ష్మి, రమేష్, వినయ్‌కుమార్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదాల పట్ల జాగ్రత్తలు ముఖ్యం

ఏసీపీ కిరణ్‌కుమార్

నవతెలంగాణ-నెక్కొండ



ప్రయాణ సమయంలో రోడ్డు రవాణా నియమాలను పాటిస్తూ ప్రమాదాలపట్ల జాగ్రత్తగా వహించడం అత్యంత ముఖ్యమని నర్సంపేట ఏసీపీ కిరణ్‌కుమార్ అన్నారు. పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా నెక్కొండ లోని పరమేశ్వర గార్డెన్స్‌లో నెక్కొండ ఆటో, జీపు డ్రైవర్స్, స్కూల్ బస్సు డ్రైవర్స్‌తో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల బారిన పడితే తన కుటుంబం అనాధగా రోడ్డున పడుతారని, రోడ్డు రవాణాలో ప్రధానంగా రోడ్డు ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ వాహనాలను నడిపించాలన్నారు. రోడ్డు ప్రమాదాల బారిన పడుతున్న ముఖ్యమైన వాటిల్లో మద్యం సేవించి, సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాలను నడిపిన సంఘటనలే ప్రధానంగా ప్రమాదాలకు కారణమన్నారు. ఈసదస్సులో నెక్కొండ సీఐ శ్రీనివాస్, ఎస్సై మహేందర్, ఎంవీఐ శోభన్‌కుమార్, ఆర్టీఏ సబ్ ఇన్స్‌పెక్టర్‌లు పాల్గొని పలు సూచనలు, సలహాలు ఇచ్చారు.

బీసీ యుద్ధభేరి సభకు ప్రముఖులకు ఆహ్వానం

నవతెలంగాణ-వరంగల్

ఫిబ్రవరి 2, 2025 మధ్యాహ్నం 2 గంటలకు హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ గ్రౌండ్స్ లో నిర్వహించనున్న బీసీల రాజకీయ యుద్ధ భేరి సభను విజయవంతం చేయడానికి, ఆహ్వాన కమిటీ సభ్యులు మండల పరశురాములు, ధర్మపురి రాజగోవిందు ప్రముఖ రాజకీయ నాయకులకు ఆహ్వాన పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ శాసన మండలి ఉపసభాపతి డాక్టర్ బండా ప్రకాశ్, మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య, జోగు రామన్న, తెలంగాణ శాసన మండ ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి, తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్, మాజీ ఎమ్మెల్యే ఎస్.రాజలింగం, మాజీ మున్సి పాలిటీ చైర్మన్ జంగాం రాములు, ఎమ్మెల్సీ ఎల్.రమణ, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్, గెల్లు శ్రీనివాస్‌యాదవ్, మాజీ రాజ్యసభ సభ్యుడు రాపోలు ఆనంద్ భాస్కర్‌లను వ్యక్తిగతంగా కలిసి సభకు ఆహ్వానించారు.

మంద కృష్ణ చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-పర్వతగిరి

ఎమ్మార్పీఎస్ ఉద్యమాలు కేవలం ఒక్క మాదిగ జాతికే కాదని, ఉద్యమ ఫలితాలను తెలుగు రాష్ట్రాలలో సబ్బండ జాతులు అనుభవిస్తున్నాయని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ వరంగల్ జిల్లా అధికార ప్రతినిధి మాసాని గోపాల్ అన్నారు. మండలంలోని ఏనుగల్లు లో శుక్రవారం పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మాసాని రమేష్, మాసాని యాకూబ్, మాసాని రవీందర్, మాసాని భిక్షపతి, మాసాని సుధాకర్‌రెడ్డి, దయాకర్‌రెడ్డి, బీసీ నాయకులు మాజీ సర్పంచ్ అక్కల సాంబయ్య, నల్లపు దేవేందర్, పెండ్లి చంద్రయ్య, గూడ నరేందర్, విశ్వబ్రాహ్మణ అరిగెల రామకృష్ణ, మాసాని కరుణాకర్, మాసాని సునీల్, అంబేద్కర్ సంఘ ఉపాధ్యక్షులు ఇమ్మడి సుధాకర్, జన్ను సత్యానందం, సిర్ర మహేందర్, మాసాని పవన్, గజ్జల స్వామి, ఎర్రోళ్ల పాల్ తదితరులు పాల్గొన్నారు.

2న ఉచిత మెగా వైద్య శిబిరం

నవతెలంగాణ-కాశిబుగ్గ

ఖిలా వరంగల్ మండలం నక్కలపల్లిలో ఫిబ్రవరి 2న ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ అజిత్ మొహమ్మద్ శుక్రవారం తెలిపారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈఉచిత వైద్య శిబిరంలో అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈఅవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

మాజీ ఎంపీపీ కుటుంబానికి నాగుర్ల పరామర్శ

నవతెలంగాణ-సంగెం



మాజీ ఎంపీపీ కందగట్ల నరహరి కళావతి తల్లి కందగట్ల లక్ష్మి గురువారం మృతి చెందారు. కుటుంబ సభ్యులైన వెంకటేశ్వర్లు, నరహరి, సంపత్‌లను రాష్ట్ర మాజీ రైతు విమోచన సంఘం అధ్యక్షులు నాగుర్ల వెంకటేశ్వరరావు శుక్రవారం పరామర్శించి, బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర రైతు సంఘం నాయకులు మోర్తాల చందర్‌రావు, జండా రాజేష్, రాష్ట్ర ఆరె సంఘం నాయకులు నరసింగరావు, తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

మృతుని కుటుంబానికి నాయకుల పరామర్శ..

నవతెలంగాణ-ఖానాపురం



మండలంలోని మనుబోతుల గడ్డ గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జన్ను భిక్షం శుక్రవారం మరణించగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. నివాళులర్పించిన వారిలో మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్‌రావు, మాజీ మార్కెట్ చైర్మన్ బత్తిని శ్రీనివాస్, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి వెంకట రామ నరసయ్య కుంచారపు వెంకటరెడ్డి, ఎస్‌కే.మస్తాన్, వల్లెపు శ్రీనివాస్, నాయకులు ఉన్నారు.

విద్యార్థులకు అల్పాహారం పంపిణీ

నవతెలంగాణ- తొర్రూర్‌రూరల్



మండలంలోని మాటేడు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పదో తరగతి పిల్లలకు అల్పాహారం అందించే కార్యక్రమాన్ని తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, దంతాలపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుగులోత్ భట్టు నాయక్‌లు శుక్రవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు అల్పాహారం అందించే కార్యక్రమాన్ని లయన్స్ క్లబ్ చేపట్టడం హర్షణీయమన్నారు. ఈకార్యక్రమాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నాయి బ్రాహ్మణుల సంక్షేమాన్ని విస్మరించిన ప్రభుత్వం

- నోపా జిల్లా ఉపాధ్యక్షులు జంపాల వెంకన్న

నవతెలంగాణ-గార్ల:



కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 13 నెలలు దాటినప్పటికి ఇప్పటి వరకు నాయి బ్రాహ్మణుల సంక్షేమానికి ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయకుండానే ప్రజా పాలన ప్రభుత్వమని కాంగ్రెస్ పార్టీ ఊదరగొడుతుందని నోపా (నాయీ బ్రాహ్మణ అఫిషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్) జిల్లా ఉపాధ్యక్షులు జంపాల వెంకన్న విమర్శించారు. మండల కేంద్రంలోని ఆసంఘం కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో షాపులు బంద్‌పెట్టి పోరాటం చేసి తెలంగాణ సాధించుకున్న నాయి బ్రాహ్మణులకు గత 10 సంవత్సరాలలో బీఆర్ఎస్ పాలనలో ఎంతో వెనుకబాటుకు గురయ్యారని ఆవేదన వెలిబుచ్చారు. ప్రభుత్వం వెంటనే స్పందించి బీసీ కార్పొరేషన్ ద్వారా రుణాలు ఇచ్చి నాయి బ్రాహ్మణులను ఆదుకోవాలని, 50 సంవత్సరాలు దాటిన నాయీ బ్రాహ్మణులకు రూ.5 వేల పెన్షన్‌లు ఇవ్వాలని, రాష్ట్రంలో విచ్చలవిడిగా ఏర్పాటవుతున్న కార్పొరేట్ సెలూన్ షాపుల ఏర్పాటు అనుమతిని తక్షణమే రద్దు చేసి, నాయి బ్రాహ్మణ వృత్తి నాయీ బ్రాహ్మణులే చేయాలనే జీవో ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈసమావేశంలో నాయకులు మేడేపల్లి దుర్గాప్రసాద్, జంపాల సతీష్, మేడేపల్లి సైదులు, నిడిగొండ సాంబ, దూదిపాల ఉమేష్, జంపాల కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

సుఖమయ జీవితానికి నాంది సైన్స్

మండల విద్యాశాఖాధికారి లక్ష్మీనారాయణ

బాలుర ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు ప్రతిభా పోటీలు

నవతెలంగాణ-కొత్తగూడ



మండల స్థాయి భౌతిక, రసాయన శాస్త్ర ప్రతిభా పోటీలను స్థానిక బాలుర ఆశ్రమ పాఠశాల కొత్తగూడ నందు శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖాధికారి గుమ్మడి లక్ష్మీనారాయణ పాల్గొని మాట్లాడుతూ సైన్స్ అనేది నేడు సౌకర్యవంతంగా జీవించడానికి తోడ్పడుతోందని, ప్రతి విద్యార్థి సైన్స్ పట్ల విస్తృతంగా అవగాహనా పెంచుకో వాలన్నారు. ఉదయం లేచింది మొదలు రాత్రి పడుకునే వరకు అనేకమైన చర్య లకు కారణం భౌతిక రసాయన శాస్త్రమేనని, దీనిని శ్రద్ధగా చదివి విద్యార్థిని విద్యార్థులందరూ ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం ప్రతిభా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధా నం చేశారు. పోగుళ్లపల్లి జడ్పీఉన్నత పాఠశాల ఎస్.అక్షయ్, బి.అశోక్, ఎం.స్నేహితలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు. పాల్గొన్నవారికి ప్రోత్సాహకాలను అందజేశారు. ఈకార్యక్రమంలో మండల సైన్స్ ఇన్‌ఛార్జ్‌దూపటి సుధాకర్, పాఠశాల ఇన్‌ఛార్జ్ ప్రధానోపాధ్యాయులు సువర్ణపాక సుబ్బారావు, రేగా పాపయ్య, సాంబయ్య దశరథ్‌కుమార్, రామ స్వామి, లలిత తదితరులు పాల్గొన్నారు.

చిన్నారి యువాన్‌ను ఆశీర్వదించిన సమ్మి గౌడ్

నవతెలంగాణ-కేసముద్రంరూరల్:

కేసముద్రం స్టేషన్ ఉప్పరపల్లి రోడ్డులో వారి స్వగృహంలో తరాల రాధ-రమేష్ ల కుమారుడు తరాల యువాన్ నామకరణ డోలహరణము వేడుకలో సమ్మిగౌడ్ ఫౌండేషన్‌చైర్మన్ చిలువేరు సమ్మయ్యగౌడ్ పాల్గొన్నారు. ఈసందర్భంగా సమ్మయ్య గౌడ్ యువాన్ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో చల్లగా ఉండాలని, ఆ దేవుడి ఆశీస్సులు తనకి ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటూ ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో నమ్మాళ్వార్, తరాల వీరేష్‌యాదవ్, చాగంటి శ్రీను, రవి, కొండేటి కళాధర్, పబ్బతి ప్రశాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి

నవతెలంగాణ-గార్ల:

ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన గ్రామ సభలలో అర్హులైన లబ్ధిదారుల నుండి ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు మంజూరీ కొరకు తీసుకున్న దరఖాస్తులను వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి జడ సత్యనారాయణ కోరారు. మండల కేంద్రం లో శుక్రవారం జరిగిన అపార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులు ముందుగానే సర్వేలు చేసినప్పటికీ, మండలంలోని అయా గ్రామ పంచాయతీలలో నాలుగు రోజుల పాటు గ్రామ సభలు ఏర్పాటు చేసి లబ్ధిదారుల నుండి దరఖాస్తులు స్వీకరించి జనవరి 26వ తేదీ నుండి నాలుగు పథకాలను అమలు చేస్తామని వాగ్దానం చేశారే కానీ ఇప్పటి వరకు ప్రజలు ఇచ్చిన దరఖాస్తులను ఆన్‌లైన్ చేయలేదని విమర్శించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని సభలు జరిపారని, ప్రజల్ని మభ్యపెట్టడానికి ఈఎత్తుగడ అని విమర్శించారు. ఈసమావేశంలో మాజీ సర్పంచ్ కుసిని బాబురావు, నాయకులు గౌని భద్రయ్య, ఇర్రి రవి, మైబెల్లి, మహేష్ తదితరులు ఉన్నారు.

ఇంటింటికీ స్పెషల్ డ్రైవ్

నవతెలంగాణ-పర్వతగిరి



వచ్చే వేసవి దృష్ట్యా స్పెషల్ డ్రైవ్ నిర్వహించుటకు గాను శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఏప్రిల్ 1 నుండి 10 వ తేదీ వరకు రోజుకి 10 ఆవాసాలు సందర్శించడం జరుగు తుందని పంచాయతీ కార్య దర్శులు సంసిద్ధంగా వుండాలని తహ సీల్దార్ టి.వెంకటస్వామి, ఎంపీడీవో శంకర్ నాయక్ పలు సూచనలు చేశారు. ఈకార్యక్రమంలో ఎంపీవో పాక శ్రీనివాస్, మిషన్ భగీరథ ఇంట్రా ఏఈ అరుణ్ కుమార్, గ్రిడ్ ఏఈ హరీష్ పంచాయతీ కార్య దర్శులు పాల్గొన్నారు.

విద్యార్థులుకు దుప్పట్లు పంపిణీ

నవతెలంగాణ-నర్సంపేట



అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులకు స్ఫూర్తి స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేశారు. శనివారం మహేశ్వరంలోని స్కూల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో సీఐ రమణమూర్తి హాజరై విద్యార్థులకు దుప్పట్లు అందజేశారు. విద్యార్థులు వ్యక్తిగత శుభ్రతను పాటించాలని, ఎంచుక్ను లక్ష్యాన్ని చేరుకునేలా కష్టపడి చదువుకోవాలని సూచించారు. ఈసందర్భంగా ఏబీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల పవన్ స్వేరోస్, మాజీ అధ్యక్షులు శనిగరపు రాజేంద్రప్రసాద్, సదానందం తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి మార్కెట్ చైర్మన్ పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని గోపనపల్లి గ్రామానికి చెందిన జన్ను దూడయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా శుక్రవారం మృతుని కుటుంబ సభ్యులను వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈకార్యక్రమంలో ఆర్ఎస్పీ వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్, టీఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి మరుపట్ల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



సమాజాభివృద్ధిలోవిద్యార్థుల పాత్ర చైతన్యవంతంగా ఉండాలి

పీడీఎస్‌యూ జిల్లా కౌన్సిల్‌లో ప్రజా కవి కొమిరె సాకి

నవతెలంగాణ-మహబూబాబాద్

సమాజాభివృద్ధిలో విద్యార్థుల పాత్ర చైతన్యవంతంగా ఉండాలని కొమిరే సాకి అన్నారు. పీడీఎస్‌యూ జిల్లా కౌన్సిల్ సమావేశంలో ప్రజా కవి మాట్లాడారు. శుక్రవారం మహ బూబాబాద్ పట్టణంలోని టీపీటీఎఫ్ జిల్లా కార్యాలయం నందు ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) జిల్లా జనరల్ కౌన్సిల్‌ని నిర్వహించుకున్నారు. కౌన్సిల్‌కు ముందుగా పీడీఎస్‌యూ బిగిపిడికిలి జెండాను జిల్లా నాయకులు బి.దేవేందర్ ఎగురవేశారు. అనంతరం విద్యార్థి అమరవీరులకు సంతాపంగా కౌన్సిల్ సభ రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈకౌన్సిల్ లో ప్రజాకవి కొమిరె సాకి ప్రారంభ ఉపన్యాసం చేస్తూ నేటి సమాజంలో విద్యారంగాన్ని పాలకులు సామాజిక బాధ్యత నుండి తప్పించి కార్పోరేట్ హస్తగతం చేశారన్నారు. కార్పొరేట్ శక్తులు వ్యాపార సరుకుగా మార్చి వ్యాపార లక్షణాలు పులుముకున్న విద్యా వ్యవస్థ కనీస మానవ విలువల్ని విద్యార్థులకు అందించడం లేదన్నారు. అనేక అసమానలతో కూడిన నేటి సమాజంలో విద్యార్థులు సమాజ ప్రగతిని, సమాజ గత చరిత్రను అధ్యయనం చేస్తూ విద్యార్థులు శాస్త్రవేత్తల, మహనీయుల, పోరాట వీరులను ఆదర్శంగా తీసుకుంటూ వారి మార్గంలో పయనిస్తూ, సమాజంలో ఉన్నతులుగా ఎదాగలని, అదే సమయంలో సామాజిక పోరాటాలలో భాగస్వామ్యం అవుతూ వెనుకడుగు వేయకుండా రెండు విధాల ఎదగాలని విద్యార్థులకు తెలిపారు. ఈకౌన్సిల్ సభలో సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకుడు ఎస్‌కే.మదార్, పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.సాంబ, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర కన్వీనర్ పాపారావులు ప్రసంగించారు. రాష్ట్ర నాయకులు జె గణేష్, జిల్లా నాయకులు నవీన్, ప్రకాష్, సౌజన్య, నూతన్, వినోద్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

భారత్‌పర్వ్‌లో పాల్గొన్న డీపీఆర్‌వో రాజేంద్ర ప్రసాద్

నవతెలంగాణ-మహబూబాబాద్



గణతంత్ర దినోత్సవ సందర్భంగా న్యూఢిల్లీ ఎర్ర కోట ప్రాంగణంలో కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన భారత్ పర్వ్‌లో మహబూబాబాద్ డీపీఆర్‌వో రాజేంద్ర ప్రసాద్ పాల్గొన్నారు. తెలంగాణ శకటం, తెలంగాణ టూరిజం పెవిలియన్, ఫుడ్‌కోర్ట్ ను రాజ్ గోండ్ గిరిజనుల గుస్సాడి, పేరిణి తాండవ నృత్యా కొమ్ముకోయ ప్రదర్శన జరిగిందన్నారు, ఈ సందర్భంగాడీపీఆర్‌వో రాజేంద్రప్రసాద్, మాట్లాడుతూ ఈవేడుకల్లో పాల్గొనే గొప్ప అవకాశం కల్పించిన స్పెషల్ కమిషనర్ హరీష్, జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్‌లకు, అడిషనల్ డైరెక్టర్ డీఎస్.జగన్, జాయింట్ డైరెక్టర్ ఎస్ .వెంకటేశ్వర్‌రావులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

పంచాయతీ కార్యదర్శి సరితకు సన్మానం

నవతెలంగాణ-పర్వతగిరి



మండలంలోని చింతనెక్కొండలో పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వర్తిస్తున్న మామిడి సరిత ఉత్తమ పంచాయతీ కార్యదర్శి అవార్డు గ్రహీతగా గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్య శారదాదేవి చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అవార్డును అందుకున్నారు. ఈసందర్భంగా శుక్రవారం స్థానిక నాయకులు సరితను శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు ఓరుగంటి శ్రీనివాస్, సీనియర్ నాయకులు పల్లెపాటి గురువారావు, చలపతిరావు, నాయకులు గాడుదుల రవి తదితరులు పాల్గొన్నారు.

బావిలో దూకి విద్యార్థిని ఆత్మహత్య

నవతెలంగాణ-వర్ధన్నపేట

సెలవులపై ఇంటికి వచ్చిన కూతురు తిరిగి పాఠశాలకు వెళ్లి విద్యాబుద్ధులు నేర్చుకొని ప్రయోజకురాలు కావాలన్న తల్లిదండ్రుల ఆశలు అడియాశలయ్యాయి. పాఠశాలకు వెళ్లాలని కూతురిని మందలించడంతో అనాలోచిత, క్షణికావేశంలో బాలిక మనస్థాపం చెంది బావిలో దూకి విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడింది. వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం రాంధాన్‌తండాలో ఏడవ తరగతి చదువుతున్న బాలిక బావిలో దూకి ఆత్మహత్యకు పాల్పడింది, వర్ధన్నపేట పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. వర్ధన్నపేట మండలం రాంధన్‌తండాకు చెందిన గుగులోతు ధనుంజయ్ కూతురు నందిని పర్వతగిరిలో సోషల్ వెల్ఫేర్ గురుకుల ఆశ్రమ పాఠశాలలో ఏడవ తరగతి విద్యనభ్యసిస్తుంది సంక్రాంతి సెలవులకు ఇంటికి వచ్చిన నందిని హాస్టల్ కు వెళ్లకపోవడంతో హాస్టల్‌కు వెళ్లాలని తల్లిదండ్రులు కోరారు. తాను వెళ్ళనని చెప్పడంతో తల్లిదండ్రులు మందలించారు. తల్లిదండ్రులు ఇంట్లో లేని సమయంలో బాలిక మనస్థాపంతో బావిలో దూకి ఆత్మహత్యకు పాల్పడింది. నందిని ఇంట్లో ఎక్కడ లేకపోవడంతో తల్లిదండ్రులు తండాలో వెతికారు. చివర చివరకు వ్యవసాయ బావి వద్ద కూడా పరిశీలించగా బావిలో దూకినట్లు గుర్తించారు. తల్లిదండ్రులు శోక సముద్రంలో మునిగారు. క్షణికావేశంలో అనవసరంగా ఏడవ తరగతి చదువుతున్న నందిని ఈవిధంగా మృతి చెందడంపై కుటుంబ సభ్యులతో పాటు తండావాసులు సైతం కన్నీరు మున్నీరయ్యారు. పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై రాజు తెలిపారు.

డీటీఎఫ్ మండల శాఖ నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-గూడూరు

డీటీఎఫ్ మండల శాఖ నూతన కార్యవర్గం శుక్రవారం ఎన్నుకున్నారు. జిల్లా పరిషత్ ఉన్నత (బాలుర) పాఠశాలలో ఎన్నిక కార్యక్రమం జరిగింది. నూతన కమిటీ ఎన్నికకు, ఎన్నికల అధికారిగా డీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.కృష్ణమూర్తి ఎన్నికల పరిశీలకులుగా డీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ పి.హరి శంకర్‌లు పాల్గొని ఎన్నికలు నిర్వహించారు. ఈసమావేశానికి ముఖ్యఅతిథిగా డీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎన్.భాస్కర్ పాల్గొన్నారు. నూతనంగా డీటీఎఫ్ మండల శాఖ ఎన్నికైన నూతన కమిటీ మండల శాఖ అధ్యక్షునిగా బోడదూప్ సింగ్, మండల ప్రధాన కార్యదర్శిగా ఇస్లావత్ చందా, ఉపాధ్యక్షులుగా ఎ.యాకయ్య, ఎస్‌కే.సలీమా, మల్లయ్య, కార్యదర్శులుగా ఎ.కుమారస్వామి, విజయ, బి.సాయిలు, ఎం.రమేష్, జిల్లా కౌన్సిలర్లుగా కృష్ణమూర్తి , నిర్మల , హరి శంకర్, జి.శ్రీనివాస్, జి.మల్లయ్య, ఇ.లక్ష్మయ్య ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా పి.చంద్రమౌళి, సభ్యులుగా సీహెచ్.యాకయ్య, పూల్ సింగ్, ఎం.మల్లారెడ్డిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

ట్రాఫిక్ నియమాలపై అవగాహన

నవతెలంగాణ-మహబూబాబాద్

రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని మహబూబాబాద్ పట్టణంలోని ఫాతిమా స్కూల్ విద్యార్థులకు రోడ్ సేఫ్టీ భద్రత ట్రాఫిక్ నియమాలు పాటించవలసిన జాగ్రత్తలపై జిల్లా రవాణా శాఖ అధికారులు జైపాల్ రెడ్డి, సాయి చరణ్‌వెంకట్ రెడ్డిలు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. హెల్మెట్ ధరించండి అని విద్యార్థిని విద్యార్థులు మానవహారంగా ఏర్పడి తెలియపరిచారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు, జనవరి 1 నుండి 31 వరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరు బాధ్యతయూతంగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని డీటీఓ జైపాల్ రెడ్డి అన్నారు. ఈకార్యక్రమంలో అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్లు సాయిచరణ్, వెంకట్‌రెడ్డి, స్కూల్ ప్రిన్సిపల్ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర జనరల్ కౌన్సిల్‌ను జయప్రదం చేయండి

పీడీఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షులు నందీశ్వర్

నవతెలంగాణ-తొర్రూర్

ఫిబ్రవరి 4, 5 తేదీలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం పట్టణంలో జరిగే పీడీఎస్‌యూ రాష్ట్ర జనరల్ కౌన్సిల్‌ను జయప్రదం చేయాలని పీడీఎస్‌యూ మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు బానోతు నందీశ్వర్ పిలుపునిచ్చారు. డివిజన్ కేంద్రమైన తొర్రూరులో శుక్రవారం పీడీఎస్‌యూ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ వాల్ పోస్టర్లు విడుదల చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో దేశవ్యాప్తంగా ఉన్న యూనివర్సిటీలలో సంస్కరణల పేరుతో తీసుకొస్తున్న ముసాయిదా ఫెడరల్ స్ఫూర్తి కి అత్యంత ప్రమాదకరమన్నారు. నూతన జాతీయ విద్యా విధానం పేరుతో తీసుకొచ్చిన చట్టాన్ని రద్దు చేయాలని, అందుకు ఐక్య పోరాటాలు అవసరమన్నారు. ఈకార్యక్రమంలో పీడీఎస్‌యూ డివిజన్ నాయకులు సునీల్, రాధా కృష్ణ, నవీన్, కార్తీక్, రామ్‌చరణ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు మండల స్థాయి టాలెంట్ టెస్ట్

విజేతలకు బహుమతుల ప్రధానం

నవతెలంగాణ-గూడూరు

మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ బాయ్స్ పాఠశాల ఆవరణలో ఫోరమ్ ఆఫ్ ఫిజికల్ సైన్స్ టీచర్స్ గూడూరు మండల శాఖ ఆధ్వర్యంలో మండలంలోని వివిధ పాఠశాలల పదవ తరగతి విద్యార్థులకు మండల స్థాయి టాలెంట్ టెస్ట్ పరీక్ష మాటేటి శ్రీధర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈపరీక్షల నిర్వహణకు గాను ముఖ్యఅతిథిగా ఫోరమ్ ఆఫ్ ఫిజికల్ సైన్స్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు దిడ్డి అనిల్‌కుమార్, గూడూరు మండల విద్యాధికారి జె.రవి కుమార్, బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.సదాశివ, వివిధ పాఠశాలల భౌతిక శాస్త్ర ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈమండల స్థాయి పోటీపరీక్షలో వివిధ పాఠశాలలనుండి సుమారు 30 మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని ఆన్‌లైన్ పరీక్ష రాశారు. ఈటాలెంట్ టెస్ట్‌లో దామరవంచ రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థి, వి.గణేష్ మొదటి స్థానం, బి.ఉదయ కిరణ్ రెండవ స్థానాలు పొందారు. మూడవ స్థానం జడ్పీహెచ్ఎస్ పొనుగోడు పాఠశాల విద్యార్థి జి.వేణుకుమార్ గెలుపొందాడు. ఈసందర్భంగా మండల విద్యాశాఖాధికారి రవికుమార్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో వై.కళ్యాణి, ఎండి అలీ, ఆంగోతి ధర్మ, బింగి రమేష్, కె.అనిల్ కుమార్, కె.విజయ, ఎన్.జ్యోతి, సీహెచ్.ఉమారాణి, బి.వీరన్న గుంటి శ్రీను, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సమస్యలపై అవగాహన పెంచుకోవాలి

నవతెలంగాణ-తొర్రూరు

ప్రభుత్వ డిగ్రీ కళాశాల తొర్రూరు నందు శుక్రవారం నిర్వహించిన "యూత్ ఫర్ సోషల్ ఇంపాక్ట్" అవగాహన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బానోతు రాములు పాల్గొని మాట్లాడారు. సామాజిక సమస్యలను వ్యాపారావకాశాలుగా మార్చుకోవాల్సిన ప్రాధాన్యతను తెలియజేశారు. విద్యార్థులు తమ పరిసరాల్లోని సమస్యలను గుర్తించడం, వాటిపై లోతైన అవగాహన పెంచుకోవడం, వాటి పరిష్కారమార్గాలపై పరిశోధన చేయడంపై దృష్టి సారించాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఎన్ఎస్-ఎస్ పీవో వాల్య లూనావత్, అధ్యాపక బృందం కృష్ణవేణి, రవీందర్‌రెడ్డి, నగేష్, వెంకన్న, విజయ్, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దాలి..

నవతెలంగాణ-కేసముద్రంరూరల్:

కేసముద్రం మండలంలోని తాళ్ల పూసపల్లి గ్రామంలో ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేసి విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దాలని తాళ్లపూసపల్లి స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కోట కనకయ్య అన్నారు. స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం కోట కనకయ్య శుక్రవారం స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని ఎంపీ యుపీఎస్ రంగాపురం, ఎంపీపీఎస్ ధర్మారం తండ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసి ఆయా పాఠశాలలలోని ఉపాధ్యాయుల హాజరు రిజిష్టర్లతో పాటు వివిధ రిజిష్టర్లను పరిశీలించారు. రంగాపురం, ధర్మారం తండ పాఠశాలలలోని విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించి ఉపాధ్యాయులకు తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈకార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు గోపాల శ్రీధర్, నాగనబోయిన వెంకటేశ్వర్లుతోపాటు పలువురు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గద్దర్ జయంతి వేడుకలు

నవతెలంగాణ-మహబూబాబాద్

జాతీయ మాల మహానాడు మానుకోట జిల్లా అధ్యక్షుడు చిట్టిమల్ల మహేష్ ఆధ్వర్యంలో ప్రజా యుద్ధ నౌక గద్దర్ చిత్రపటానికి మాల మహానాడు జాతీయ కార్యదర్శి ఆశోధ భాస్కర్ నివాళులర్పించారు. ఈ సంధర్భంగా మాట్లాడుతూ మనువాదుల చెప్పులు మోసే బండి సంజయ్ ప్రజా ఉద్యమ నౌక గద్దర్ గురించి మాట్లాడుతూ పద్మశ్రీ అవార్డు ఎట్టి పరిస్థితుల్లోనూ గద్దర్ కి ఇచ్చేది లేదని చెప్పిన వాక్యలపై జాతీయ మాల మహానాడు భగ్గుమన్నదన్నారు. గుట్కాలు అమ్ముతూ పోలీసులకు దొరికి అరెస్టు అయిన బండి సంజయ్ గద్దర్ అన్నను విమర్శించే స్థాయి నీకు లేదన్నారు. జాతిని తాకట్టు పెట్టి పద్మశ్రీ అవార్డు తెచ్చుకునే దౌర్భాగ్యం మాకు లేదనే ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గమనించాలని కోరారు. ఈకార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బెజ్జం ప్రేమ్ కుమార్, పొలిట్ బ్యూరో సభ్యులు ఐలయ్య, మానుకోట ఇన్‌ఛార్జ్ కందుకూరు వెంకటాద్రి, నెల్లికుదురు మండల అధ్యక్షుడు, కారం ప్రశాంత్, డివిజన్ నాయకులు చెదలు, ఏలియా తదితరులు పాల్గొన్నారు.